సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 123
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.దశమి ఉ.10.27, మూల మ.3.46, వర్జ్యం మ.2.05 నుంచి 3.46 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.21 నుంచి 5.06 వరకు

# నేటి నుంచి ప్రధాని 3 రాష్ట్రాల పర్యటన



6లో

- మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్న మోడీ
- ఎంపీ, చత్తర్పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన
- భోపాల్‌లో, గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025కు శ్రీకారం
- భాగల్‌పూర్‌లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతీకి అంకితం
- పిఎం కిసాన్ 19వ విడతను విడుదల చేయనున్న ప్రధాన మంత్రి
- అస్సాంలోని గౌహతిలో జూమోయిర్ బినందిని (మెగా జూమోయిర్) 2025 కార్యక్రమ హాజరుకు అవకాశం

*ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 23 నుండి 25 వరకు మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 23న ఆయన మధ్యప్రదేశ్‌లోని ఛతర్పూర్ జిల్లాలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు.*

# జంట నగరాలుగా విజయవాడ-గుంటూరు

- గ్రేటర్ గుంటూరుగా రూపాంతరం
- 36 గ్రామాలు విలీనంకు చర్యలు
- రెండు వేల కోట్లతో అభివృద్ధికి ప్రణాళిక
- సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

*తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దానిలో భాగంగానే విజయవాడ గుంటూరులను జంట నగరాలుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు జరుగుతోంది . దానిలో భాగంగా గుంటూరును గ్రేటర్ గుంటూరుగా రూపాంతరం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు . ఇందుకోసం గుంటూరులో 36 గ్రామాలను విలీనం చేయనున్నారు . ఈ జంట నగరాల అభివృద్ధి కోసం దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.*



2లో

# జగన్ ప్రభుత్వంలో దళితులపై దమనకాండ



2లో

- దాడులు, దౌర్జన్యాలు, దాష్టీకాలతోనే ఐదేళ్ల పాలన
- న్యాయం చేయాలంటూ హోమ్‌మంత్రికి 'విదసం' వినతి
- సమగ్ర దర్యాప్తు జరిపిస్తానని భరోసానిచ్చిన అనిత

## తెలంగాణలో కొలువుల జాతర

శిశు సంక్షేమ శాఖలో ఖాళీల ఫైల్‌పై సీతక్క సైన్

3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర



3లో

- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కులగణనలో ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదు
- 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయం
- బీఆర్ఎస్‌పై సీఎం రేవంతడ్డి ఫైర్

*కులగణన ప్రక్రియ నిర్వీర్యం చేసేలా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆరోపణలు చేశారు. కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు.*

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం



3లో

- దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పడిపోయిన పైకప్పు
- ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఘటన

*శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర భారీ ప్రమాదం జరిగింది. దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పనులను ప్రారంభించింది.*

# సర్వే పకడ్బందీగా జరిగింది

- ఫైనల్‌గా బీసీ జనాభా 56 శాతం
- ఛాలెంజ్‌గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది
- ఎవరికి సందేహం అవసరం లేదు
- ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3లో

*బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చ జరుగనుంది.*

## అంతా ఇంతే!





మావా రేవుకి వెళ్తున్నావా?

# యథావిధిగా గ్రూప్2 పరీక్ష



2లో

- నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష
- రోస్టర్ విధానంలో తప్పులున్నాయంటూ అభ్యర్థుల ఆందోళన
- అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- పరీక్షను వాయిదా వేయలేమని ఏపీపీఎస్సీ

## రేపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు



7లో

- అసెంబ్లీ సమావేశాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనల
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- అసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం

# బీసీ ఉద్యమ నినాదాలు

**హిస్సా, ఇజ్జత్-హుకుమత్, వాటా, ఆత్మ గౌరవం, అధికారం**

- బీసీల అస్తిత్వపు సామాజిక చారిత్రక నేపథ్యం
- అన్ని వర్గాలతో మమేకమౌతూ బీసీ నినాదమే లక్ష్యంగా ముందుకు
- తెలంగాణ ఉద్యమమే స్ఫూర్తిగా బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమం
- ఉద్యమ నినాదాలతో బీసీలను జాగృత పరుస్తాం
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం
- బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

బీసీలదరినీ ఏకంచేసి రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా బీసీల పోరాటాన్ని మరింత ఉధృావితం చేస్తామని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశంలో, రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంగా ముందుకు సాగుతాం.



6లో

# మార్చి 15 నుంచి రాజధాని పనులు



2లో

- రూ. 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు
- మరో 11 పనులకు త్వరలో టెండర్లు
- సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వీయ పర్యవేక్షణ

## 28వ తేదీన కేబినెట్ సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ కేబినెట్ సమావేశం ఈ నెల 28న జరుగనుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరగనున్న ఈ కేబినెట్ భేటీలో 2025 2026 వారిక బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలుపను .న్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. అలాగే వివిధ పాలనా సంబంధిత అంశాల పైనా ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చిం చనున్నారు. వాట్సాప్ గవర్నెన్స్ విధి విధా నాలపైనా కేబినెట్ చర్చించి నిర్ణయం తీసు కోనుంది. వీటితోపాటు త్వరలో రాష్ట్రంలో ప్రారంభం కానున్న సంక్షేమ పథకాలపైనా కేబినెట్ లో చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ మంత్రివర్గ సమావేశంలోనే మరిన్ని ఇతర కీలక అంశాలపైనా సీఎం, మంత్రులు చర్చించనున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం ఏపీ కేబినెట్ భేటీ ఫిబ్రవరి 20 వ తేదీన చంద్రబాబు అధ్యక్షతన జర గాల్సి ఉంది. ఆరోజు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారానికి సీఎం, డీసీఎం వెళ్లడంతో కేబినెట్ సమావేశం 28వ తేదీకి వాయిదా పడింది.

## కేంద్రం సాయం చేయకపోతే కష్టమే - యనమల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ఖజానా అంతా ఖాళీ అయిందని, దానికి తోడు విపరీతంగా అప్పులు కూడా ఉన్నాయని మాజీ మంత్రి యనమల రామకృాఎష్ణుడు తెలిపారు. తిరుమల శ్రీవారిని దర్శించు కున్న ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏం బాలేదని, పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయిందని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర అప్పుల్లోకి నెట్టిందన్నారు. కేంద్రం ఆర్థిక సాయం చేయకపోతే తీవ్ర కష్టాలుంటాయని యనమల పేర్కొన్నారు. ఏపీ ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి యనమల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.



# జంట నగరాలుగా విజయవాడ-గుంటూరు

**● గ్రేటర్ గుంటూరుగా రూపాంతరం ● 36 గ్రామాలు విలీనంకు చర్యలు ● రెండు వేల కోట్లతో అభివృద్ధికి ప్రణాళిక ● సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్ ను అభివృాఎద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దానిలో భాగంగానే విజయవాడ గుంటూరు లను జంట నగరాలుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు జరుగుతోంది . దానిలో భాగంగా గుంటూరును గ్రేటర్ గుంటూరుగా రూపాంతరం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు . ఇందుకోసం గుంటూరులో 36 గ్రామాలను విలీనం చేయనున్నారు . ఈ జంట నగరాల అభివృాఎద్ధి కోసం దాదావు రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



తాజాగా సమీక్ష నిర్వహించినట్టు సమాచారం. ఆంధ్రప్రదేశ్ లో జంటనగరాల అభివృాఎద్ధి లో భాగంగా గ్రేటర్ గుంటూరులో విలీనం చేసే గ్రామాలను గుర్తించారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల, డోకిపర్రు ఫిరంగివురం మండలం అమీనాబాద్ చేబ్రోలు మండలం నారాకోడూరు, గొడవర్రు, గుండవరం ప్రత్తిపాడు మండలం చిన్న కొండ్రుపాడు, యనమదల, ఈదుల పాలెం తాడికొండ మండలం లాం, కంతేరు, దామరపల్లి, గరికపాడు, పొన్నెకల్లు వట్టిచెరుకూరు మండలం వుల్లడిగుంట, కొర్నెపాడు, వింజనంపాడు, కుర్నూతల పెద్దకాకాని మండలం రామచంద్రపాలెం, నంబూరు, అగతవరప్పాడు, గోళ్లమూడి, కొప్పురావూరు, పెద్దకాకాని, వెలిగండ్ల, వెంకట కృాఎష్ణాపురం గుంటూరు నుంచి చిన్న పలకలూరు, మల్లవరం, గోర్లవారిపాలెం, జొన్నలగడ్డ, చల్లావారిపాలెం, తురకపాలెం, తోకావారిపాలెం, లాల్ వురం, వెంగళాయపాలెం, దాసుపాలెం, ఓబులు నాయుడుపాలెం

**గుంటూరు మున్సిపాలిటీకి 150 ఏళ్లు ..**

నూట యాభై ఏళ్ల గుంటూరు మున్సిపాలిటీ ఉత్సవాలకుసిద్ధమవుతున్న తరుణంలో గ్రేటర్ గుంటూరు గా రూపాంతరం చెందనున్నది. ఈ మేరకు గుంటూరు కార్పొరేషన్ లో ఎనిమిది మండలాల పరిధిలోని 39 గ్రామాలను విలీనం కానున్నాయి.ఇదిలావుండగా ఈ పరిణామ క్రమంలో గుంటూరు రూరల్ మండలం పూర్తిగా కనుమరుగుకానుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నుంచి తాజాగా మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు తెలిస్తోంది.

**సర్పంచ్ లు పదవీకాలం పూర్తయ్యాకే**

గ్రేటర్ గుంటూరులో విలీనం కానున్న పంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అయిన తర్వాతే వాటిని నగరపాలక సంస్థలో కలువుతారని వినికిడి. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**జంట నగరాలపై దృాఎష్టి**

నవ్యాంధ్ర రాజధానిలో గుంటూరు - విజయవాడ జంట నగరాలుగా అభివృాఎద్ధి చేయడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కృాఎషి చేస్తున్నాయి.

ఇప్పటికే స్మార్ట్ సిటీ పథకంలో ఈ రెండు నగరాలకు కేంద్రం రూ:2 వేల కోట్లు మంజూరు చేసింది.

హైదరాబాద్ కు దీటుగా జంట నగరాల అభివృాఎద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## కుంభమేళాలో పుణ్యస్నానం అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుతం యుపిలో కొనసాగుతున్న మహా కుంభమేళాలో వుణ్యస్నానం ద్వారా కలిగే అనుభవం అనిర్వచనీయమైనదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం నాడు ఆయన ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా సందర్భంగా పవిత్ర గంగానదిలో వుణ్యస్నానమాచరించారు. ఈ పవిత్ర స్నానం తనకు అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవంతో వులకింప చేసిందని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ స్నానం సందర్భంగా హైందవ సంస్కృతీ ప్రవాహం యొక్క విశిష్టతను అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ధనిక, పేద కుల, వ్యత్యాసాలకు అతీతంగా ఆధ్యాత్మిక వికాసానికి హిందూ ధర్మం చూపే విశ్వసనీయ మార్గానికి ఈ మహా కుంభమేళా సజీవ సాక్ష్యమని ఆయన అభివర్ణించారు. కోట్లాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రయాగ్ రాజ్ వద్ద పవిత్ర స్నానం చేయటానికి యుపి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రయాగ్రాజ్ మహాకుంభమేళాలో పాల్గొని పవిత్ర త్రివేణి సంగమంలో వుణ్య స్నానం ఆచరించడం తనకు సంతోషం కలిగించిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుకలో నేను కూడా భాగస్వామిని కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తన ప్రకటనలో వివరించారు. కోట్లాది మంది ప్రజల నమ్మకాలు, సంప్రదాయాలకు ఈ కుంభమేళా ప్రతీకగా నిలిచిందనీ, హిందూ సంస్కృాఎతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పిందని ఆయన అభివర్ణించారు.

# ఏపీకి టెస్లా

**● మస్క్‌తో టచ్ లోకి వెళ్లిన చంద్రబాబు ● తీరం వెంట కార్లను నిలువ చేసుకునేందుకు భూమిని కేటాయించేందుకు సిద్ధమైన ఏపీ ప్రభుత్వం**





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారథ్యంలోని ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా భారత విఫణిలోకి అడుగు పెడుతోంది. భారత భూభాగంపై టెస్లా కార్ల తయారీకి కొంత సమయం పట్టినా ఆ సంస్థ విదేశాల్లో తయారు చేస్తున్న వాహనాలు త్వరలోనే భారత రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. ఈ మేరకు దేశ రాజధాని ఢిల్లీతో పాటుగా ముంబైలోనూ టెస్లా షోరూమ్ ల ఏర్పాటు అప్పుడే ప్రారంభమైపోయింది. ఈ షోరూమ్ ల సిబ్బంది కోసం టెస్లా ప్రకటన విడుదల చేయడం, సిబ్బంది నియామక ప్రక్రియ ప్రారంభమైపోయింది కూడా. ఈ లెక్కన టెస్లా కార్ల ఉత్పత్తి భారత్ లో ప్రారంభం కావడం ఇక లాంఛనమేనని చెప్పక తప్పదు. ఈ క్రమంలో టెస్లా కార్ల ఉత్పత్తి ప్లాంట్ ను ఎగురవేసుకుపోయేందుకు దేశంలోని దాదావుగా అన్ని రాష్ట్రాలు తమ వంతు యత్నాలను ముమ్మరం చేశాయి. అందులో ఏపీ జెట్ స్పీడుతో కదులుతోంది.ఏపీలో టీడీపీ నేతృాఎత్వంలోని కూటమి సర్కారు ఇటీవలే పాలనా బాధ్యతలు చేపట్టింది. అసలే అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ఈ ఐదేళ్లలో ఎలాగైనా గట్టెక్కించాలన్న లక్ష్యంతో సాగుతున్న టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ఈ 8 నెలల కాలంలోనే రూ.7 లక్షల కోట్ల మేర పెట్టుబడులను రాష్ట్రానికి రాబట్టారు. రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలను ఆకర్షించే నిమిత్తం మంత్రి హోదాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గత ఏడాది చివరలో అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన టెస్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను ఆయన టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాకు వివరించారు. తనేజా కూడా లోకేశ్ ప్రజెంటేషన్ పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. దీనిపై టెస్లాలో అంతర్గత చర్చలు జరిగినట్టు కూడా సమాచారం.వాస్తవానికి టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో చంద్రబాబు బంధం ఈనాటిది కాదు. 2014లో తెలుగు నేల విభజన జరిగిన తర్వాత ఏపీకి తొలి సీఎంగా చంద్రబాబే వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అప్పుడే మస్క్ తో టచ్ లోకి వెళ్లిన చంద్రబాబు టెస్లా చేత ఏపీలో రెండు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా కీలక ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నారు. ఈ లెక్కన పాత స్నేహ సంబంధాలను చంద్రబాబు ఓ సారి వెలికి తీస్తే.. టెస్లా కార్ల తయారీ ప్లాంట్ ను ఏపీకి తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఎంత స్నేహం, పాత పరిచయాలు ఉన్నా ఏ కంపెనీ అయినా తన ప్లాంట్ ఏర్పాటుకు తగిన వసతి సౌకర్యాలను పరిశీలించకుండా ముందడుగు వేయలేదు కదా. ఈ విషయంలోనూ టెస్లాకు ఎలాంటి అవరోధాలు లేకుండా చంద్రబాబు బృాఎందం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది. టెస్లా ముందుగా భారత్ లోకి తన వాహనాలను దిగుమతి చేయాలనుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోర్టు అనుసంధానం ఉన్న ప్రాంతాలను టెస్లా పరిశీలిస్తోంది. ఏపీకి సుదీర్ఘమైన తీర ప్రాంతం సొంతం. అంతేకాకుండా ఇటీవలి కాలంలో ఈ తీరం వెంట లెక్కలేనన్ని పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ పోర్టుల సమీపంలో టెస్లా తన ఇంపోర్టెడ్ కార్లను నిలువ చేసుకునేందుకు భారీ స్థాయిలో స్థలాన్ని కేటాయించే దిశగా ఏపీ కదులుతోంది. అంతేకాకుండా సదరు ప్రదేశానికి కావలసిన మౌలిక వసతులన్నింటిని అందించేందుకు కూడా సిద్ధంగా ఉంది. ఇక ఉత్పత్తి ప్లాంట్ విషయానికి వస్తే అనంతవురం జిల్లాలో బాబు హయాంలో ఏర్పాటైన కియా కార్ల పరిశ్రమను ఉదాహరణగా చూపిస్తే సరిపోతుంది. ఈ అన్ని విషయాలతో ఓ సమగ్ర నివేదిక సిద్ధం చేసిన ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడీబీ) టెస్లాతో చర్చల కోసం రంగంలోకి దిగిపోయిందట.

## జగన్ ప్రభుత్వంలో దళితులపై దమనకాండ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నా ఎస్సీలు అంటూనే జగన్ తన ఐదేళ్ల అధికారాన్ని దళితులపై దమనకాండ చేయడానికే వాడుకు న్నారంటూ 'విదసం' ఆవేదన వ్యక్తం చేసింది. పాయకరా వపేట నియోజకవర్గంలోని హోంమంత్రి క్యాంవు కార్యాలయంలో హోంమంత్రి అనితని కలిసి 'విదసం' నేతృాఎత్వంలో దళితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అన్యాయంగా అక్రమకేసులు పెట్టి వేధించిన తమకు న్యాయం చేయాలంటూ హోంమంత్రిని కలిసి బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర మనోవేదనకు గురైన దళిత బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని వినతి పత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన కోడి కత్తి కేసు, వీధి సుబ్రమణ్యం, వేంకటాయ పాలెం శిరోముండనం, విశాఖ జైల్లో దళితుడి ఆకస్మిక మరణం వంటి కేసులకు సంబంధించి బాధిత కుటుంబసభ్యులు హోంమంత్రిని కలిశారు. విదసం నాయకులు డాక్టర్ బూసి వెంకట రావు నేతృాఎత్వంలో హోం మంత్రి అనిత ను కలిసి కేసుల పై మళ్ళీ వేగమైన విచారణ జరిపి బాధితులను త్వరగా ఆదుకోవాలని కోరారు. 2018లో ఎయిర్ పోర్టులో నాటి ప్రతిపక్షనేత జగన్ పై కోడి కత్తితో దాడి చేసిన కేసు నిందితుడు శ్రీనివాసరావు, వైసీపీ నాయకుడు అనంతబాబు చేతిలో హత్యకు గురైన వీధి సుబ్రమణ్యం తల్లిదండ్రులు నూక రత్నం, సత్తి బాబు , వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేతిలో శిరోముండనం కాబడిన పట్టాభి, జైలు అధికారులు నిర్లక్ష్యం వల్ల ఆకస్మికంగా మృాఎతి చెందిన ఉప్పాడ గౌరీ శంకర్ తల్లి నర్సయ్యమ్మ తదితర భాదితులు విదసం ( విస్తృాఎత దళిత సంఘాల) ఐక్య వేదిక ఆధ్వర్యంలో హోంమంత్రి క్యాంవు కార్యాలయం చేరి ఈ మేరకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కేసుల స్థితిగతులు , బాధితుల ఇబ్బందులను బూసి వెంకట రావు హోంమంత్రి కు వివరిస్తూ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో నాటి ఎస్పి, ఇతర అధికారులు లోతైన విచారణ జరపకుండా నిందితుల జాబితాను కుదించి కేసు వీగిపోయేలా అనంతబాబును ఒక్కడినే అరెస్టు చేసి మిగతావారందరినీ వదిలేశారని ఈ కేసుపై మరోసారి దర్యాఫ్తు చేయాలని కోరారు.కోడి కత్తి కేసులో టెర్రరిస్టు కుట్ర, రాజకీయ కుట్ర లేదని ఎన్ ఐ ఎ రిపోర్ట్ ఇచ్చినందున కేసును రాష్ట్ర పోలీసులకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేంకటాయిపాలెం శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులు క్రిమినల్ అప్పీల్ పై ప్రభుత్వం క్రాష్ అప్పీల్ వేయాలని విశాఖ సెంట్రల్ జైల్లో గత ఏడాది జూలైలో జరిగిన కస్టోడియల్ మరణంపై మెజిస్టిరియల్ విచారణ జరపాలని హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు.బాధితులందరి ఆవేదనను విన్న హోంమంత్రి అనిత వారి వినతుల పట్ల సానుకూలంగా స్పందించారు.

# కలుగుల్లో దాక్కున్న దొంగలు బయటకొస్తున్నారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కలుగుల్లో దాక్కున్న దొంగలు బయటకొచ్చి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూన్నారని, ఆ మాటలు నమ్మి మోసపోకుండా పట్టభద్రులకు అవగాహన కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పెద్ద కాకానీ మండల పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ ఇన్చార్జి మరియు మండల పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృాఎత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని, అని కూటమి నేతలు, కార్యకర్తలకు సూచించారు. శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర నేతృాఎత్వంలో మండలంలోని 2,505 పట్టభద్రుల ఓట్లు ఆలపాటికి పడేలా ప్రతి గ్రామంలోనూ కూటమి శ్రేణులు పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలపట్ల పూర్తి అవగాహన ఉన్న ఆలపాటిని గెలిపించుకుందామన్నారు. ఆలపాటిని గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలని కోరారు. వైసీపీ గత ఐదేళ్ళ పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసినందుకే ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టే మాటలు మాట్లాడటం ఇకనుంచైనా మానుకోవాలని హితవు పలికారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిత్యం పనిచేస్తున్నారని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు సీఎం చంద్రబాబు తీసుకొచ్చారన్నారు.

## ఏపీకి ముగ్గురు ఐపీఎస్ అధికారులు

**వీరిని రిలీవ్ చేయాలని తెలంగాణా ప్రభుత్వానికి కేంద్రం అదేశాలు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలో విధులు నిర్విస్తున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తా, అభిషేక్ మహంతీలను రిలీవ్ చేయాలని కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ముగ్గురు అధికారులను వెంటనే ఆంధ్రాకు రిపోర్టు చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. ఈ నేప్థ్యంలోనే రోడ్డు భద్రత డీజీగా కొనసాగుతున్న అంజనీకుమార్, పోలీస్ ట్రైనింగ్ డిజిగా ఉన్న్ మరో ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్తాలను తెలంగాణ ప్రృభుత్వం నేడు రిలీవ్ చేసింది.. ఈ ఇద్దు అధికారులు కేంద్ర ప్రృభుత్వ ఆదేశాల మేర్కు ఎపిలో రిపోర్ట్ చేయవ్లిందిగా ఆదేశించింది.. ఇక ప్రస్తుతం కరీంనగర్ పోలీస్ కమిషనర్గా విధులు నిర్విస్తున్న్ అభిషేక్ మహంతిని రిలీవ్ అంశాన్ని పెండింగ్ లో ఉంచింది.. ప్రృస్తుతం ఆ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నిక్లు జ్రుగుతుండగా కోడ్ అమ్ల్లుతున్ని.. దీంతో ఆయ్న రిలీవ్ విష్యంలో ఎన్నిక్ల సంఘానికి లేఖ రాసింది.. అక్కి నుంచి స్మాధానం వ్చ్చిన త్ర్వాత అభిషేక్ రిలీవ్ పై ప్రృభుత్వం ఒక నిర్ణ్యం తీసుకునే అవ్కాశం ఉంది.

# కాలువల మరమ్మతులపై రైతుల్లో సందేహాలు

**● ప్రతిపాదనలకు లభించని ఆమోదం ● వేసవి సమీపిస్తున్నా గోదావరి డెల్టా కాలువ పనులపై నిర్లక్ష్యం ● రెండు జిల్లాల్లో దాదాపు రూ.400 కోట్ల పనులకు అధికారుల ప్రతిపాదనలు ● జలవనరుల శాఖ మంత్రి సొంత జిల్లాలోనూ ఇదే పరిస్థితి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవి సమీపిస్తున్నప్పటికీ కాలువల మరమ్మతులకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువల మరమ్మతులకు జలవనరుల శాఖ ఇంజినీర్లు అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపినా, వాటిని ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆమోదం లభించలేదు. దీనితో టెండర్లు ఎప్పుడు పిలుస్తారో అర్థంకాని పరిస్థితి నెలకొన్నది. అలాగే గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై అనుమానాలు నెలకొన్నాయి. పంట కాలువలకు నీటి విడుదల నిలువుదల సమయం దగ్గరపడుతోంది. కాలువల ఆధునీకరణ, షట్టర్ల మరమ్మతు పనులకు జిల్లా ఇరిగేషన్ శాఖాధికారులు ప్రభుత్వానికి ఇప్పటికే నివేదించారు. వీటికి నేటికీ ఆమోదం లభించలేదు. వైసిపి ప్రభుత్వం గడిచినా ఐదేళ్లలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 11 ప్రధాన కాలువలు, 300కుపైగా ఉప కాలువల ద్వారా గోదావరి నుంచి సాగునీరు సరఫరా అవుతుంది. దాదావు ఐదు లక్షల ఎకరాల్లో డెల్టా ఆయకట్టు ఉంది. ఆధునీకరణ జరగకపోవడంతో పంట కాలువలు మెరకదేరిపోయి ఏటా ఖరీఫ్‌లో వర్షాలు, వరదలు, తుపాన్లకు వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లుతోంది. రబీలో నీటి ఎద్దడి సమస్యతో రైతులు సతమతమవుతున్నారు. గడిచిన ఖరీఫ్‌లో మూడుసార్లు విరుచుకుపడిన వర్షాలు, వరదలకు ఈ రెండు జిల్లాల్లో 29 వేల ఎకరాల్లో రైతులు పంటలను కోల్పోయారు. రూ.27 కోట్ల మేర పంట నష్టం అందించాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. రైతులకు కొంతమేరకే పంట నష్టపరిహారం అందింది. ఎకరాకు రూ.20 వేలకుపైగా నష్టం వాటిల్లితే ప్రభుత్వం రూ.పది వేలు మాత్రమే ఇచ్చింది. డెల్టా కాలువల ఆధునీకరణ పనులకు పశ్చిమగోదావరి జిల్లాలో రూ.225 కోట్లు, ఏలూరు జిల్లాలో రూ.160 కోట్లు అవసరమని ప్రస్తుత ప్రభుత్వానికి ఇరిగేషన్ అధికారులు నివేదించారు. నిబంధనల ప్రకారం జనవరిలోనే ఈ పనులకు ప్రభుత్వం ఆమోదం తెలపాల్సి ఉంది. ఆ తర్వాత టెండర్ల ప్రకియ పూర్తి చేసి పనులు చేపట్టే సరికి ఏప్రిల్ వస్తుంది. ఏప్రిల్ 15 నుంచి పంట కాలువలకు సాగునీటి సరఫరా నిలిపివేయాలని జిల్లా సాగునీటి సలహా మండలి నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభించడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియ జాప్యమైతే వర్షాలు పడితే పనులకు ఆటంకం ఏర్పడనుంది. ప్రభుత్వ వైఖరి రైతుల ఆశలను నీరుగార్చేలా ఉంది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవారు. దీంతో, గోదావరి డెల్టా ఆధునీకరణ పనులు పరుగులు తీస్తాయని జిల్లా రైతాంగం భావించింది. పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆధునీకరణ పనులను ఆమోదించాలని, పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని గోదావరి డెల్టా రైతులు కోరుతున్నారు.

## యథావిధిగా గ్రూప్2 పరీక్ష




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. నేడు నిర్వహించాల్సిన పరీక్షను కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీపీఎస్సీ సెక్రటరీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. హైకోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్దిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా.. పరీక్షలను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్-2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. రాష్ట్రంలో నేడు జరగాల్సిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను అభ్యర్థుల ఆందోళలను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం రాసిన లేఖకు ఏపీపీఎస్సీ బదులిచ్చింది. రేపటి పరీక్షను వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అందుకే రేవు జరగాల్సిన పరీక్షను షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా నిర్వహిస్తున్నట్టు తెలిపింది. 2023లో గ్రూప్-2 పరీక్షల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం... రోస్టర్ పాయింట్ల విధానంలో తప్పులున్నాయని, వాటిని సరిదిద్దాకే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని గత కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనలు చేపడుతున్నారు. గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. అయితే, ఈ దశలో పరీక్షను వాయిదా వేయలేమని ఏపీపీఎస్సీ ప్రత్యుత్తరం ఇచ్చింది.

# మార్చి 15 నుంచి రాజధాని పనులు

**● రూ. 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు ● మరో 11 పనులకు త్వరలో టెండర్లు ● సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వీయ పర్యవేక్షణ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి పనులు ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక అప్డేట్ వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదావు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నివుణుల బృాఎందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృాఎందం నివేదిక ఇచ్చింది. అలాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదావు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# కులగణనపై బీఆర్ఎస్ నేతలకు మంత్రి సూచనలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9% మంది పాల్గొన్నారని, కేవలం 3.1% మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేపట్టి దేశానికి దిక్సూచిగా నిలిచిందని పొన్నం ప్రభాకర్ గర్వంగా ప్రకటించారు. కులగణన సర్వేపై అనవసర విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు కూడా ప్రజల ప్రయోజనాలను గుర్తించి ఇందులో పాల్గొనాలని సూచించారు. ఈ గణన వల్ల బీసీల అసలైన జనాభా గణనలోకి వచ్చి, వారికి న్యాయం జరిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇక బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని, తమిళనాడు తరహాలో షెడ్యూల్-9 పెట్టాలని కేంద్రాన్ని కోరతామని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం అందిస్తారని, అలాగే తెలంగాణ బీజేపీ నేతలు కూడా బీసీల ప్రయోజనాలను గుర్తించి రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. సర్వేలో పాల్గొనడం వలన బీసీ జనాభా గణనకు సరైన దిశలో ఆందోళనలు నడిపించవచ్చని, బీసీల హక్కుల కోసం పోరాడే వారు తప్పకుండా ఇందులో పాల్గొనాలని మంత్రి అన్నారు. అయితే, ఈ సర్వేను అర్థం చేసుకోకుండా, రాజకీయ కారణాలతో విమర్శలు చేయడం సరైన ధోరణి కాదని చెప్పారు

# కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర

- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కులగణనలో ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదు
- 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయం
- బీఆర్ఎస్పై సీఎం రేవంతడ్డి ఫైర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కులగణన ప్రక్రియ నిర్వీర్యం చేసేలా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆరోపణలు చేశారు. కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని చెప్పారు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశామని తెలిపారు. శనివారం గాంధీభవన్లో సీఎం రేవంతడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారని అన్నారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారన్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారని.. కానీ తాము అలా చేయలేదని చెప్పారు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే అని ఆరోపించారు. ఎస్సీల్లో 56కులాలు ఉంటే 86కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారని మండిపడ్డారు. తాము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారని... ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని అడిగారు. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ అని చెప్పుకుంటారని.. .2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టాలని కోరారు. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆ సర్వే వివరాలు బయట పెట్టడం లేదని ధ్వజమెత్తారు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుందని అన్నారు. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్



రావు ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదని ప్రశ్నించారు. 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయపట్టుకుందని విమర్శించారు. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదని అన్నారు. కేసీఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే తాము ఐదు కేటగిరీల్లో వివరాలు తీసుకున్నామని సీఎం రేవంతడ్డి తెలిపారు

## తెలంగాణ రాష్ట్ర సచివాలయ

# కొత్త ద్వారం సిద్ధం

**ఈ ద్వారం నుంచే సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకపోకలు**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్ర సచివాలయం కొత్త ప్రధాన ద్వారం సిద్ధమైంది. ఈ ద్వారం నుంచే సీఎం రేవంతడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు రాకపోకలు సాగిస్తారని కార్యాలయ ఉద్యోగులు తెలిపారు. గతంలోనూ చుట్టూ నాలుగు ప్రధాన ద్వారాలుండగా తూర్పున ఉన్న ద్వారాన్ని పూర్తిగా మూసేసి గ్రిల్స్ ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. దాని పక్కనే కొత్త ద్వారం సిద్ధమైంది. ఈ ద్వారం ముందు వాహనాలు రాకపోకలు సాగించడానికి కొత్త తారు రోడ్డును సిద్ధం చేస్తున్నారు.

# సర్వే పకడ్బందీగా జరిగింది

- ఫైనల్గా బీసీ జనాభా 56 శాతం
- ఛాలెంజ్గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది
- ఎవరికి సందేహం అవసరం లేదు
- ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ప్రజాభవన్లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చ జరుగనుంది. అయితే.. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు. ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. నేను పాల్గొంట అని సభలో.. బయట అడిగారని, కాబట్టి మళ్ళీ వారం గడువు ఇచ్చామని ఆయన తెలిపారు. ఛాలెంజ్ గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు భట్టి విక్రమార్క. అందరికీ సమాధానం చెప్పండని, ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో.. బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు. ఇది మనకు టార్చ్ లాంటిదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దాన్ని అందుకుని ముందుకు పోవాలని, సీఎం రేవంత్ నీ అభినందిస్తున్నామన్నారు. సామాజిక సర్వే చేస్తే వచ్చే ఇబ్బందులు ఉంటాయని, కానీ రేవంత్ రాహుల్ గాంధీ అజెండానే నా అజెండా అని చెప్పారన్నారు. చాలా స్పష్టంగా ఉన్నారు సీఎం అని, సామాజిక న్యాయం చేయడానికి అవకాశం వచ్చింది అని చెప్పారు సీఎం అని భట్టి విక్రమార్క తెలిపారు. బీఆర్ఎస్.. బీజేపీ కుట్ర చేస్తున్నాయని, బీసీలకు ఆ ఫలాలు అందొద్దు అని వారి ఆలోచన అని ఆయన విమర్శించారు. బీసీ లు చైతన్యవంతులుగా ఉండండని, బీఆర్ఎస్ కి నష్టం జరుగుతుందని భయంతో ఉంది.. అందుకే తప్పులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన మండిపడ్డారు. బీజేపీ.. దేశ వ్యాప్తంగా సర్వే చేయాల్సి వస్తుంది అని బీజేపీ అడ్డుకుంటుందని, సర్వే అంతా నేనే దగ్గర ఉండి చూశానని, తప్పులు ఎక్కడ జరగలేదని ఆయన పేర్కొన్నారు

# తెలంగాణలో కొలువుల జాతర

**శిశు సంక్షేమ శాఖలో ఖాళీల ఫైల్పై సీతక్క సైన్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

# ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

- దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పడిపోయిన పైకప్పు
- ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఘటన

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర భారీ ప్రమాదం జరిగింది. దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పనులను ప్రారంభించింది. నాలుగు రోజుల క్రితం ఈ పనులు మొదలయ్యాయి. ఇవాళ(శనివారం) ఉదయం సమయంలో పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎడమగట్టు కాలువ టన్నెల్ ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు ఇవ్వడానికి ఈ ప్రాజెక్టు చేపట్టారు. ఫస్ట్ షిఫ్టో భాగంగా సుమారు 50 మంది కార్మికులు సొరంగంలో పనులు చేసేందుకు వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఒక్కసారిగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి కార్మికులపై పడ్డాయి. టన్నెల్ నుంచి 50 మంది కార్మికుల్లో 42 మంది బయటకు రాగా.. మిగతా 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పంజాబ్, జమ్మూ, యూపీ, జార్ఖండ్కు చెందిన కార్మికులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గుర్జీత్ సింగ్(పంజాబ్), సన్నీత్సింగ్ (జమ్ముకశ్మీర్), శ్రీనివాసులు (యూపీ), మనోజ్ రూబెన (యూపీ), సందీప్ (ఝార్ఖండ్), సంతోష్ (ఝార్ఖండ్), జట్కా హీరాన్ (ఝార్ఖండ్) గుర్తించారు. అయితే బోల్టులు ఊడిపోవడంతో సిమెంట్ సెగ్మెంట్లు కూలాయి. మట్టిపెళ్లలు విరిగిపడడంతో బురదలో కార్మికులు కూరుకుపోయారు. సొరంగ మార్గంలో దట్టమైన చీకటి, సహాయకచర్యలకు అంతరాయం నెలకొంది. సింగరేణి రెస్క్యూ టీం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్కు మంత్రి ఉత్తమ్ అధికారులు చేరుకున్నారు. టన్నెల్ దగ్గర పరిస్థితిని మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ఆదేశించారు

## ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం : సీఎం రేవంత్దే పూర్తి బాధ్యత

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఎస్ఎల్బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## బురదలో చిక్కుకున్న ఇద్దరు ఇంజనీర్లు, ఆరుగురు కూలీలు

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. 8 గంటలవుతున్నా ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించలేదు. శిథిలాల్లోనే 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. మరోవైపు.. సంఘటనా స్థలంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. కాగా.. ఎనిమిది ప్రాణాలపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. శ్రీశైలం ఎడమగట్టు ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న 8 మంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారే. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో ఇద్దరు ఇంజనీర్లు, ఆరుగురు కూలీలు మట్టి, బురదలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారిని రక్షించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. అందుకోసం.. ఎన్డీఆర్ఎఫ్ను కూడా పిలిపిస్తున్నట్లు మంత్రులు ఉత్తమ్, జూపల్లి తెలిపారు. అంతేకాకుండా.. భారత సైన్యం, రెస్క్యూ టీమ్ సహాయ కూడా కోరామన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్తో పని మొదలు పెట్టగా.. మట్టి, నీరు వచ్చి చేరిందని.. అది 8 మీటర్ల మేరకు చేరిందని పేర్కొన్నారు. మరోవైపు.. టన్నెల్ ప్రమాదంలో ఇద్దరు అమెరికన్ కంపెనీ ఇంజనీర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆరుగురు జయప్రకాష్ అసోషియేట్స్ ఉద్యోగులు ఉన్నట్లుగా సమాచారం అందుతోంది. గల్లంతైన రాబిన్స్ కంపెనీ ఉద్యోగులు అమెరికన్లా..? ఇండియన్లు అన్నదానిపై క్లారిటీ లేదు. కాగా.. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ఎస్ఎల్బీసీ వద్ద ఉదయం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది.

## టన్నెల్లో చిక్కుకున్న 8మందిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం

**ప్రమాద స్థలిని పరిశీలించిన మంత్రులు ఉత్తమ్, జూపల్లి**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద స్థలిని మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.ఉదయం 8గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లారు. 8.30గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. టన్నెల్లో ఒకవైపు నుంచి నీరు లీకై మట్టి కుంగి పెద్ద శబ్దం వచ్చింది. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు. వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులు బయటకు తీసుకొచ్చారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. 8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఉత్తరాఖండ్లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్పర్ట్తో మాట్లాడాం. టన్నెల్లో చిక్కుపోయిన వారు ఉత్తర్రప్రదేశ్, ఝార్ఖండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజాబ్కు చెందిన ఇద్దరు బోరింగ్ మిషన్ ఆపరేటర్లు ఉన్నారు. టన్నెల్లో చిక్కుకున్న వారికి వెంటిలేషన్ ఇబ్బంది లేదు. 14 కిలోమీటర్ల లోపల ఇరుక్కు పోవడంతో వారిని బయటకు తీసుకురావడం సవాల్గా మారింది. రెస్క్యూ బృందాలు ఈ రాత్రికి ఘటనా స్థలికి చేరుకుంటాయి అని ఉత్తమ్ తెలిపారు.

# నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలి

**మంత్రి కొండా సురేఖ**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్త కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని మంత్రి కొండా సరేఖ పిలుపునిచ్చారు. శనివారం ఎన్నికల ప్రచార సభలో మంత్రి మాట్లాడారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యావేత్త... ఆయనను గెలిపించుకోవాలి... ఆయన చాలా గ్రౌండ్ వర్క్ చేశారు... గెలవబోతున్నారు కూడా. రఘునందన్ రావు దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచి ఏం చెసింద్రు... మెదక్ ఎంపీగా గెలిచి ఏం చెస్తున్నారు. బీఆర్ఎస్ క్రాస్ ఓటింగుతో బీజేపీ వాళ్లు గెలిచారు. కేంద్ర బడ్జెట్ లో మన రాష్ట్రానికి గుండు సున్నా పెట్టారు బీజేపీ వాళ్లు. ఒకటిరెండు సార్లు బిజేపిని నమ్మారు ప్రజలు.... ఇంకోసారి బీజేపీని నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ఏం చేసిందో మనమే చెప్పుకోవాలి. గ్రాడ్యుయేటులను కార్యకర్తలు కలిసి కాంగ్రెసుకు ఓటు వేయించాలి. మన సిట్టింగ్ సీటు ఇది... మనం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి. మనం ఈ సీటు మళ్ళీ గెలిచి... మన నాయకుడు సీఎం రేవంత్ అన్నకు కానుక గా ఇవ్వాలి అన్నారు. రేవంత్ బలం ప్రజలు, ధైర్యం కాంగ్రెస్ కార్యకర్తలే. ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారు. ఈ మాక్ ఓటింగ్ అవసరం... రెండో ప్రాధాన్యత ఓటు వేయవలసిన అవసరం లేదు. ఇతర పార్టీల వారితో రెండో ప్రాధాన్యత ఓటు వేయించాలి. నరేందర్ రెడ్డి తప్పకుండా గెలుస్తున్నాడని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. నరేందర్ రెడ్డికి అత్యధికంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన మంత్రి కొండా సురేఖ. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మెదక్ నియోజకవర్గ పట్టభద్రులు, కాంగ్రెస్ నాయకులు.

# ఉపాధ్యాయుల గొంతుక వై అశోక్ కుమార్ గెలుపుతోనే ఉపాధ్యాయులకు న్యాయం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయుల గొంతుకగా ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు వై. అశోక్ కుమార్ గెలుపుతోనే ఉపాధ్యాయ వర్గానికి న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘం నాయకులు అన్నారు. శనివారం కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై అశోక్ కుమార్ ను ఎమ్మెల్సీగా గెలిపించేందుకు జహీరాబాద్ లొ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిపిటిఎఫ్, టీఎస్ యుటిఎఫ్ నాయకులు. పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థుల్లో ఉద్యమ,చరిత్ర త్యాగాల చరిత్ర ఉన్నటువంటి అశోక్ కుమార్ గారి గెలువునకు 13 ఉపాధ్యాయ ఉద్యమ సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించి ప్రత్యక్ష ప్రచార కార్యక్రమంలో విద్య పట్ల సమాజం పట్ల మంచి జ్ఞానం కలిగినటువంటి అశోక్ కుమార్ నేటి సమాజానికి అవసరమని సమావేశంలో వక్తలు తెలిపారు.లరు. ఆర్య నగర్ లో గల శివాజీ మహారాజ్ విగ్రహం నుండి ప్రధాన రహదారుల నుండి ర్యాలీ కొనసాగి అనంతరం జరిగిన సమావేశంలో అశోక్ కుమార్ గెలువు అని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర





వూర్ అధ్యక్షులు కొండరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైఉపాధ్యాయులను చైతన్య పరిచారు. మెదక్ జిల్లాలో ప్రచార కార్యక్రమంలో సందర్శించిన పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపేట కేజీబీవీ నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంజారా నగర్ ఆశ్రమ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవాంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుస్తుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సాపూర్, విజేత ఉన్నత పాఠశాల నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతాం శెట్టి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత రంగం పేట్ తదితరులు పాల్గొన్నారు. వెంకట్ రామ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి టిపిటిఎఫ్ శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఎస్ యు టి ఎఫ్ శ్రీనివాస్, జాదవ్ జిల్లా కార్యదర్శి టి పి టి ఎఫ్ మొయిజొద్దీన్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు రవి, టిఎస్ యు టి ఎఫ్ మండల అధ్యక్షులు సంగయ్య సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ టి పి టి ఎఫ్ భీమ్లా నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు టి ఎస్ యు టి ఎఫ్ ప్రచార నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో ప్రచార కార్యక్రమంలో సందర్శించిన పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మణ్ చందా కేజీబీవీ లక్ష్మణ్ చందా జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లి మద్దతు కోరారు.

# రేవంత్ యాక్సిడెంటల్ సీఎం

- సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్
- తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారు
- కేటీఆర్ షాకింగ్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్నాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్నాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేతకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.





హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్పై కూడా కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్లో చెప్పుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు

## సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి

# హత్య కేసులో పోలీసుల పురోగతి

- మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు
- హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, ఆటో, రెండు బైకులు స్వాధీనం
- ఐదుగురిని అదుపులోకి తీసుకొని ప్రత్యేకంగా విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో జరిగిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగ మూర్తి హత్య కేసులో పోలీసులు వురోగతి సాధించారు. రాజలింగ మూర్తి భార్య సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఐదుగురిని అదుపులోకి తీసుకొని సీ.సీ.ఎస్ పోలీసులు ప్రత్యేకంగా విచారించారు. రాజలింగ మూర్తి హత్యకు ప్రధాన కారణంపై పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ముందుగల 319, 320, 171 సర్వే నెంబర్లోని భూమిలో తలెత్తిన వివాదాలే రాజలింగ మూర్తి హత్యకు దారి తీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. 319, 320, 171 సర్వే నెంబర్లోని రేణికుంట్ల సంజీవ్, వంశీ కృష్ణ అనే వ్యక్తులకు రాజలింగ మూర్తికి ఉన్న భూ వివాదమే హత్యకు దారి తీసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం తెలుస్తోంది. రేణికుంట్ల సంజీవ్, కొమురయ్య, వంశీ కృష్ణ ఫోన్ కాల్ రికార్డుల ఆధారంగా విచారణలో పురోగతి సాధించారు పోలీసులు. రాజలింగ మూర్తిపై దాడి జరిగిన తర్వాత భూపాలపల్లిలోని స్థానిక బీఆర్ఎస్ నేతకు ఈ ముఠా సభ్యులు ఫోన్ చేశారు. అతనికి నిందితులకు దగ్గర సంబంధాలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ హత్యలో బీఆర్ఎస్ నేత పాత్ర పై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. రాజలింగమూర్తి హత్యలో మరి కొంతమంది పాత్రపై పోలీసులు విచారణ చేస్తున్నారు. రాజలింగమూర్తి హత్యలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారి సంఖ్య ఐదుగురైన.. పరోక్షంగా మరి కొంత మంది సహకరించారనే వివరాలను పోలీసులు రాబడుతున్నారు. రేపటిలోగా రాజలింగమూర్తి హత్య కేసు కొలిక్కి తీసుకొచ్చే దిశగా పోలీసుల విచారణ కొనసాగుతుంది.

స్కాటింగ్ ఆలోచనలకు తుది రూపమిచ్చి వ్యవస్థాపకుడిగా పేరుగాంచిన రాబర్ట్ బాడెన్ పోవెల్తో పాటు వారు సహధర్మచారిణి ఓలావె బాడెన్ పోవెల్ జన్మదినం 22 ఫిబ్రవరి (1857) సందర్భంగా ప్రతి ఏట 22 ఫిబ్రవరిన ప్రపంచవ్యాప్తంగా విద్యాలయాల్లో "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం లేదా వరల్డ్ స్కౌట్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. విశ్వ స్కౌటింగ్ సంఘాలతో పాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాయి. 1908లో బాయ్ స్కౌట్స్ను ప్రారంభించిన రాబర్ట్ బాడెన్ పోవెల్, 1910లో గర్ల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ను స్థాపించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక పరిపక్వత, దేశభక్తి, వ్యక్తిత్వ విస్తారం, ప్రతికూలతలను ఎదుర్కోవడం, ఆధ్యాత్మిక అనుభూతులు పెంచడమే లక్ష్యంగా పాఠశాల బాలలకు సైనిక శిక్షణ తరహాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ గొడుగు కింద శాస్త్రీయ శిక్షణను అనాదిగా అందించడం జరుగుతున్నది. ప్రపంచ స్కౌట్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు, స్కౌట్ ఆఫీసర్లు, విద్యాలయాలు ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను గుర్తించిన ఐరాస ప్రస్తుతిస్తూ "శాంతి దూత లేదా సందేశకులు"గా గుర్తించడం ముదావహం. భారత ప్రభుత్వ చొరవతో 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం కావడం

## ఐరాస ప్రశంసలు పొందిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్

తో పాటు 1951లో ఆల్ ఇండియా గర్ల్స్ గైడ్స్ సంస్థ ఏర్పడింది. నేడు దేశవ్యాప్తంగా 57 లక్షల పిల్లలు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను పొందు తున్నారు. భారత్ స్కౌట్స్లో 3 – 5 ఏండ్ల పిల్లల్ని బన్నీస్గా, 5 – 10 ఏండ్ల విద్యార్థులను కబ్స్గా, 10 – 17 ఏండ్ల విద్యార్థులను స్కౌట్స్గా, 17 – 25 ఏండ్ల యువతను రేంజర్స్గా పిలవడం జరుగుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 18,510 మంది స్కౌట్స్, 15,150 మంది గైడ్స్గా శిక్షణ పొందుతుండగా, తెలంగాణలో 9,145 మంది స్కౌట్స్, 6,489 మంది గైడ్స్ శిక్షణ పొందుతున్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇతర విద్యార్థులతో పోల్చితే స్పష్టమైన గుణాత్మక తేడాను గమనించవచ్చు. బాధ్యత కలిగిన రేపటి పౌర సమాజ స్థాపనకు నేటి బాలలను తగు రీతిలో మలుచుకోవడానికి ఎన్సిసి, ఎన్ఎస్ఎస్లతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా అమూల్య సేవలను అందించడం హర్షణీయం.

22 ఫిబ్రవరి రోజున "ప్రపంచ ఆలోచనా దినం లేదా వరల్డ్ థింకింగ్ డే"ను కూడా పాటించడం జరుగుతుంది. గర్ల్ గైడింగ్, గర్ల్ స్కౌటింగ్ చిన్నారులను వినియోగించుకొని వరల్డ్ థింకింగ్ డే నిధులను కూడా సమీకరించడం జరుగుతుంది. వరల్డ్ థింకింగ్ డే ఇతివృత్తంగా "అవర్ స్టోరీ" అనే అంశాన్ని తీసుకొన్నారు.

# ఇదేనా రామరాజ్యం అంటే !!

**అరాచకవాదులను కటినంగా శిక్షించాలి.**

చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై " రామరాజ్యం " అనేసంస్థ నిన్న దాడిచేయ్యటం మతోన్మాదానికి పరాకాష్టగా భావించాలి. తమకు ఆర్థికసహాయం చెయ్యాలి , మీఆలయాన్ని మా దండుకు అప్పగించాలి అంటూ బెదిరించడం ప్రజాస్వామ్యంలో చెయ్యకూడదు. భాద్యులనుతక్షణమే శిక్షించాలి. లేనియడల ఇలాంటిఅరాచకవాదం పెరిగిపోతుంది. మొగ్గలోనే తుంచివేయాలి.

దేశప్రధానికూడా రామరాజ్యం కావాలని అంటున్నాడు. అసలురామరాజ్యం అంటే ఏమిటి !పురాణాలప్రకారం రామునిపుట్టుకే అశాస్త్రీయం. పాయాసానికి మనుషులు పుట్టడం అనేది అసంబద్ధం. సరే ఏదోకవిధంగా పుట్టాడు అనుకుందాం. రామాయణంలో సామాన్యుడు నేర్చుకోవలసింది ఏముంది ? నిండుగర్భిణీతో ఉన్న సీతమ్మవారిని , ఎవరో చాకలి చెప్పాడని అడవులకు పంపడం మనకి ఆదర్శం కావాలా ? అందునా నేరుగా అమెకిచెప్పకుండా తమ్మునిచేత అడవులకు పంపటం లో ఏమి నైతికత ఉంది ? అందులోనుండి మనం నేర్చుకోవలసినది ఏముంది ?

ఒకబ్రహ్మడి పిల్లవాడు చనిపోతే , రామా నీరాజ్యంలో నీపాలనలో ధర్మం నశించింది , వర్ణవ్యవస్థ మంట కలిసింది, అందుకే బ్రాహ్మడి పిల్లవాడు చనిపోయాడు అంటు బాలుని శవాన్ని రామునిముందు పడుకోపెట్టి రాముణ్ణి బ్లాక్ మెయిల్ చేస్తారు బ్రాహ్మలు. నీకు శాపం పెడతామంటారు. రాముడు బయపడి తాను ఎక్కడ బ్రహ్మల శాపానికి గురికావలసి వస్తుందోనని , పరివారాన్ని చుట్టుప్రక్కల ఏమిజరిగిందో తెలుసుకొనిరమ్మని పంపి , తనుకూడా ఒక దిక్కుకుపోతాడు.

రాముడువెళ్లిన చోట ఒకవ్యక్తి చెట్టుక్రింద తపస్సు చేసుకుంటూ ఉన్నాడు. ఆరోజుల్లో బ్రహ్మలు మాత్రమే తపసు చెయ్యాలి. ఇతరకులస్తులకు ఆర్హతలేదు. ఇతణ్ణిచూడగానే ఇతను బ్రాహ్మడిలాగా లేడు . అనుమానంవచ్చి ఎవరునీవు ...ఏమిచేస్తున్నావు అని రాముఁడు అడుగుతాడు. నేనుఒకసూద్రుడను ,తండ్రియెవరోతెలియదు , తల్లిమాత్రం తెలుసు అనిచెప్తాడు. సూద్రుడు తపసు చేస్తున్నందునే వర్ణవ్యవస్త మంటకలిసిపోయింది , అందుకె బ్రాహ్మడిపిల్లవాడు చనిపొయాడు ( అంటే అంతకు ముందు ఎపుడూ బ్రాహ్మడిపిల్లలుచనిపోలేదేమో )అని తలచి , కోపంవచ్చి వెంటనె కత్తితీసి సూద్ర శంభుకుని తలనరికేస్తాడు. ఇక్కడ సూద్ర శంభుకుని తల నరకగానే అక్కడ చచ్చిన బ్రాహ్మడి పిల్లవాడి లేచికూర్చుంటాడు.

రాముఁడు తిరిగి వెళ్లటంతోనే రామునికి బ్రహ్మలు జేజేలు కొడతారు. ఇంద్రుడివి చంద్రుడివి అని తెగపొగుడుతారు. రామరాజ్యం అంటే ఇదేనా మోడీగారుకూడా చెప్పాలి. కులవ్యవస్థ ఇలాగేఉండాలన్నది రామరాజ్య లక్ష్యమా ? కులనిర్మూలనకోసం పోరాడే ప్రస్తుతసమాజానికి , కులవ్యవస్త ఇలాగేఉండాలనే రామరాజ్యం అవసరమా ! అంతేకాదు రాముడు వాలిని చాటునుండి చంపినందుకు రామరాజ్యం కావాలనుకోవాలా ! చివరికి రాముఁడు సరయూనదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నందుకు రామరాజ్యం కోరుకోవాలా ! భవిశ్యత్తులో ఇలాంటి ఉన్మాదచర్యలు జరగకుండా రంగరాజన్ పై దాడిచేసినవారిపై కఠిన చర్యలుతీసుకోవాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య .**
**9290617819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
**suryaeditpage@gmail.com**


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# వందేళ్ళ సంబరాలు సరే, కమ్యూనిస్ట్ పార్టీల జాడ ఏది?

**తేజస్వి**
**హైదరాబాద్**

- వందేళ్ళ సంబరాలు సరే, కమ్యూనిస్ట్ పార్టీల జాడ ఏది?
- ఉద్యమాలు,అసమాన ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర వారిది
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నో పోరాటలు చేసిన ఘనులు వారు
- ఎన్నడూ పేత ప్రజల ఉన్నతికి తమదైన శైలిలో ఎగరేసిన ఉద్యమ బావుటాలు
- కానీ నేడు తెలుగు రాష్ట్రాల్లో ఎర్ర జెండా ఉనికి కాపాడుకునే యత్నాలు
- మార్క్స్, లెనిన్ స్థానంలోకి దూసుకువచ్చిన దేశీయ సంస్కరణ వాదులు
- దీంతో కమ్యూనిస్టులలోనే కనిపించని మార్క్స్, లెనిన్ భావజాలాలు

ఉద్యమాలు,అసమాన ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీది,నాయకులది. ఇప్పుడు కమ్యూనిస్ట్ ఉద్యమం వందేళ్ళ వేడుకలను జరుపుకుంటుంది. కాని ఈ మధ్య ఎక్కడైనా తెలుగు రాష్ట్రాల్లో దీని ఉనికి కనిపించిందా అంటే లేదు. తెలంగాణ లో ఇతేన్ ప్లాంట్ కి వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది. కాని అది చేసింది అక్కడి స్థానికులు, రైతులు, యువతబీ ఎక్కడా కమ్యునిస్ట్ జెండా కనిపించలేదు. తర్వాత సేఫ్ సిటీ పోర్ట్ సిటి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేసినప్పుడు కూడా ఈ పార్టి కాని నాయకులు కానీ కనిపించలేదు. ఇప్పుడు కూడా చురుగ్గానే ఉద్యమాలు, నిరసనలు జరుగుతున్నాయి. కాని వాటిని వ్యక్తులు,సంస్థలు చేస్తు న్నారు తప్ప కమ్యునిస్ట్ పార్టి లేదా కమ్యునిస్టులు కాదు. రాజకీ యాల్లో కూడా పొత్తు పెట్టుకుంటే తప్ప ముందుకు వెళ్ళే మార్గమే కనబడకుండా పోయింది. ఎందరో కమ్యూనిస్ట్ నాయకులు కూడా ఇతర పార్టీలలో చేరిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు దేశంలో లక్ష ల్లో ఇంజనీరింగ్ కాలేజిలు, ఇంకా ఇతర కళాశాలలు ఉన్నాయి. వారిలో ఎంతమందికి మావో,మార్క్స్, లెనిన్ తెలుసు? ఇప్పుడు కొత్త ఐకాన్స్ గా అంబేద్కర్, బుద్ధుడు, జ్యోతి బాపులే ,పెరియార్ కనిపిస్తు న్నారే తప్ప మార్క్స్ కానరావడం లేదు. ఇప్పటి తరానికి మార్క్స్ దూరమైపోతున్నాడా? అసలు ఈ కమ్యునిస్ట్ భావజాలం,పార్టీలు రాజకీయంగా తెలుగు రాష్ట్రాల్లో బలపడే అవకాశం ఉందా? అసలు గత చరిత్ర ఏంటి? ఇప్పటి పరిస్థితి ఏంటి?

భారత కమ్యూనిస్టు పార్టీ (CPI) 1920లలో రూపొందింది. అప్పటి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కార్మిక, రైతు ఉద్యమాలను నడిపిస్తూ సామ్యవాద సిద్ధాంతాలను వ్యాప్తి చేసింది. 1930–40లలో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం (1946–51) కమ్యూనిస్టుల శక్తిని బలపరిచింది. 1950–60ల మధ్య కాలంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతో బలపడింది. రైతులు, కార్మికులు, మధ్య తరగతి ప్రజలు దీని వెనుక ఉన్నారు. 1957లో కేరళలో తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడడం (ఈఎంఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలో) ఒక ప్రధాన మైలురాయి. రైతులకు భూములు కట్టబెట్టే నినాదం, కార్మిక, కర్షక సంఘాల ఆధిపత్యంబీవిద్యార్థి, యువజన సంఘాల (%ూ×ూఖీ, ూఖీ×%) బలమైన మద్దతు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటా లు, భూసంస్కరణ, పేదల సంక్షేమం లక్ష్యంగా పెట్టుకుని బలమైన ఐడియాలజీ ఉండటంబీ ఈ కారణాల వల్ల ఇది ప్రజాకర్షణ గల పార్టీగా నిలబడగలిగింది. 1950–60 ల కాలంలో దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా సిపియం ఉంది. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి నాయకులు నడిచిన దారి ఇది.

కాని తర్వాత పార్టీలో రాజకియపరమైన చీలికల వల్ల ఈ పార్టీ పూర్తిగా బలహీనపడింది. దీనికి ప్రధాన కారణాలు గమనిస్తే, 1964లో CPI, CPI(M విభజన ఒక కారణం. ఇంకో కారణం 1967 లో జరిగిన నక్సల్బరి ఉద్యమంలో యువత వర్గం అంతా కూడా సాయుధ పోరాటం వైపు మళ్ళింది. తర్వాత ప్రాంతీయ పార్టీలు అయిన టిడిపి,కాంగ్రెస్ ,బిఆర్ ఎస్, వై ఎస్ ఆర్ సి పి లాం టివి బలపడ్డాయి. కుల రాజకీయాలు కూడా ఒక కారణం.

తొంభయ్యవ దశకంలో లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ ప్రారంభమయ్యాయి. మార్కెట్ ఎకానమీకి ప్రజలు అలవాటు పడటంతో కమ్యూనిస్టుల ప్రభావం తగ్గింది. ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కావడం,కులపోరాటాలు, మతపోరా టాలతో




కమ్యూనిస్టుల దృష్టి మరలిపోవడం, తక్కువ మంది యువత పార్టీలో చేరడం,సాంకేతిక రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకపో వడం వంటివి పూర్తిగా 1990 వ దశకం నుండి కమ్యూనిస్ట్ పార్టీలు పూర్తిగా బలహీనపడేలా చేసాయి. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్లో కమ్యూనిస్టుల పరిస్థితి,పార్టీల స్థితి చాలా బలహీనంగా ఉంది. కొన్నిసార్లు ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుంటున్నాయి. విద్యార్థి, కార్మిక ఉద్యమాల్లో కొంత ప్రాబల్యం ఉంది, కానీ ప్రధాన రాజకీయాల్లో పట్టుబలం తగ్గింది. ప్రజా సమస్యలపై తిరిగి పోరాటాలు చేస్తే, కమ్యూనిస్టు పార్టీకి భవిష్యత్తులో మళ్లీ అవకాశం ఉంటుంది.

వందేండ్ల కమ్యూనిస్టు ఉద్యమం భారతదేశంలో అనేక ఆర్థిక, రాజకీయ పోరాటాలు చేసింది. ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారు. అయితే భారతదేశంలో అస్పృశ్యత నివారణ, కుల నిర్మూలన విషయంలో వారు నిర్దిష్టమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్లలేకపోయారు. కాబట్టి ఆ ఉద్యమం విఫలమైందని చెప్పక తప్ప దు. దీనికి కారణం కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధానంగా అగ్రకుల, అగ్రవర్ణ ఆధిపత్యం కొనసాగుతూ రావడమే. ముఖ్యంగా కమ్యూని స్టులు హిందూ మతోన్మాదాన్ని ఎదిరిస్తున్నారు. కానీ, హిందువులుగా జీవిస్తున్నారు. కులాన్ని నిర్మూలించకుండా వర్గ విప్లవం విజయవంతం కాదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాడే చెప్పారు.

అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రాల్లో అంతర్జాతీయ స్థాయిలో విశ్లేషణ చేసిన మేధావి. ఆయన అభిప్రాయం ప్రకారం, భారత దేశంలోని కార్మిక, కర్షక వర్గాలు ఒక వర్గంగా అభివృద్ధి చెందాలం టే, కులపరమైన భావనలు, హిందూమత స్థాయిని పూర్తిగా తొలగిం చాల్సి ఉంటుంది. ఆయన స్పష్టంగా పేర్కొన్న విధంగా, ఆర్థిక పోరా టం లో ప్రతి అడ్డంకిగా కులవ్యవస్థ, మతపరమైన భిన్నత్వం, వర్ణ వ్యవస్థ, సంప్రదాయాలు, మూఢనమ్మకాల ప్రభావం ఉంటాయి. అలాగే, మార్క్సిస్టు నాయకత్వం హిందూమత ప్రభావం నుంచి పూర్తి గా బయటపడకపోతే, వారు దేశవ్యాప్తంగా గణనీయమైన మార్పును తీసుకురాలేరని అంబేద్కర్ పేర్కొన్నారు. ప్రధాన ప్రశ్న ఏమిటంటే, భారతదేశంలోని కార్మిక వర్గం అంతా ఏకతాటిపైకి వచ్చి విప్లవానికి సిద్ధమవుతారా? విప్లవాన్ని ప్రేరేపించగల శక్తి ఏదైనా ఉందా? నా దృష్టిలో, ఆ శక్తి పూర్తిగా పరస్పర విశ్వాసంపై ఆధారపడి ఉంటుంది. కార్మిక వర్గం ఐక్యంగా ఉండకపోతే, విప్లవ ఉద్యమం ఎలా విజయవంతమవుతుంది? సోషలిస్టులు కేవలం సిద్ధాంతాలను ప్రచారం చేయడం ద్వారా తృప్తి చెందకుండా, వారసత్వ మూలాలను అర్థం చేసుకుని, సోషలిజాన్ని నిజమైన రూపంలో అమలు చేయాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ అభిప్రాయంలో, సామాజిక సంస్కరణల ప్రాధాన్యతను గుర్తించకపోతే, ఏ మార్పు సాధ్యపడదని స్పష్టంగా తెలుస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) కమ్యూనిస్టు పార్టీకి పునర్వైభవం సాధ్యమా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇవ్వడం సులభం కాదు. ఇది అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా కార్పొరేటీకరణ పెరుగుతోన్న పరిస్థితుల్లో, కూలీల హక్కులు, రైతుల సమస్యలు పెరుగుతున్నాయి. ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనే గట్టి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పార్టీ ఎదిగే అవకాశం ఉంది. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువతలో ఆదరణ పెంచుకుంటే, కమ్యూనిస్టు పార్టీ తిరిగి బలపడవచ్చు. ప్రజా ఉద్యమాలను సమర్థంగా నడిపిస్తే మద్ద తు పెరుగుతుంది. ప్రజలను కుల, మత రాజకీయాల నుంచి బయట కు తేవడానికి కమ్యూనిస్టులు సమర్థంగా పనిచేస్తే, మళ్ళీ ప్రజల్లో విశ్వాసాన్ని తెచ్చుకోగలరు. యువతలో మార్క్సిజం, లెనినిజం, అంబేద్కర్ భావజాలం పునరుజ్జీవనం చూస్తున్నాం. ఈ ఆలోచనలను సమర్థంగా మలచుకోగలిగితే, కమ్యూనిస్టులకు భవిష్యత్తు ఉంటుంది. ఇక అడ్డంకుల విషయానికి వస్తే కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన పోటీ ప్రాంతీయ పార్టీలు, ప్రధాన జాతీయ పార్టీలు (%దీజీ, ×దీజ, దీ=ూ, ˆూ=జూ, ుణూ%) నుంచి ఉంది. ప్రజలు వారికి అలవాటు పడిపోయారు. తెలుగురాష్ట్రాల్లో కులపోరాటాలు, కులవర్గాల ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. కమ్యూనిస్టు పార్టీ కుల నిర్మూలనపై స్పష్టమైన కార్యాచరణ తీసుకురాకపోతే, ప్రజల ఆదరణ దొరకదు. నేటి యువత %×ు%, కార్పొరేట్ రంగాలపై ఆసక్తి చూపుతూనే, కమ్యూనిస్టు సిద్ధాంతాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇతర పార్టీల మాదిరిగా కమ్యూనిస్టు పార్టీ సోషల్ మీడియా, డిజిటల్ ప్రచారంలో ముందుకు రాలేకపోతోంది. సిపిఐ సిపిఐఎం, ఇతర ఎంఎల్ పార్టీలు విభజించబడి ఉండటంతో, ప్రజల్లో కన్ఫ్యూజన్ ఉంది. ఐక్యంగా కదలాలి.

కమ్యూనిస్టు పార్టీ పునర్వైభవం పూర్తిగా అసాధ్యం కాదు, కానీ అది చాలా కష్టతరమైన పని. ఈ పార్టీ కొత్త విధానాలను రూపొందించుకుంటే, ప్రజా సమస్యలపై పోరాడితే, యువతను ఆకర్షించగలిగితే భవిష్యత్తులో మరలా బలపడే అవకాశం ఉంది. లేకపోతే, మారుతున్న రాజకీయ లోలకంలో పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.

# తెలంగాణ పార్టీల నడుమ జలయుద్ధాలు




**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో - 9391618181**

- ఏపి సర్కారు కృష్ణా జలాలు తరలించుకుపోతోందన్న బిఆర్ఎస్
- సముద్రంలో కలసి పోతున్న జలాలనే వాడుకుంటున్నామన్న ఏపి సర్కారు
- అయినా అది దోపిడిగానే పరిగణించాలంటున్న హరీష్రావు
- రేవంత్ సర్కారు చోద్యం చూస్తుందని మండి పడుతున్న గులాబీ నేతలు
- అసలు హరీష్ జల మంత్రిగా ఉన్నప్పుడే జగన్ సర్కారు దోచేసిందన్న కాంగ్రెస్
- నాటి తప్పులకు జవాబు చెప్పలేకనే విమర్శలంటూ ఆగ్రహం

ఓ వైపు తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా జలాల వివాదాలు ఓ ఎత్తయితే ఇప్పుడు తాజాగా తెలంగాణలో లేటెస్టుగా 'వాటర్ వార్' మొదలైంది. తాజాగా అధికార, ప్రతిపక్షాల మధ్య మొదలైన వాటర్ వార్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై మరొకటి ఆరోపణలతో విరుచుకుపడుతున్నాయి. విచిత్రం ఏమిటంటే రెండుపార్టీలూ తప్పులే చేస్తున్నాయి. బీఆర్ఎస్ పాలనలోనే నీటికేటాయింపులు, నీటివాడకానికి తెలంగాణకు అన్యాయం జరిగిందని రేవంత్, మంత్రులు ఆరోపిస్తుంటే, రేవంత్ చేతకానితనంవల్లే తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోందని మాజీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్ రావు ప్రతిరోజు ఆరోపణలతో విరుచుకుపడుండటం నిత్యకృత్యమై పోయింది. ఇంతకీ ఇపుడు విషయం ఏమిటంటే గడచిన మూడునెలలుగా కృష్ణానది జలాల నుండి ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10వేల క్యూసెక్కుల నీటిని అక్రమంగా వాడేసుకుంటోందని ఈ మధ్య హరీష్ ఆరోపిస్తువస్ఉన్నారు. ఈ క్రమంలోనే వాటాకు మించి ఏపీ ప్రభుత్వం నీటిని వాడేసుకుంటున్నా రేవంత్ చోద్యం చూస్తున్నారని మాజీమంత్రి రేవంత్ సర్కార్పై విరుచుకుపడు తుండటంతో పాటు చంద్రబాబునాయుడు తో రేవంత్ కున్న వ్యక్తి గత సంబంధాలవల్లే ఏపీప్రభుత్వం పరిమితికిమించి నీటినివాడుకుంటున్నా ఉద్దేశపూ ర్వకంగా పట్టించుకోవటంలేదంటూ హరీష్ తన ఆరోపణ.ల పరం పర కొనసాగుతు ఉంది. ఇప్పటికైనా రేవంత్ ప్రభు త్వం కళ్ళుతెరిచి ఏపి జలదోపిడీని అడ్డుకోవాలని డిమాండ్ తెలంఆణ వ్యాప్తంగా వినిపించేలా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు కూడా . ఏపీ ప్రభుత్వం జలదోపిడీని అడ్డుకునేంత సీన్ ఒంటరిగా రేవంత్ ప్రభుత్వానికి లేకపోతే కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్(కేఆర్ఎంబీ) ముందు ధర్నా చేయటానికి తాము వస్తామని హరీష్ బంపర్ ఆఫర్ కూడా ఇవ్వటం గమనార్హం. దీనికి తోడు కేఆర్ఎంబి కార్యాలయం విజయవాడలో పెట్టేందుకు సన్నాహాలు చేయటంపైనా వివాదం రేపేందదుకు టిఆర్ఎస్ సన్నద్ధం అవుతున్నట్టే కనిపిస్తోంది. ఈ ఏడాది కృష్ణానదిలో 1010 టీఎంసీల నీళ్ళున్నట్లు చెప్పారు. తాత్కాలిక ఒప్పందం 66:34 నిష్పత్తి ప్రకారం ఏపీకి దక్కాల్సిన నీరు 666 టీఎంసీలు మాత్రమే అయితే ఇప్పటికే 657 టీఎంసీల నీటిని వాడేసుకున్న ఏపీ ప్రభుత్వం ఇకముందు కూడా ఇదేపద్ధతిలో నీటిని వాడుకునేందుకు రేవంత్ సహకరిస్తున్నారన్నది టిఆర్ఎస్ ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది వేసవి మొదలుకాకముందే ఇన్ని వందల టీఎంసీల నీటిని ఏపీ ప్రభుత్వం వాడేసుకుందని, వేసవి మొదలైన తర్వాత మరింత నీటిని వాడుకోకునే ఆస్కారం కూడా ఉందన్నది బిఆర్ఎస్ నేతల వాదన. మాజీ మంత్రి హరీష్ రావు చెపుతున్న లెక్కప్రకారం తెలంగాణకు 343 టీఎంసీల నీరు అందాలి అయితే ఇప్పటికి తెలంగాణ ప్రభుత్వం వాడుకున్నది కేవలం 220 టీఎంసీల నీరుమాత్రమే . నీటి లభ్యత ఉన్నపుడు 343 టీఎంసీల నీటిని తెలంగాణ ప్రభుత్వం ఎందుకు వాడుకోవటంలేదో చెప్పాలన్నది ఆయన డిమాండ్ చేశారు. పరిమితికి మించి ఏపీ ప్రభుత్వం నీటిని వాడేసుకుంటున్న విషయం తెలిసీ, నీటిలభ్యత ఉన్నపుడే వాడుకోవాలని తెలిసి కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు ఉపేక్షిస్తోందో అర్థంకావటంలేంటూ పదే పదే వాపొవటం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. . తెలంగాణ సాగు, తాగు అవసరాలకు నీరు అవసరమైనపుడు కృష్ణానదిలో నీరులేకపోతే అప్పుడు కాంగ్రెస్ సర్కార్ ఏమిచేస్తుందనంన నిలదీతలు ఆరంభించింది బిఆర్ఎస్. నాగార్జున్ సాగర్ ఎడమకాల్వ కింద 6.38 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నప్పటికీ అవసరమైనంత నీరిస్తే కాని పంటలు పండవని, ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ, హైదరా బాద్ జనాలు మంచినీటికోసం సాగర్ జలలపైనే ఆధారపడినట్లు ఆందోళన వ్యక్తం చేయటం గమనార్హం. . రైతుల పంటలు పండాలన్నా, పై జిల్లాల్లోని ప్రజల తాగునీటికి ఇబ్బందులు రాకూడదంటే వెంటనే సాగర్ కుడికాల్వకు, ముచ్చుమర్రి నుండి తోడుతున్న నీటిని, పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ తరలించుకుంటున్న నీటిని తక్షణమే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవాలన్నది బిఆర్ఎస్ ప్రధాన డిమాండ్. అయితే బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు విమర్శలకు స్పందించిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీటైన సమాధానమిచ్చారు. ఏపీ జలదోపిడీకి సహకరించిందే కేసీఆర్ ప్రభుత్వమన్నారుంటూ వివిధ అంశాలను ప్రస్తావించాలి.. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నపుడే ఏపీ జలదోపిడీకి తెరలేపిందన్న ఉత్తమ్ మండిపాటు కు అనూహ్యంగా కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలుపుతున్నారు.

కేవలం. జగన్ తో కేసీఆర్ కున్న సంబంధాల కారణంగా అప్పట్లో సాగర్ జలాలను ఏపీ ప్రభుత్వ యధేచ్ఛగా తరలించుకుపోయినా అప్టి సర్కారు కళ్ళు మూసుకుందన్నది కాంగ్రెస్ నేతలు చెపుతున్నవిషయం.

ఈ క్మరంలో జగన్ సీఎంగా ఉన్నంతకాలం ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకున్న విధానాలను కూడా రికార్డులతో సహ మంత్రి ఉత్తమ్ వివరించడంతో పాటు జగన్ ప్రభుత్వం రోజు నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ ఏమిచేశారో చెప్పాల ని డిమాండ్ చేశారు. అప్పట్లో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నది హరీష్ రావే నని అప్పటిలోనే ఏపీ ప్రభుత్వం జలదోపిడీపై ఎందుకు నోరిప్పలేదని మండిపడ్డ విషయం గమనార్హం.

నీటివాడకం విషయంలో కేసీఆర్ హయాంలోనే తెలంగాణకు జరగకూడనంత అన్యాయం జరిగిందని ఉత్తమ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలోనే ఏపీప్రభుత్వం జలదోపిడీని అరికట్టేందుకు చర్యలు తీసుకునుంటే ఇప్పుడు సమస్య వచ్చేదికాదన్నారు. ఉత్తమ్ వాదన ఎలాగుందంటే అప్పట్లో కేసీఆర్ తప్పుచేశారు కాబట్టి ఇపుడు తామూ అదే తప్పుచేస్తామని సమర్ధించుకుంటున్నట్లే ఉంది. జలదోపిడీని అరికట్టేందుకు, జలదోపిడీని శాస్త్రీయంగా తేల్చేందుకు సాగర్ ప్రాజెక్టులో టెలిమెట్రీ పరికరాలను కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమర్చలేదో వివరించాలని హరీష్ ను ఉత్తమ్ డిమాండ్ చేశారు. టెలిమెట్రీ పరికరాలను అమర్చకుండా ఏపీ ప్రభుత్వం నీటిదోపిడీకి కేసీఆర్, హరీష్ యధేచ్ఛగా సహకరించి ఇపుడు తమప్రభుత్వంపై బురదచల్లితే ఉపయోగం ఏమిటని ఉత్తమ్ మండిపడ్డారు. కృష్ణాజలాల్లో వాట 299 టీఎంసీలు సరిపోతాయని రాతమూలకంగా కేఆర్ఎంబీకి రాసిచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే కదాని ఉత్తమ్ లాజిక్ లేవనత్తారు.

అయితే ఏపీప్రభుత్వం జలదోపిడీచేస్తోందన్న హరీష్ ఆరోపణలపై చంద్రబాబునాయుడు స్పందించారు. చంద్రబాబు ఏమన్నారంటే సాగర్ జలాల్లో ఏపీకి రావాల్సిన వాటాను మాత్రమే ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. ఏపీకి దక్కాల్సిన నీటివాటాను నూరుశాతం ఉపయోగించుకుంటామని బల్లగుద్దకుండానే చెప్పారు. కృష్ణా, గోదావరి జలాలను ఉపయోగించుకునేందుకు ఏపీకి పూర్తి హక్కులున్నాయన్నారు. ఎలాగంటే పైరెండు నదుల నీటిని ఉపయోగించుకునే రాష్ట్రాల్లో ఏపీనే టైలెండ్ స్టేట్ అని గుర్తుచేశారు. మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ వాడుకోంగా మిగిలిన నీరు మాత్రమే ఏపీలోకి ప్రవేశించి చివరకు సముద్రంలో కలుస్తోందన్న విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. సముద్రంలో వృధాగా కలుస్తున్న నీటిని ఏపీ వాడుకుంటే తప్పేమిటని చంద్రబాబు ఎదురు ప్రశ్నించారు.

కృష్ణా జలాల వాడకం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద హరీష్ రావు, కేసీఆర్ హయాంలో జరిగిన విషయాలపై మంత్రి ఉత్తమ్ ఆరోపణలను గమనిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. అదేమిటంటే అప్పట్లో కేసీఆర్ అయినా ఇప్పుడు రేవంత్ అయినా ఒకే తప్పు చేస్తున్నారని తెలుస్తోంది. కేసీఆర్ హయాంలో జగన్ అడ్వాంటేజ్ తీసుకుంటే, రేవంత్ హయాంలో చంద్రబాబు అవకాశం తీసుకుంటున్నారన్న విషయం పరస్పర ఆరోపణల్లో బయటపడుతోంది. కాకపోతే గమనించాల్సిన విషయం ఏమిటంటే తమహయాంలో తప్పులు జరిగినపుడు పట్టించుకోని హరీష్ రావు అదే తప్పు ఇపుడు జరుగుతుంటే మాత్రం రెచ్చిపోయి రేవంత్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నంచేస్తున్నారు. తాను రేవంత్ ప్రభుత్వాన్ని తప్పుపడితే వెంటనే మంత్రులు తమహయాంలో జరిగిన తప్పులను ఎత్తిచూపుతారని, ప్రస్తావిస్తారన్న కనీసపు సోయి కూడా హరీష్ లో లేకపోవటమే విచిత్రం.

ఇపుడు లేటెస్టుగా మొదలైన వాటర్ వారే కాదు చాలా విషయాల్లో కేసీఆర్ ప్రభుత్వంలో ఏమి జరిగిందో ఇపుడూ అదే జరుగుతోంది. ఉదాహరణలను చూస్తే సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళల్లో భోజనాలు సరిగా లేకపోవటం. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమహాస్టళ్ళల్లో పురుగులు, కలుషిత భోజనాలు పెడుతున్నారని కేటీఆర్, హరీష్ నానా గోలచేశారు. విచిత్రం ఏమిటంటే కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయి. అసలు కేసీఆర్ పదేళ్ళ హయాంలోనే సంక్షేమహాస్టళ్ళ బాగోగులను పట్టించుకునుంటే ఇపుడీ పరిస్థితులు తలెత్తేవి కావన్న ఆరోపణలకు కేటీఆర్, హరీష్ సమాధానాలు చెప్పటంలేదు. లగచర్ల రైతులపై కేసులు పెట్టి జైళ్ళకు పంపటం, సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యానాయక్ చేతులకు బేడీలు వేసి హైదరాబాదు ఆసుపత్రికి తీసుకురావటం పెద్ద ఇష్యూ అయ్యింది. రైతు చేతులకు బేడీలు వేసి తీసుకురావటంపై కేటీఆర్ పెద్దస్థాయిలో గోలచేశారు. కేసీఆర్ హయాంలో ఆందోళనలు చేసిన ఖమ్మం–వరంగల్ రైతుల కాళ్ళకు, చేతులకు ఇనుపగొలుసులు బిగించి జైళ్ళల్లోకి తోసిన విషయం అందరికీ తెలిసిందే.

ఒకటికాదు రెండు కాదు చాల అంశాలు ఇపుడు ఏవైతే జరుగుతున్నాయో గతంలో కేసీఆర్ హయాంలో కూడా అవే జరిగాయి. అయితే ఘటనలు రేవంత్ హయాంలో మాత్రమే జరుగుతున్నాయన్నట్లుగా కేటీఆర్, హరీష్ కలరింగ్ ఇస్తు తమహయాంలో ఏమి జరిగిందన్న విషయాలను మరచిపోయారు. అయితే వీళ్ళు మరచిపోయినా, మరచిపోయినట్లు నటిస్తున్నా రేవంత్, మంత్రులు గుర్తుచేయకుండా ఉండరుకదా ? గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు, అభ్యర్ధుల ఆందోనలు, పోలీసుల లాఠీఛార్జీలు, కొంతమంది అభ్యర్ధుల ఆత్మహత్యలు తమహయాంలో జరగలేదన్నట్లుగా కేటీఆర్, హరీష్ వ్యవహరిస్తుంటే వాటిని రేవంత్, మంత్రులు గుర్తుచేస్తు ఎదురుదాడులు చేస్తున్నారు. ఇపుడు లేటెస్టుగా మొదలై వాటర్ వార్ చివరకు ఎలా ముగుస్తుందో చూడాల్సిందే.

# బిజినెస్

## టీవీఎస్ రోనిన్ - ది అల్టిమేట్ మోడరన్ రెట్రో మోటార్ సైకిల్

బెంగళూరు : ద్విచక్ర మరియు త్రిచక్ర వాహన విభాగంలో ప్రముఖ ప్రపంచ వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ కంపెనీ, సరికొత్త టీవీఎస్ రోనిన్ 2025 ఎడిషన్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది – ఇది ఆధునిక-రెట్రో మోటార్సైకిల్ను నిర్వచించే దాని వర్గం యొక్క బోల్డ్ కొత్త పునరుక్తి. దాని ప్రారంభం నుండి, టీవీఎస్ రోనిన్ రెట్రో సౌందర్యశాస్త్రం యొక్క కాలాతీత ఆకర్షణను అత్యాధునిక సాంకేతికత మరియు సమకాలీన రైడింగ్తో మిళితం చేయడం ద్వారా మోటార్సైక్లింగ్ను పునర్నిర్వచించింది. 2025 టీవీఎస్ రోనిన్ ఇప్పుడు శక్తివంతమైన రంగులు, సొగసైన కొత్త శైలి మరియు మెరుగైన లక్షణాలను పరిచయం చేస్తుంది. స్క్రిప్ట్ అతీతంగా జీవితాన్ని స్వీకరించే స్వేచ్ఛాయుతమైన రైడర్ కోసం రూపొందించబడిన 2025 టీవీఎస్ రోనిన్ రెండు అదనపు అద్భుతమైన రంగులతో ప్రారంభించబడింది: గ్లేసియర్ సిల్వర్ మరియు చార్కోల్ ఎంబర్. ఈ అదనంగా, బైక్ యొక్క మొత్తం దృశ్య ఆకర్షణను పెంచే మరియు దానికి పదునైన, ఆధునిక అంచుని ఇచ్చే తాజా, బోల్డ్ ఎంపికలను కస్టమర్లకు అందించడంలో టివిఎస్ మోటార్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. దాని ఆకర్షణీయమైన కొత్త రంగులతో పాటు, 2025 ఎడిషన్ ఇప్పుడు దాని మిడ్ వేరియంట్లో డ్యూయల్ ఛానల్ ఏబిఎస్ కలిగి ఉంది, దీని ధరఅష్ట 1.59 లక్షల నుండి ప్రారంభమవుతుంది.




## రూ. 3.38 కోట్లతో హ్యుందాయ్ హెూప్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్




న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగం హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్, దాని హ్యుందాయ్ హెూప్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ కింద రూ. 3.38 కోట్ల విలువైన స్కాలర్షిప్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఆగస్టు 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను జాగ్రత్తగా సమీక్షించింది. ఇప్పుడు వెనుకబడిన సామాజిక-ఆర్థిక నేపథ్యాలకు చెందిన 783 మంది ప్రతిభావంతులైన మరియు అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను ప్రదానం చేసింది . ఈ యువ విద్యార్థులలో కేంద్ర మరియు రాష్ట్ర సివిల్ సర్వీసెస్ పరీక్షలు మరియు కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (CLAT) కోసం సిద్ధమవుతున్న 440 మంది అభ్యర్థులు ఉన్నారు, వీరితో పాటు వివిధ ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి ) క్యాంపస్ ల నుండి 100 వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న 343 మంది విద్యార్థులు సమాజం మరియు పర్యావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపే వినూత్న ప్రాజెక్టులపై పనిచేస్తున్నారు. ఈ స్కాలర్ షిప్ లను భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ ట్రస్టీ గోపాలకృష్ణన్ చతపురం శివరామకృష్ణన్, హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ కార్పొరేట్ వ్యవహారాలు – ఫంక్షన్ హెడ్ జియోంగిక్ లీ మరియు హ్యుందాయ్ మోటర్ ఇండియా ఫౌండేషన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ & సోషల్ వర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ సమక్షంలో ప్రదానం చేశారు.

## సామ్సంగ్ గెలాక్సీ ఏ06 5జి విడుదల




గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, గెలాక్సీ ఏ06 5జి ని విడుదల చేసినట్లు ప్రకటించింది, ఇది సరసమైన ధరకు అద్భుతమైన 5జి అనుభవాన్ని అందిస్తుంది. అత్యంత సరసమైన బడ్జెట్లో గెలాక్సీ ఏ సిరీస్ 5Gజి స్మార్ట్ ఫోన్ గా, గెలాక్సీ ఏ06 5జి వినియోగదారులకు దాని విశ్వసనీయ పనితీరు మరియు మన్నికతో గరిష్ట విలువను అందించడానికి రూపొందించబడింది. గెలాక్సీ ఏ06 5జి భారతదేశంలోని అన్ని రిటైల్ అవుట్లెట్ లలో, సామ్ సంగ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లలో, అలాగే ఇతర ఆఫ్లైన్ ఛానెల్లలో, బహుళ స్టోరేజ్ వేరియంట్ లలో అందుబాటులో ఉంటుంది. 64జిబి నిల్వతో 4జిబి రామ్ వేరియంట్ కేవలం రూ. 10499 నుండి ప్రారంభ ధరతో గెలాక్సీ ఏ06 5జి మూడు సొగసైన మరియు ఆకర్షణీయమైన రంగులు- నలుపు, బూడిద మరియు లేత ఆకుపచ్చలో వస్తుంది. ప్రత్యేక ఆవిష్కరణ ఆఫర్గా, కస్టమర్లు కేవలం రూ. 129 వద్ద సామ్సంగ్ కేర్ + ప్యాకేజీతో ఒక సంవత్సరం స్క్రీన్ ప్రొటెక్షన్ ప్లాన్ను పొందవచ్చు, ఇది అదనపు రక్షణ మరియు మనశ్శాంతిని అందిస్తుంది.

## మెట్ లైఫ్ హ్యాక్ 4 జాబ్ 2025




హైదరాబాద్- ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సేవల కంపెనీలలో ఒకటైనమెట్ లైఫ్ మెట్ లైఫ్ హ్యాక్ 4 జాబ్ 2025ను ప్రకటించింది. ఈ ఇన్-పర్సన్ హ్యాకథాన్ పాల్గొనేవారికి వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు మెట్ లైఫ్తో ప్రతిఫలదాయకమైన కెరీర్ను పొందేందుకు ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమం మార్చి 22 మరియు 23, 2025 తేదీలలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుంది. మెట్ లైఫ్ హ్యాక్ 4 జాబ్ 2025 హైదరాబాద్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.

హ్యాకథాన్ సమయంలో ఆవిష్కరించబడిన సమస్య ప్రకటనలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి పాల్గొనేవారు బృందాలలో సహకరిస్తారు. మార్చి 23న విజేతలను ప్రకటిస్తారు మరియు షార్ట్లిస్ట్ చేయబడిన అభ్యర్థులను అదే రోజున ఆన్-సైట్ ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తారు, ఇది మెట్ లైఫ్ గ్లోబల్ టెక్నాలజీ బృందంలో చేరడానికి ప్రత్యక్ష మార్గాన్ని అందిస్తుంది.

మెట్ లైఫ్ గ్లోబల్ ఆపరేషన్స్ సర్వీస్ సెంటర్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశంలో డిజిటల్ ఆవిష్కరణలకు కట్టుబడి మెట్ లైఫ్ అగ్రశ్రేణి ప్రతిభావంతులు తమ కెరీర్లలో వృద్ధి చెందడానికి మరియు బీమాను తిరిగి ఊహించుకోవడం ద్వారా మరియు మా వ్యాపారం మరియు మా కస్టమర్లకు సమకాలీన పరిష్కారాలను అందించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని చూపే అవకాశాన్ని అందిస్తోంది" అని అన్నారు.

## క్రికెటర్ ధోని జుట్టు రహస్యం గార్నియర్ బ్లాక్



శక్తివంతమైన జంట ఎం.ఎస్. ధోని మరియు సాక్షి కలిసినప్పుడు, ఏదో ప్రత్యేకమైన మాయ జరుగుతుందనే విషయం స్పష్టమే. ఈసారి, అది నేచురల్గా స్టైలిష్ గా కనిపించేందుకు గార్నియర్ బ్లాక్ నేచురల్స్ సహకారంతో! తాజా టీజర్లో, వీరిద్దరి మధ్య సరదా సంభాషణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాక్షి, ధోనిని తన నిరంతర స్పష్టమైన ఇంటర్వ్యూల గురించి ఆటపట్టిస్తూ, ఒకరు ఇటీవల ధోనిని 43 సంవత్సరాల వయసులో కూడా 30లలో ఉన్నట్టుగా ఎలా కనిపిస్తాడని అడిగారని చెబుతుంది. ధోని సమాధానం? "హెయిర్ కలర్ మరియు బియర్డ్ కలర్".

కానీ ఆగండిసాక్షి వెంటనే చెప్తుంది, "నిజానికి నీ జుట్టు నేనే కలర్ పెడతాను!" అని. క్రెడిట్ పోయేలా తాను ఉండదనుకుంది! అప్పుడు ఆమె ధోనిని ప్రశ్నిస్తుంది, "నీ జుట్టుకు ఏ రంగు వాడుతావు?". ధోని తన ప్రత్యేకమైన చిరునవ్వుతో, తనదైన శైలిలో, "నా అన్ని సీక్రెట్స్ ఇప్పుడే చెప్పలేను!" అని సమాధానమిచ్చాడు.

ఇదిగో, ఇదే ధోనివర్స్ మరియు దాని విశ్వసనీయ రహస్యాలు, కొద్ది మందికే తెలిసిన సీక్రెట్! క్రికెట్ మైదానంలో ధోని ఎలా తన డిసిషన్లతో గెలుస్తాడో మనందరికీ తెలుసు! కానీ తన జుట్టు విషయంలో కూడా ధోని అదిరిపోయే స్ట్రాటజీ పెట్టుకున్నాడు.

## మార్చి5 నుండి వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్




క్లైమేట్ యాక్షన్ను వేగవంతం చేయడానికి, భాగస్వామ్యాలను ముందుకు తీసుకెళ్లడానికి, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడానికి, స్థితిస్థాపకమైన మరియు సుస్థిర భవిష్యత్తు కోసం పరిష్కారాలను అందించడానికి 'టెరి'కీలక సమ్మిట్ గ్లోబల్ నాయకులను ఏకం చేస్తోంది. న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17, 2025: వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్ 24వ ఎడిషన్ 2025 మార్చి 5 నుండి 7 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్ ద్వారా ఏటా నిర్వహించబడే డబ్ల్యూఎస్డిఎస్ సుస్థిర అభివృద్ధి, క్లైమేట్ పరిష్కారాలనుముందుకు తీసుకెళ్లడానికి రూపు దిద్దుకున్నముఖ్యమైన అంతర్జాతీయ కార్యక్రమం. గ్లోబల్ సౌత్లో సుస్థిర అభివృద్ధి, పర్యావరణంపై స్వతంత్రంగా నిర్వహించబడుతున్న ఏకైక గ్లోబల్ సమ్మిట్ ఇది. ఈ సమ్మిట్లో 24 కి పైగా థీమాటిక్ ట్రాక్లు కూడా ఉంటాయి.

డబ్ల్యూ ఎస్ డి ఎస్ 2025 ప్రపంచ నాయకులు, విధాన నిర్ణేతలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, యువ నాయకులను ఒకచోట చేర్చి ఎస్డీజీలను వేగవంతం చేయడానికి అవసరమైన సందేశాలను చర్చిస్తుంది. టెరి డైరెక్టర్ జనరల్ డాక్టర్ విభా ధావన్ మాట్లాడుతూ, "భాగస్వామ్యాలు అనేవి పరివర్తనదా యక క్లైమేట్ యాక్షన్కు మూలస్తంభాల లాంటివి. డబ్ల్యూఎస్డిఎస్ 2025 లో, సరిహద్దులను అధిగమించే సమష్టి ప్రయత్నాలను ప్రేరేపించడం, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం,సుస్థిర భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మక పరిష్కారాలను నడిపించడం మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. డబ్ల్యూఎస్డిఎస్ 2025 ఈ పొత్తులను ఏర్పరచుకోవ డానికి, ప్రభావవంతమైన మార్పును నడిపించడా నికి ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడు తుంది" అని అన్నారు.

## ఎంఎస్ఎంఈలకు జపాన్ వోక్సెన్ వర్శిటీ సహకారం



హైదరాబాద్: ఇండోబాక్స్ మరియు నా రా జపాన్ హబ్తో కొనసాగుతున్న సహకారంలో భాగంగా వోక్సెన్ విశ్వవిద్యాలయం ఇటీవల జపాన్ ఎం ఎస్ ఎం ఈ ల ప్రతినిధి బృందానికి ఆతిథ్యం ఇచ్చింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశం మరియు జపాన్ మధ్య విద్యా మరియు పరిశ్రమ సంబంధాలను పెంచుకోవడం, విద్యా, పరిశోధన మరియు పరిశ్రమ నిశ్చితార్థాలలో సహకారాలకు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో పొత్తులను అన్వేషించడానికి ఆసక్తి ఉన్న జపాన్నిజే అసోసియేషన్ నుండి 10 మంది ప్రముఖ ఎస్ఎంఈల పరిశ్రమ నాయకులు సందర్శించే ప్రతినిధి బృందంలో ఉన్నారు. ప్రతినిధి బృందం పర్యటనలో వోక్సెన్ విశ్వవిద్యాలయం యొక్క ఏఐ పరిశోధన కేంద్రంతో భాగస్వామ్యాలు మరియు జపాన్లో భారతీయ విద్యార్థులు పరిశ్రమకు గుర్తింపు పొందేందుకు సంభావ్య మార్గాల గురించి చర్చలు జరిగాయి. అధ్యక్షులు, CEOలు మరియు డైరెక్టర్లతో కూడిన జపాన్ ప్రతినిధి బృందం మధ్య ఆకర్షణీయమైన సంభాషణలు జరిగాయి.

"జపాన్ ప్రతినిధి బృందం యొక్క ఈ సందర్శన పరిశోధన కార్యక్రమాలు మరియు సరిహద్దు పరిశ్రమ భాగస్వామ్యాలకు ద్వారాలు తెరిచింది. నేను 30 సంవత్సరాల క్రితం జపాన్లో సహకార మొబైల్ రోబోటిక్స్తో ప్రారంభించాను, నేడు మనం భారతదేశంలో బ్లాక్చెయిన్, మెషిన్ లెర్నింగ్ మరియు జనరేటివ్ ఏఐతో వేగంగా ముందుకు వెళ్తున్నాము, కాబట్టి మా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ విలువైన జ్ఞానాన్ని మా జపనీస్ సహచరులతో పంచుకోవడానికి మరియు అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్న సరసమైన ప్రపంచ స్థాయి వనరులు."– వోక్సెన్ విశ్వవిద్యాలయంలోని డీన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డాక్టర్ పెఫ్లూయిస్ ఎస్టెవా డి లా రోసా అన్నారు.

## స్కోడా ఆటో ఇండియా 'బ్రాండ్ సూపర్ స్టార్'గా రణ్వీర్ సింగ్



ముంబై - తన మొట్టమొదటి సబ్-4-మీటర్ ఎస్యువి, కైలాక్ను ప్రవేశపెట్టిన వెంటనే, స్కోడా ఆటో ఇండియా మరో మైలురాయిని సాధించింది – పవర్ హౌస్ రణ్వీర్ సింగ్ను తన మొట్టమొదటి 'బ్రాండ్ సూపర్ స్టార్'గా ప్రకటించింది. ఈ సంఘం స్కోడా ఆటో ఇండియా అభిమానులు మరియు కస్టమర్ల కోసం రణవీర్ సింగ్ నేతృత్వంలో సంతకం, స్కోడా శైలి, ప్రజల-ఆధారిత ప్రచారాలతో గుర్తించబడింది.

స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ, "కైలాక్ ప్రీమియర్ అయినప్పుడు, 'పిక్చర్ అభి బాకీ హై' అని నేను హామీ ఇచ్చాను. భారతదేశంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రపంచ స్థాయి ఉత్పత్తులను ప్రారంభించడం కంటే ఇక్కడ కొత్త యుగంలోకి అడుగుపెట్టడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. మొదటిసారిగా, స్కోడా ఆటో ఇండియా కోసం రణ్ వీర్ సింగ్ను మొట్టమొదటి 'బ్రాండ్ సూపర్స్టార్'గా ప్రకటించడానికి నేను గర్వపడుతున్నాను. ప్రతిభ మరియు శక్తి యొక్క శక్తి కేంద్రంగా, తెరపై మరియు వెలుపల, రణ్వీర్ వ్యక్తిత్వం మా అభిరుచి మరియు నైతికతను బలంగా ప్రతిబింబిస్తుందన్నారు.

స్కోడా ఆటో ఇండియాకు మొట్టమొదటి బ్రాండ్ సూపర్స్టార్ అయిన రణ్ వీర్ సింగ్ మాట్లాడుతూ "స్కోడా ఆటో ఇండియా మొట్టమొదటి బ్రాండ్ సూపర్ స్టార్ గా ఉండటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సహకారం శ్రేష్ఠతకు ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది మరియు భారతదేశంలో స్కోడా ఆటో వృద్ధికి తోడ్పడటానికి నేను ఎదురు చూస్తున్నాను. స్కోడా ఆటో వైవిధ్యమైన మరియు ఉత్తేజకరమైన ఉత్పత్తి పోర్ట్ఫోలియోను కలిగి ఉంది, ఇది ఆటోమోటివ్ ఔత్సాహికులకు మరియు భారతదేశంలో పెరుగుతున్న మార్కెట్ లో విస్తృత కస్టమర్ బేస్ ను అందిస్తుంది. బలమైన వారసత్వం మరియు ఐకానిక్ ఉత్పత్తుల శ్రేణితో, బ్రాండ్ ఆటోమోటివ్ పరిశ్రమలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉంది. " అన్నారు.

## మోటో మోరిని సీయెమ్ జో 650 రేంజ్

హైదరాబాద్ : ( భారతదేశంలో మోటో మోరిని సీయెమ్ జో 650 ధరలను ఆదిశ్వర్ ఆటో రైడ్ ఇండియా గణనీయంగా తగ్గించింది. దీనివల్ల ఇప్పుడు ప్రీమియం ఇటాలియన్ మోటార్ సైకిళ్లు బైక్ ప్రియులకు మరింత అందుబాటులోకి వచ్చాయి. ఈ వ్యూహాత్మక తగ్గింపు ద్వారా మోటో వాల్ట్ మరియు మోటో మోరిని అమ్మకాలు 2025లో మరింత ఊపందుకుంటాయని ఆదీశ్వర్ ఆటో బావిస్తోంది. అంతేకాకుండా ఈ తగ్గింపు అనేది భారత మార్కెట్లో బ్రాండ్ యొక్క పరిధిని మరియు ఆకర్షణను విస్తరించడానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

మోటో మోరిని సీయెమ్ జో 650 రెట్రో స్ట్రీట్ : రూ4,99,000 (రూ2,00,000 తగ్గింపు )

మోటో మోరిని సీయెమ్ జో 650 స్క్రాంబ్లర్ : రూ 5,20,000 (రూ1,90,000 తగ్గింపు )

ఈ సందర్భంగా ఏఏఆర్ఐ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ జబఖ్ మాట్లాడుతూ.... "మోటో మోరినికి గొప్ప ఇటాలియన్ వారసత్వం ఉంది. ఈ అసాధారణ మోటార్ సైకిళ్లను భారతీయ రైడర్లకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ధర సవరణ శైలి, పనితీరు మరియు విలువ యొక్క అజేయమైన కలయికను అందించే ప్రీమియం ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది" అని అన్నారు.



## ముత్తూట్ ఫైనాన్స్ సన్హేరీ సోచ్ సీజన్-3 ప్రారంభః

రెండు అత్యంత విజయవంతమైన సీజన్ల తర్వాత, భారతదేశపు అతిపెద్ద గోల్డ్ లోన్ NBFC అయిన ముత్తూట్ ఫైనాన్స్, గోల్డ్ లోన్ ల గురించిన అపోహలను ఛేదించి లక్షలాది మందికి స్ఫూర్తిని కలిగించే శక్తివంతమైన ఉద్యమం అయిన సన్హేరీ సోచ్ సీజన్-3తో తిరిగి వచ్చింది. లెజెండరీ మాధురీ దీక్షిత్ వ్యాఖ్యాతగా, ఈ సీజన్ ముత్తూట్ ఫైనాన్స్ కస్టమర్ల అసాధారణ నిజ జీవిత విజయగాథలను చెబుతుంది, వారు తమ బంగారాన్ని అవకాశం మరియు ఆర్థిక స్వాతంత్ర్యం యొక్క ఇంజిన్గా మార్చారు.

ఫిబ్రవరి 24, 2025 నుండి రేడియో సిటీ 91.1 ఎఫ్ఎం మరియు మిర్చి i 98.3 FMలలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతోంది, ఈ ప్రచారం నిజ జీవిత కస్టమర్ టెస్టిమోనియల్ లకు స్ఫూర్తినిస్తుంది, బంగారు రుణాలు కేవలం రుణాలు తీసుకోవడమే కాదు, గౌరవంగా మరియు గర్వంతో కలలను శక్తివంతం చేయడం అనే సందేశాన్ని బలపరుస్తాయి.

ప్రచారాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లడం ద్వారా, సన్హేరీ సోచ్ సీజన్ 3 64 రేడియో స్టేషన్లలో ప్రచారం చేయబడుతుంది, 100 కంటే ఎక్కువ మంది అగ్రశ్రేణి ఆర్జెల ద్వారా విస్తరించబడుతుంది. దాని ప్రాంతీయ పరిధిని విస్తరించడానికి, ప్రచారంలో హిందీ, గుజరాతీ, మరాఠీ మరియు బెంగాలీలలో ఎంపిక చేసిన కథలను వివరించే ఆర్జె రౌనాక్, శ్రీ సుదేశ్ భోసాలే, శ్రీ మనోజ్ జోషి మరియు జిషు సేన్గుప్తా వంటి ప్రభావవంతమైన స్వరాలు ఉంటాయి. వితాలను మార్చుకుంటారు.




## వ్యవసాయ మంత్రిని కలిసిన జాతీయ పురుగు మందుల సంఘం ప్రతినిధులు

హైదరాబాద్: అగ్రి ఇన్పుట్ పరిశ్రమలో ఎదురవుతున్న సవాళ్లపై చర్చించేందుకు జాతీయ పురుగు మందుల సంఘాల ప్రతినిధులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. డాక్టర్ ఆర్జీ అగర్వాల్ (ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్), రమేశ్ కైలాసం (కోర్టేవా), బీ శ్రీనివాస్ (బేయర్), దుగేశ్ చంద్ర (క్రాప్లైఫ్ ఇండియా),కళ్యాణ్ గోస్వామి (ఏసీఎఫ్ఐ) నేతృత్వంలోని ప్రతినిధులు వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పరిశ్రమ, ప్రభుత్వ సహకారాన్ని బలపరిచే విధంగా చర్చలు జరిగాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్లైన్ ప్రిన్సిపల్ సర్టిఫికేట్ ఎండోర్స్మెంట్ వ్యవస్థ, వ్యవసాయ ఉత్పత్తుల నమూనాల కోడింగ్ విధానం వంటి విధానాలను ఈ బృందం ప్రశంసించింది. ఈ చర్యలు పారదర్శకతను పెంచి, నాణ్యమైన ఉత్పత్తులు రైతులకు అందేలా చేస్తున్నాయని పేర్కొన్నారు. నకిలీ పురుగు మందులను అరికట్టేందుకు రైతులకు అవగాహన కల్పించే వీడియో సలహాలు, ప్రాంతీయ భాషల్లో కాలర్ట్యూన్లు వంటి కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఈ ఆలోచనలు రైతులను చైతన్యవంతులుగా మార్చడానికి కీలకమని మంత్రి అభిప్రాయ పడ్డారు. ఈ ప్రతినిధి బృందం పురుగు మందుల నమూనాల సేకరణలో అసమతుల్యతను హైలైట్ చేసింది. మొత్తం నమూనాల్లో 50 శాతం కేవలం 8 కంపెనీల నుంచే తీసుకోగా, మరో 48 కంపెనీల నుంచి గత ఐదేళ్లలో కేవలం ఒక్క నమూనా మాత్రమే పరీక్షించబడిందని వెల్లడిం చారు. ఈ అసమతుల్యతను మంత్రి గుర్తించారు. వ్యవసాయ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బీ గోపీ తదితర అధికారులకు, నమూనాల సేకరణలో శాస్త్రీయత, సముచిత విధానం పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.



పరిశ్రమ ప్రతినిధులు 'మిస్ బ్రాండింగ్' (తప్పుదోవ పట్టించే లేబుళ్లతో ఉత్పత్తులు), నకిలీ పురుగు మందులను స్పష్టంగా వేరు చేసి.. 1968 కీటకనాశన చట్టం ప్రకారం నిర్వచనాలను సమగ్రంగా అమలు చేయాలనే అంశాన్ని ప్రభుత్వానికి సూచించారు. నియంత్రణా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సంయుక్త శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. దీనికి మంత్రి మద్దతు లభించింది.

రైతులను నకిలీ పురుగు మందుల ముప్పు నుంచి రక్షించేందుకు బహు భాషా వీడియో సలహాలు, కాలర్ ట్యూన్లు, ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతినిధులు సూచించారు. ఈ ఆలోచనపై మంత్రి అంగీకారం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో అమలవుతున్న జిల్లా స్థాయి వ్యవసాయ విస్తరణ నమూనాను తెలంగాణలో కూడా అనుసరించేం దుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ చర్చల ద్వారా జాతీయ స్థాయి పురుగు మందుల సంఘాలు (ఏసీఎఫ్ఐ, సీఎల్ఐ), వాటి సభ్య కంపెనీలు రైతు సంక్షేమం, నాణ్యత హామీ, నియంత్రణ పరిపాల నకు తమ కట్టుబాటును మరింత బలపరిచాయి.

## కోటూరియర్ గౌరవ్ గుప్తాతో విజిట్ దుబాయ్ భాగస్వామ్యం



ముంబై: భారతదేశం మరియు దుబాయ్ మధ్య లోతైన సాంస్కృతిక సంబంధాలను వేడుక జరుపుకునే ప్రత్యేకమైన క్యాప్సూల్ కలెక్షన్ ను ఆవిష్కరించడానికి ప్రఖ్యాత భారతీయ కోటూరియర్ గౌరవ్ గుప్తాతో విజిట్ దుబాయ్ భాగస్వామ్యం చేసుకుంది. ముంబైలోని కాలా ఘోడాలోని గౌరవ్ గుప్తా ఫ్లాగ్షిప్ స్టోర్లో ఈ సొగసైన కలెక్షన్ విడుదల చేశారు. క్యాప్సూల్ కలెక్షన్ దుబాయ్ యొక్క గొప్ప సాంస్కృతిక వస్త్రాలు, నిర్మాణ వైభవం, ఆధునిక డిజైన్ నుండి ప్రేరణ పొంది సంప్రదాయం మరియు ఆవిష్కరణలను విలీనం చేస్తుంది. భారతీయ డిజైనర్లు, ఫ్యాషన్ ప్రేమికులకు దుబాయ్ చాలా కాలంగా అమిత ప్రాధాన్యత కలిగిన నగరం గా వెలుగొందుతుంది. గ్లోబల్ ఫ్యాషన్ పటంలో నగరం తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నందున, ఈ భాగస్వామ్యం ప్రతిభను పెంపొందించడానికి, సరిహద్దు సహకారాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. గౌరవ్ గుప్తా మాట్లాడుతూ "ఈ క్యాప్సూల్ కలెక్షన్, దుబాయ్ క్క వైవిధ్యత కు ప్రతీక. అసాధ్యమైనది వాస్తవికతగా మారే ప్రదేశం, దుబాయ్. ఈ క్యాప్సూల్ కలెక్షన్ దానిని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

## హౌస్ర్లో సిబిఓగా సౌరభ్ శ్రీవాస్తవ



హైదరాబాద్- ప్రముఖ లగ్జరీ కో-లివింగ్ బ్రాండ్ అయిన హౌస్ర్, సౌరభ్ శ్రీవాస్తవను చీఫ్ బిజినెస్ ఆఫీసర్గా చేరుతున్నట్లు ప్రకటించింది. గతంలో హౌస్ర్తో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ & సిఎంగా పనిచేసిన సౌరభ్, ఇప్పుడు తన కొత్త సిబిఓ పాత్రలో, బ్రాండ్ యొక్క వ్యాపార కార్యకలాపాలు, మార్కెటింగ్, వ్యూహాత్మక కార్యక్రమాలు మరియు విస్తరణ ప్రయత్నాలను చూసుకోవడానికి బాధ్యత వహి స్తారు. తన నియామకం గురించి, సౌరభ్ మాట్లాడుతూ, "హౌసర్కు తిరిగి రావడం నాలో అపారమైన ఉత్సాహాన్ని మరియు ఉద్దేశ్యాన్ని నింపుతుంది. ఇంత తక్కువ సమయంలో కంపెనీ సాధించిన అద్భుతమైన వృద్ధి, దాని శ్రేష్ఠత, వినూత్న ఉత్పత్తులు మరియు మా నివాసితులు మాపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు, నా దృష్టి రెండు రెట్లు: హౌసర్ పర్యావరణ వ్యవస్థతో మా వినియోగదారుల సంబంధాన్ని మరింతగా పెంచడం ద్వారా వారి విలువను పెంచడం మరియు డేటా ఆధారిత అంతర్దృష్టులు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు మరియు కార్యాచరణ సినర్జీలను ఉపయోగించడం ద్వారా స్కేలబుల్ లాభదాయకతను పెంచడం." నావిధి అన్నారు.

## గోల్డ్ ఈటీఎఫ్ను ఆవిష్కరించిన 360 వన్ అసెట్

ముంబై: 360 వన్ గోల్డ్ ఈటీఎఫ్ను ఆవిష్కరించినట్లు 360 వన్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్) ప్రకటించిం ది. ఇది దేశీయంగా బంగారం ధరలను ప్రతిఫలించేలా లేదా ట్రాక్ చేసే విధంగా రూపొందించిన ఓపెన్ ఎండెడ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్). లిక్విడిటీ, పారదర్శకత, తక్కువ వ్యయాలతో బంగారంలో సౌకర్యవంతంగా, సమర్థవంతంగా పెట్టుబడులు పెట్టడంలో ఇన్వెస్టర్లకు ఈ ప్యాసివ్ ఫండ్ సహాయకరంగా ఉంటుంది. ఈ న్యూఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్వో) 2025 ఫిబ్రవరి 20 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉంటుంది. కనీస దరఖాస్తు మొత్తం రూ. 500గా ( ఆ తర్వాత నుంచి రూ. 1 గుణిజాల్లో) ఉంటుంది. ఎన్ఎఫ్వో యూనిట్ ధర రూ. 10గా ఉంటుంది. దేశీయంగా బంగారం ధర కదలికలకు అనుగుణంగా ఉండేలా, 360 వన్ గోల్డ్ ఈటీఎఫ్ తన అసెట్స్ని 95 శాతం భాగాన్ని పసిడి లేదా పసిడి సంబంధ సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. లిక్విడిటీ మరియు నిర్వహణ అవసరాల కోసం మిగతా 5 శాతాన్ని డెట్ లేదా మనీ మార్కెట్ సాధనాలకు కేటాయించవచ్చు.

## హెచ్డిఎఫ్సికి లైఫ్ ఐసిఏఐ అవార్డు




ముంబై: భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్, 2023-24 ఆర్థిక నివేదికలో అత్యుత్తమ సేవలం దించే ఐసిఏఐ అవార్డు లలో కేటగిరీ-3-జీవిత బీమాలో సిల్వర్ షీల్డ్ను అందుకున్నట్లు ప్రకటించడానికి గర్వంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును న్యూఢిల్లీలో జరిగిన ఐసిఏఐ అవార్డుల ప్రదానోత్స వంలో కేంద్ర చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) మరియు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ హెచ్డిఎఫ్సి లైఫ్కు ప్రదానం చేశారు. హెచ్డిఎఫ్సి లైఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సిఈఓ నీరాజ్ షా – మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి లైఫ్లో మనందరికీ ఇది గర్వకారణ మైన క్షణం. ఈ అవార్డు మా పారదర్శకత మరియు సుపరిపాలన విలువలను బలోపేతం చేస్తుంది. హెచ్డిఎఫ్సి లైఫ్లో ,మేము మా కస్టమర్ల ఆర్థిక భద్రత కు మాత్రమే కాకుండా స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతు లకు కూడా కట్టుబడి ఉన్నాము. మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందిస్తూ మరియు మరింత స్థితిస్థాపక భవిష్యత్తుకు దోహదపడుతూ, మా పాలనా చట్రాన్ని బలోపేతం చేస్తూనే ఉన్నాము. అని అన్నారు.

## ప్రతి కప్కి తెలంగాణ స్ఫూర్తి అటా టీ జెమిని




టాటా టీ జెమినీ, తెలంగాణకు అత్యంత ఇష్టమైన టీ బ్రాండ్, ప్రతి ఇంటికి బలమైన, సువాసనగల చాయ్ సారాంశాన్ని తెస్తుంది. వారసత్వంతో నిండిన మరియు ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఐకానిక్ టీ బ్రాండ్ దాని బోల్డ్ రుచి, గొప్ప రంగు మరియు ఉత్తేజపరిచే సువాసనకు ప్రసిద్ధి చెందింది-ఇది ప్రతి టీ ప్రేమికుడికి సరైన తోడుగా చేస్తుంది. అత్యుత్తమ తేయాకు తోటల నుండి మూలం, టాటా టీ జెమిని అనేది రోజంతా తమ టీ క్షణాలను ఎంతో ఆదరించే తెలుగు వినియోగదారుల యొక్క విభిన్న ప్రాధాన్యతలను అందజేసే జాగ్రత్తగా క్యూరేటెడ్ మిశ్రమం. రోజును ప్రారంభించడానికి ఉదయాన్నే కప్ అయినా, మధ్యలో రిఫ్రెష్ బ్రేక్ అయినా లేదా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సాయంత్రం సమావేశమైనా, టాటా టీ జెమినీ ప్రతి సిప్లో స్థిరమైన, అధిక-నాణ్యత అనుభవాన్ని అందిస్తుంది. తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాలలో పాతుకుపోయిన టాటా టీ జెమిని కేవలం పానీయం కంటే ఎక్కువ-అది ఒక ప్రతిష్టాత్మకమైన ఆచారం, అర్థవంతమైన సంభాషణల ద్వారా ప్రజలను ఒకచోట చేర్చింది. దాని గొప్ప రుచి, సమతుల్య రుచి ప్రొఫైల్ మరియు సంతకం సుగంధం తెలుగు గృహాలలో దీనిని ప్రధానమైనవిగా చేస్తాయి, ప్రతి కప్పు ప్రామాణికత మరియు శ్రేష్ఠతతో కూడినదని నిర్ధారిస్తుంది.

# మోడీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా శక్తికాంత దాస్

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (Narendra Modi) ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్ గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఉర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామాచేయడంతో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్హామ్ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్ లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్గా ఆయన పదవీకాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్ల పదవీకాలాన్ని పొడిగించారు.



# 23 నుండి 25 వరకు ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

● మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్న మోడీ ● ఎంపీ, చత్తర్పూర్లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు శంకుస్థాపన ● భోపాల్, MPలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025 కు శ్రీకారం ● భాగల్పూర్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం ● పిఎం కిసాన్ 19వ విడతను విడుదల చేయనున్న ప్రధాన మంత్రి ● అస్సాంలోని గౌహతిలో జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరు అవకాశం



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫిబ్రవరి 23 నుండి 25 వరకు మధ్యప్రదేశ్, బీహార్ మరియు అస్సాంలలో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 23న ఆయన మధ్యప్రదేశ్లోని ఛతర్పూర్ జిల్లాలో పర్యటించి మధ్యాహ్నం 2 గంటలకు బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ కు శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటలకు, భోపాల్లో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు. ఆ తర్వాత, అతను బీహార్ లోని భాగల్ పూర్ కు వెళ్లి మధ్యాహ్నం 2:15 గంటలకు, పీఎం కిసాన్ పథకం యొక్క 19వ విడతను విడుదల చేస్తారు మరియు బీహార్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, దేశానికి అంకితం చేస్తారు. ఇంకా అతను గౌహతికి వెళతారు మరియు సాయంత్రం 6 గంటలకు, అతను జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025 కార్యక్రమానికి హాజరవుతారు. ఫిబ్రవరి 25న ఉదయం 10:45 గంటలకు గౌహతిలో అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025ను ప్రధాని ప్రారంభిస్తారు.

మధ్యప్రదేశ్లో ఛతర్ పూర్ జిల్లా, గర్హా గ్రామంలో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందజేస్తూ, రూ. 200 కోట్లకు పైగా విలువైన క్యాన్సర్ ఆసుపత్రిలో నిరుపేద క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందించడంతోపాటు అత్యాధునిక యంత్రాలతో పాటు నిపుణులైన వైద్యులు కూడా ఉంటారు. భోపాల్లో రెండు రోజుల గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2025ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. మధ్యప్రదేశ్ను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ హబ్గా స్థాపించడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తూ, GIS డిపార్ట్మెంటల్ సమ్మిట్లను కలిగి ఉంటుందిఫార్మా మరియు వైద్య పరికరాలు, రవాణా మరియు లాజిస్టిక్స్, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం మరియు MSMEలపై ప్రత్యేక సెషన్లు. గ్లోబల్ సౌత్ కంట్రీస్ కాన్ఫరెన్స్, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ సెషన్ వంటి అంతర్జాతీయ సెషన్లు మరియు కీలక భాగస్వామ్య దేశాల కోసం ప్రత్యేక సెషన్లు కూడా ఇందులో ఉంటాయి. 60కి పైగా దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ అంతర్జాతీయ సంస్థల అధికారులు, భారతదేశానికి చెందిన 300 మందికి పైగా ప్రముఖ పరిశ్రమాధిపతులు మరియు విధాన రూపకర్తలు సమ్మిట్ లో పాల్గొంటారు.

బీహార్లో రైతు సంక్షేమం కోసం ప్రధాని కట్టుబడి ఉన్నారు. దీనికి అనుగుణంగా భాగల్పూర్లో ఆయన పలు కీలక కార్యక్రమాలు చేపట్టనున్నారు. భాగల్ పూర్ లో పీఎం కిసాన్ 19వ విడతను ఆయన విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతులు నేరుగా రూ.21,500 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను పొందనున్నారు. రైతులు తమ ఉత్పత్తులకు మెరుగైన వేతనం పొందేలా చూడటంపై ప్రధాన మంత్రి గణనీయమైన దృష్టి సారించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 2020 ఫిబ్రవరి 29న, అతను 10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (FPO) ఏర్పాటు మరియు ప్రమోషన్ కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ను ప్రారంభించాడు, ఇది రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సమిష్టిగా మార్కెట్ చేయడానికి మరియు ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఐదేళ్లలో, రైతుల పట్ల ప్రధానమంత్రి యొక్క ఈ నిబద్ధత నెరవేరింది, ఈ కార్యక్రమం సందర్భంగా దేశంలో 10,000వ ఎఫ్ పి ఓ ఏర్పాటు యొక్క మైలురాయిని ఆయన గుర్తు చేశారు రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద నిర్మించిన మోతీహారిలో దేశీయ జాతుల కోసం ఎక్సలెన్స్ సెంటర్ను ప్రధాని ప్రారంభిస్తారు. అత్యాధునిక ఐవిఎఫ్ సాంకేతికతను పరిచయం చేయడం, మరింత ప్రచారం కోసం దేశీయ జాతుల శ్రేష్ఠమైన జంతువులను ఉత్పత్తి చేయడం మరియు ఆధునిక పునరుత్పత్తి సాంకేతికతలలో రైతులు మరియు నిపుణులకు శిక్షణ ఇవ్వడం దీని ప్రధాన లక్ష్యాలు. 3 లక్షల మంది పాల ఉత్పత్తిదారులకు వ్యవస్థీకృత మార్కెట్లను సృష్టించే లక్ష్యంతో బరౌనిలో పాల ఉత్పత్తి ప్లాంట్ ను కూడా ఆయన ప్రారంభిస్తారు.కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను పెంపొందించాలనే తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధాన మంత్రి రూ. 526 కోట్ల విలువైన వారిసలిగంజ్ – నవాడా – తిలయా రైలు సెక్షన్ను మరియు ఇస్మాయిల్పూర్ – రఫీగంజ్ రోడ్ ఓవర్ బ్రిడ్జిని రెట్టింపు చేయడాన్ని కూడా జాతికి అంకితం చేస్తారు.

అస్సాంలో అస్సాం టీ ట్రైబ్ మరియు అస్సాంలోని ఆదివాసీ కమ్యూనిటీలకు చెందిన జుమోయిర్ డ్యాన్స్లో 8,000 మంది ప్రదర్శకులు పాల్గొనే అద్భుతమైన సాంస్కృతిక కోలాహలం అయిన జుమోయిర్ బినందిని (మెగా జుమోయిర్) 2025లో ప్రధాన మంత్రి పాల్గొంటారు. మెలాంజ్. మెగా జుమోయిర్ ఈవెంట్ టీ పరిశ్రమ యొక్క 200 సంవత్సరాలకు మరియు అస్సాంలో 200 సంవత్సరాల పారిశ్రామికీకరణకు ప్రతీక. ఫిబ్రవరి 25 నుండి 26 వరకు నిర్వహించే అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్మెంట్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025ను కూడా PM గౌహతిలో ప్రారంభిస్తారు. ఇది ప్రారంభ సెషన్, ఏడు మంత్రివర్గ సమావేశాలు మరియు 14 నేపథ్య సెషన్లను కలిగి ఉంటుంది. 240 మంది ఎగ్జిబిటర్లను కలిగి ఉన్న పారిశ్రామిక పరిణామం, ప్రపంచ వాణిజ్య భాగస్వామ్యాలు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు మరియు శక్తివంతమైన రంగంపై దృష్టి సారించి, రాష్ట్ర ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వివరించే సమగ్ర ప్రదర్శన కూడా ఇందులో ఉంటుంది. వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు మరియు పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్లు మరియు విద్యార్థులు సమ్మిట్లో పాల్గొంటారు.

# ఈ మ్యాచ్ మాదే.. దేశమూ మాదే

## ట్రంప్నకు ట్రూడో చురకలు



కెనడా: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి పొరుగుదేశం కెనడాతో కయ్యానికి కాలుదువ్వుతున్న సంగతి తెలిసిందే. ఆ దేశంపై సుంకాలతో విరుచుకుపడటంతో పాటు కెనడాను 51వ అమెరికా రాష్ట్రంగా అభివర్ణిస్తూ వివాదానికి తెర లేపారు. ఈ పరిణామాల వేళ తాజాగా రెండు దేశాల మధ్య ఓ మ్యాచ్ జరిగింది. అందులో తమ దేశ జట్టు నెగ్గడంతో అమెరికా అధ్యక్షుడిపై ట్రూడో ఘాటు వ్యాఖ్యలు చేశారు. బోస్టన్ వేదికగా 4 నేషన్స్ ఫేస్-ఆఫ్ ఐస్ హాకీ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్ మ్యాచ్లో అమెరికా-కెనడా తలపడ్డాయి. ఈ మ్యాచ్కు ముందు ట్రంప్ దీనిపై స్పందిస్తూ.. "త్వరలోనే మన 51వ రాష్ట్రంగా మారే కెనడాపై గ్రేట్ అమెరికా హాకీ జట్టు విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నా" అని రాసుకొచ్చారు. అయితే, ఫైనల్ పోరులో కెనడా చేతిలో అగ్రరాజ్య జట్టు ఓటమి పాలైంది. దీంతో ట్రంప్ వ్యాఖ్యలకు ట్రూడో దీటుగా బదులిచ్చారు. మ్యాచ్ అనంతరం తన ఎక్స్ ఖాతాలో 'మీరు మా దేశాన్ని తీసుకోలేరు.. మా గేమ్ను తీసుకోలేరు" అని కౌంటర్ ఇచ్చారు. కెనడా పై అధిక సుంకాలు విధిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం నుంచే హెచ్చరిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమరవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేనిపక్షంలో సుంకాలు పెంచుతానని అన్నారు. అంతేగాక, ఇందులో విఫలమైతే అమెరికా లో 51వ రాష్ట్రంగా కెనడాను చేర్చుకుంటానని హెచ్చరించారు. ఈ క్రమంలోనే 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కెనడాపై 25 శాతం సుంకాలను విధించారు. ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. దీనికి ప్రతిగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై తాము కూడా 25% సుంకం విధిస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. అనంతరం ఇరువురి మధ్య చర్చలు జరగడంతో ప్రతిపాదిత టారిఫ్లను కనీసం 30 రోజుల పాటు నిలిపివేసేందుకు అంగీకారం కుదిరింది.

## కుంభమేళాలో 60 కోట్ల మంది పుణ్యస్నానాలు

### యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్



ప్రయాగ్‌రాజ్: ప్రయాగ్రాజ్లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. పవిత్ర త్రివేణి సంగమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకున్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు సిద్ధమే..!: హమాస్



గాజా: శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరిస్తే మిగిలిన బందీలందరినీ ఒకేసారి విడుదల చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని హమాస్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు తాము సిద్ధమే అని హమాస్ ప్రకటించింది. తమకు శాశ్వత కాల్పుల విరమణ కావాలని, పూర్తిస్థాయిలో గాజా నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగాలని.. ఇవే తమ లక్ష్యాలని పేర్కొంది. ప్రస్తుతం మొదటి విడత కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్, ఇజ్రాయెల్ల మధ్య బందీలు, ఖైదీల మార్పిడి జరుగుతోంది.

**బందీల విడుదల:** ఒప్పందంలో భాగంగా నేడు ఐదుగురు బందీలను హమాస్ అంతర్జాతీయ రెడ్ క్రాస్ ప్రతినిధులకు అప్పగించింది. 20ఏళ్ల వయసున్న ముగ్గురు వ్యక్తులు ఒమెర్ వెంకర్ట్, ఒమర్ షెమ్‌టోవ్, ఎలియా కోహెన్ విడుదల చేసింది. మరో ఇద్దర్ని రఫా ప్రాంతంలో అప్పగించినట్టు సమాచారం. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్పై దాడి చేసిన సమయంలో వీరిని కిడ్నాప్ చేశారు. మరోవైపు గాజాలోని రఫాలో తాల్ షోహమ్, అవెరా మెంగిస్టో అనే ఇద్దరు బందీలను అంతర్జా తీయ రెడ్క్రాస్ ప్రతినిధులకు శనివారం అప్పగించినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. 36ఏళ్ల మరో బందీ హషామ్ను నేడు విడుదల చేయనున్నట్లు సమాచారం. కాల్పుల విరమణ ఒప్పందం తొలిదశలో భాగంగా గురువారం నాలుగు మృతదేహాలను ఇజ్రాయెల్కు హమాస్ అప్పగించింది.

# ఏదీ ఫ్రీగా ఇవ్వను ఉక్రెయిన్‌కు తేల్చి చెప్పిన ట్రంప్

● యుద్ధం ఆపేందుకు సాయం చేస్తున్నాం ● బదులుగా ఖనిజ నిక్షేపాల్లో వాటా ఇవ్వాల్సిందే
● ముక్కు పిండి వసూలు చేస్తామంటున్న ట్రంప్..



వాషింగ్టన్: ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. సౌదీ అరేబియా వేదికగా రష్యాతో అమెరికా చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కీవ్, మాస్కో మధ్య యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కలవాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రజల చావులు ఆగాలని కోరుకుంటున్నాం కాబట్టి వారు తప్పక కలిసి తీరాలని అన్నారు. తాము చేసుకున్న ఒప్పందం ప్రకారం ఖనిజ నిక్షేపాల్లో వాషింగ్టన్కు వాటా ఇచ్చేందుకు ఉక్రెయిన్ త్వరలోనే అంగీకారం తెలిపే అవకాశం ఉందని వెల్లడించారు.

యుద్ధం మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు అమెరికా ఉక్రెయిన్కు భారీగా ఆయుధ, ఆర్థిక సాయం అందించిందని అన్నారు. బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆ దేశానికి అగ్రరాజ్యం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. దానికి బదులుగా అమెరికా కంపెనీలకు ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న విస్తార సహజ వనరులు (రేర్ అర్త్ మినరల్స్) ఇవ్వాలని ట్రంప్ కోరారు. ఈ ఒప్పందానికి జెలెన్స్కీ సానుకూలంగా స్పందించారని అన్నారు.

ఉక్రెయిన్లో ఉన్న అరుదైన భూగర్భ ఖనిజాలు వెలికితీసేందుకు గాను ఆ దేశంతో ట్రంప్ 500 బిలియన్ డాలర్ల మేరకు డీల్ని ఇటీవల ప్రతిపాదించినట్లు ఒక బ్రిటన్ వార్తాపత్రిక కథనం ప్రచురించింది. ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలతోపాటు చమురు, గ్యాస్, పోర్టులు, మౌలిక సదుపాయాలు సహా ఆ దేశంలోని సగభాగం సహజ వనరులపై తమకు ఆధిపత్యం ఇవ్వాలని అమెరికా కోరింది. అయితే అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ నుంచి కోరుతున్న మొత్తం రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్లపై విధించిన ఆంక్షల కంటే ఎక్కువని బ్రిటన్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ ఒప్పందం కుదిరితే.. ఉక్రెయిన్లో భవిష్యత్ పెట్టుబడి ప్రాజెక్టుల నిబంధనలను నిర్ణయించడంలో అమెరికన్ ఫండ్ నియంత్రణ సాధించే అవకాశం ఉన్నట్లు బ్రిటన్ పత్రిక తెలిపింది. ఏవిధంగా చూసినా, దీనివల్ల ఉక్రెయిన్ కు తక్కువ అమెరికాకు లాభం చేకూరే అవకాశం ఉండడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ డీల్ని తిరస్కరించినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఈ ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ..ఉక్రెయిన్కు తాము 500 బిలియన్ డాలర్ల డీల్ ను ప్రతిపాదించామన్నారు. దానికి జెలెన్స్కీ సైతం అంగీకరించారని తెలిపారు. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని (ఆయుధాలు, ఇతర ఉత్పత్తులు) అందిస్తామన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాట్లాడుతూ ఇరుదేశాలు అమెరికన్ కంపెనీలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తమవద్ద అరుదైన ఖనిజ నిల్వలు అధికంగా ఉన్నాయని.. వాటివల్ల అమెరికా కంపెనీలకు లాభాలు చేకూరుతాయని తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్లో ఉద్యోగాలు సృష్టించవచ్చని అన్నారు.

అయితే ఇందులో ఉక్రెయిన్ సరైన లాభాం ఉంటేనే అయన ఈ ఒప్పందానికి అంగీకరించే అవకాశాలున్నాయి. జెలెన్స్కీ అంగీకరించపోతే యుద్ధంలో ట్రంప్.. రష్యా వైపు మొగ్గు చూపే అవకాశముంది. పైగా జెలెన్స్కీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని.. ఆయనకు ప్రజల మద్దతు లేదని ఉక్రెయిన్ లో ఎన్నికలు నిర్వహించాలని కూడా ట్రంప్ వాదిస్తున్నారు. ఇవన్నీ జెలెన్స్కీని తప్పించి ఆయన స్థానంలో అమెరికాతో డీల్ చేసుకునేందుకు ఒప్పుకునే అధ్యక్షుడిని తెచ్చుకునే ప్లాన్ లో భాగమేనని జియో పాలిటిక్స్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంటే ఉక్రెయిన్ యుద్ధం ముగిస్తే త్వరగా అమెరికా కంపెనీలకు ఉక్రెయిన్ ఖనిజ సంపద చవకగా లభిస్తుంది. మరి పక్కా బిజినెస్ మెన్ కదా..

అందుకే సౌదీ అరేబియాలో ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు రష్యాతో ( US-Russia talks) చర్చలు జరుపుతున్నారు. ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకుండా ఆ రెండు దేశాల విదేశాంగ మంత్రులు తొలివిడత సమాలోచనలు జరిపారు. చర్చల్లో ఉక్రెయిన్ అధికారులు పాల్గొనకపోయినా కొనసాగిస్తున్నారు. అందుకు జెలెన్స్కీ అభ్యంతరం వ్యక్తం చేయగా.. ఆయనను ట్రంప్ నియంత అంటూ వ్యాఖ్యలు చేశారు. తాజాగా యుద్ధం ముగియాలంటే పుతిన్, జెలెన్స్కీ కలవాల్సిన అవసరం ఉందని.. అమాయక ప్రజలు చావకుండా ఉండాలంటే ఇది తప్పక జరగాలని ట్రంప్ చెప్పారు.

# భారత్‌కి అమెరికా నిధులపై వాషింగ్టన్ పోస్ట్ కథనం..

## బీజేపీపై కాంగ్రెస్ రివర్స్ అటాక్..

వాషింగ్టన్ అమెరికాలోని గత బైడెన్ ప్రభుత్వం భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించిందంటూ ఇటీవల డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. USAID ద్వారా 21 మిలియన్ డాలర్ల నిధులను భారత్లో "ఓటర్ల ఓటు" కోసం కేటాయించారని ట్రంప్ ఆరోపించారు. 2024 భారత లోక్‌సభ ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించారనే ఆరోపణల నడుమ అధికార బీజేపీ కాంగ్రెస్ పై విరుచుకుపడుతోంది. ఇదిలా ఉంటే, తాజాగా వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనంలో ఈ 21 మిలియన్ డాలర్ల నిధుల గురించి ఎలాంటి రికార్డులు లేవని నివేదించింది. భారతదేశానికి అమెరికా నిధులు ఇచ్చిందని ఇటీవల డిపార్ట్మెంట్ ఆఫ్



గవర్నమెంట్ ఎఫిషియన్సీ పేర్కొంది. వాషింగ్టన్ పోస్ట్ డోజ్ వాదనల్ని తోసిపుచ్చింది. యుఎస్ ఎయిడ్ బంగ్లాదేశ్ కోసం $21 మిలియన్ల ఒప్పందాన్ని కలిగి ఉందని అమెరికన్ దినపత్రిక పేర్కొంది. 2008 నుంచి ఎన్నికలకు సంబంధించిన ఏ ప్రాజెక్టుకు USAID నుండి భారతదేశం నిధులు పొందలేదని ఇండియన్ ఎక్స్ప్రెస్ రాసిన ఇలాంటి కథనాన్ని వాషింగ్టన్ పోస్ట్ నివేదిక సమర్థించింది. ఇండియన్ ఎక్స్ప్రెస్ కథనం బీజేపీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర రాజకీయ వివాదానికి కారణమైంది. వాషింగ్టన్ పోస్ట్ నివేదికను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా మాట్లాడుతూ.. బీజేపీ, దాని అంధ మద్దతుదారులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలు విదేశీ సాయాన్ని కోరానని కాషాయ పార్టీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. భారతదేశంలో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా నుంచి ఎలాంటి నిధులు రాలేదనన్న ది వాషింగ్టన్ పోస్ట్ కథనం కాంగ్రెస్కి ఆయుధంగా మారింది.

# ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణకు కఠిన నిబంధనలు

## ప్రస్తుతమున్న చట్టాలను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కేంద్రం యోచన

న్యూఢిల్లీ: 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ అంశాన్ని కేంద్రం సీరియస్గా తీసుకుంది. ఈక్రమంలో ఐటీ రూల్స్‌ని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అలాగే ఆన్లైన్ కంటెంట్ నియంత్రణకు కఠిన నిబంధనలు అవసరమని భావిస్తోంది. ఆ దిశగా ప్రస్తుతమున్న చట్టాల్లో సవరించాల్సిన అంశాలు ఏమున్నాయో పరిశీలిస్తోంది. అభ్యంతరకర ఆన్లైన్ సమాచార నియంత్రణకు డిమాండ్లు పెరుగుతున్నాయని పేర్కొంది. ఈ మేరకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ నిశికాంత్ దూబే రాసిన లేఖకు బదులిచ్చింది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ ఐఆర్ లు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని ఈ కేసులో కేంద్రాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. అలాగే ఇదే విషయమై ప్యానెల్ కూడా కేంద్రానికి లేఖ రాసింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఇటీవల ఓటీటీలు, సామాజిక మాధ్యమాలకు కొన్ని ఆదేశాలు జారీచేసింది. "ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌ని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్ అవి తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించి ఏ కంటెంట్ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి" అని ఆ ప్రకటనలో పేర్కొంది.



# హిస్సా ,ఇజ్జత్ - హుకుమత్

● వాటా, ఆత్మ గౌరవం,అధికారం ● బిసి ఉద్యమ నినాదాలు
● బిసిల అస్తిత్వపు సామాజిక చారిత్రక నేపథ్యం ● అన్ని వర్గాలతో మమేకమౌతూ బీసీ నినాదమే లక్ష్యంగా ముందుకు
● తెలంగాణ ఉద్యమమే స్ఫూర్తిగా బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమం ● ఉద్యమ నినాదాలతో బీసీలను జాగృత పరుస్తాం
● కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి ● బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తాం ● బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీలదరినీ ఏకంచేసి రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా బీసీల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశంలో, రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంగా ముందుకు సాగుతాం. "భరతావని "అనే కవితలో ప్రముఖ తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ "ఎన్ని భవనాలకు ఆభరణాలు తొడిగిన ,హరిత విప్లవాలే కప్పిన ,అస్తిపంజరమే భరతావని ,ఆర్తనాధమే వర్తమానం "అన్నారు.నిజమే నేడు భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయినప్పటికిని సామాన్యుని వార్షిక తలసరి ఆదాయం 30 వేల నుంచి 40 వేలకు మించి లేదు సంపదలన్నీ కొందరు చేతిలోనే కేంద్రీకృతమైనాయి .తినడానికి తిండి లేక బీసీలు ఎస్సీ ఎస్టీల బతుకులు దుర్భరమైనటువంటి పరిస్థితులు. ఇక్కడ రాజ్యాధికారానికి తోడు వర్ణ వ్యవస్థలు, కుల వ్యవస్థలు తోడై శూద్రులను,అతి శూద్రులను శారీరకంగా, మానసికముగా, ఆర్థికముగా, సాంస్కృతికముగ ,రాజకీయము గ బానిసలుగా చేసి ,క్రూరంగా అణిచి వేసి సర్వ విధాలుగా నాశనం చేశారు. భారత రాజ్యాంగము అమలులోకి వచ్చి 75సంవత్సరములు గడిచి నప్పటికిని నేటికి బిసిల జీవితాల్లో సామాజిక మార్పులు పెద్దగా ఏమి జరగ లేదు. నేటికి సామాజిక న్యాయం అందని ద్రాక్షపండే: స్వతంత్ర భారతములో బిసిలు అనగా నాటి శూద్రులు జనాభాలో 60% ఉన్నప్పటికిని నేటికి అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు. బిసి లు మెజారిటీ ప్రజలైనప్పటికిని రాజ్యాదికారములో భాగస్వాములుగాక యాచకులుగా మిగిలిపోయారు. అగ్రవర్ణాల వలే బిసిలకు సామాజిక హోదా,ఆర్థిక బలం, రాజకీయ అండ లేదు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వలె రాజ్యాంగ రక్షణలు లేవు. బిసిలు మధ్యస్థంగా ఉండి ఎటు ఎదగలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ దురవస్థకు ముగింపు పలకాలని. అందుకే నేడు బిసి వాదం తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో నేడు బిసి వాదము ప్రకంపనలు సృష్టిస్తోంది .బిసి వాదానికి ముఖ్యమైన కారణం తెలంగాణ రాష్ట్రంలో బిసిలు అన్ని రంగాలలో అన్యాయమైపోవడమే, వెనుకకు నెట్టి వేయ బడటమే.అణచి వేత నుంచి ఉద్యమాలు ఉద్భవిస్తాయనేది చారిత్రక సత్యం. బిసి వాదం ముఖ్యంగా మూడు అంశాల తో ముడి పడి ఉంది. అవి అస్తిత్వం, ఆత్మగౌరవం, అభివృద్ధి. బీసీ ల అస్తిత్వముకు ఆధారపడి దేశము లోని చారిత్రక, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంది అ.)

**బిసిల అస్తిత్వపు సామాజిక చారిత్రక నేపథ్యం-**

భారతీయ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ సమాజంలో కులాలు వృత్తిపరంగా, విభజించబడ్డాయి.చారిత్రకము గా చాలా కులాలు విద్య కు నోచ కోక సామాజికంగా వెనుక బడ్డాయి.బ్రాహ్మణీయ మనువాద శాస్త్రాలు శూద్రులు విద్యకు అనర్హులని సామాజికం గా విద్యకు దూరం చేసింది.అదేవిధంగా ఈ బ్రాహ్మణీయ మనువాదానికి రాజ్యం ఆమోదం ఉండటంతో దళితుల శూద్రుల బతుకులు అధ:పాతాళానికి తొక్క బడ్డాయి. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగము లో బిసి లు సామాజికంగా,విద్యాపరంగా వెనుక బడిన తరగతులుగా పేర్కొనబడినా. విద్య,ఉద్యోగాలలో రిజర్వేషన్ లు కల్పించ బడినవి కానీ కేంద్రంలో 1993 వరకుఉద్యోగాలలో అలాగే రాష్ట్రంలో 1973 వరకు విద్యా ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్లు అందలేదు .ఫలితంగా బీసీలు స్వాతంత్రం వచ్చిన కొత్తలో సృష్టించబడిన అనేక ఉద్యోగాలు పొంద లేక పోయారు.ఈనాటికి కూడా బీసీలు 27% కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో లేరు వారు కేవలం 23% మాత్రమే.కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ ల లో 2008వరకు కూడా రిజర్వేషన్లు కల్పించబడలేదు. తద్వారా సామాజిక న్యాయం అనేది నేటికీ వారికి అందని ద్రాక్ష పండే .వివిధయున చిత్త శుద్ధి తో అమలు కాలేదు.బిసిలు ఇప్పటికీ సామాజికంగా వివక్షను ఎదుర్కొంటున్నారు. అగ్ర వర్ణాల దోపిడీకి, అణిచివేతకు గురవుతున్నారు. కొన్ని రాష్ట్రాల్లో బీసీల ప్రాముఖ్యత పెరుగుతున్నప్పటికీ, సమాజంలో పూర్తి సమానత్వం ఇంకా సాధించబడలేదు. మెజారిటీ ప్రజలు ఇంకా చాలా వెనుకబడి దైన్య స్థితి లో ఉన్నారు.

(తరువాయి రేపటి సంచికలో)




# రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు, కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

అసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై ఉన్న నిబంధనల్నికట్టుదిట్టంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్లు జారీ చేసారు. భద్రతా కారణాల రీత్యా పాస్లు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించనున్నారు. అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్ లతో పాస్లు జారీ చేశారు. అసెంబ్లీ గేట్ 1 నుంచి మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు మాత్రమే అనుమతి ఉంటుంది. గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతి ఇస్తారు. గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతిస్తూ బులెటిన్ జారీ చేసారు. మండలి ఛైర్మన్, స్పీకర్, సీఎంలు వచ్చి వెళ్లే కారిడార్లోకి ఇతరులెవ్వరికీ అనుమతి లేదని స్పష్టం చేసారు. నాలుగో గేట్ గన్ పాయింట్ మినహా భద్రతా సిబ్బందిని అనుమతించేది లేదని వెల్లడించారు. మంత్రులు, సభ్యుల పీఏలను అవసరం మేరకు మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. శాసనసభా వ్యవహారాలతో సంబంధం లేని ప్రభుత్వ విభాగాల సిబ్బందికి ప్రాంగణంలోకి అనుమతి లేదని తెలిపారు. శాసనసభ, మండలిలోకి సభ్యులు ఎవరూ ఆయుధాలతో రాకూడదని బులెటిన్లో పేర్కొన్నారు. ఒక వేళ వచ్చినా అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్స్ డిపాజిట్ చేయాల్సిందిగా సూచించారు. ఆయుధాలు, లాఠీలు, ప్లకార్డులు, విజిల్స్ లాంటి వాటితో విధానపరిషత్ ప్రాంగణంలోకి ప్రవేశం లేదని వెల్లడించారు. భద్రతా కారణాల రీత్యా సభ్యుల పీఏలు, వ్యక్తిగత సిబ్బందిని తీసుకురావొద్దని సూచించారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ మినహా ఇతర చోట్ల మీడియా సమావేశాలు నిర్వహించొద్దని సభ్యులకు, మంత్రులకు సూచనలు జారీ చేసారు.

# మిర్చి రైతులను అదుకుంటాం...



● వ్యాపారులు, ఎగుమతి దారులు సహకరించాలి ● క్వింటా మిర్చి ధర రూ.11,781 కంటే తగ్గితే కేంద్రం ద్వారా కొనుగోలు ● కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునే మిర్చి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు చర్యలు ● కృష్ణపట్నం పోర్టు టెర్మినల్ ద్వారా మిర్చి కంటెయినర్ల రవాణాకు అనుమతులు ● గుంటూరు మార్కెట్ యార్డులో లారీ యజమానుల తీరుపై రైతుల ఫిర్యాదు..చర్యలకు సీఎం ఆదేశం ● గుంటూరులోని స్పైస్ పార్కుకు మౌలిక సదుపాయాల కల్పన ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం బ్యూరో, ప్రదినిది: ధర పతనమై ఇబ్బందులు పడుతున్న మిరప రైతులను గట్టెక్కించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికి ఎగుమతి దారులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు సహకరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో మిరప రైతులను ఆదుకోవాలన్నదే తన తాపత్రయం అని అన్నారు. మిర్చి ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడతున్నారన్న అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే గతేడాది డిసెంబర్ 26, ఈ ఏడాది ఫిబ్రవరి 5, 11వ తేదీల్లో కేంద్రానికి లేఖ రాశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సచివాలయంలో మిర్చి రైతులు, వ్యాపారులు, అధికారులు, ఎగుమతిదారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రైతులు, వ్యాపారులు, ఎగుమతి దారుల నుంచి వారి సమస్యలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

పెట్టుబడి అధికమవుతోంది

మిరప సాగుకు ఏటికేడు పెట్టుబడి పెరుగుతోందని, పెరిగిన పెట్టుబడి స్థాయిలో తమకు ఆదాయం రావడం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిర్చికి నల్లతామర తెగులుతో పంట నాణ్యత తగ్గడంతో పాటు దిగుబడి తగ్గిపోతోందని రైతులు తెలిపారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ఖర్చు అవుతోందని వివరించారు. కూలీ ఖర్చులు ఎప్పుడూ లేని విధంగా ఈ సారి మరింత పెరిగాయన్నారు. అయినా కూలీలు దొరకడం లేదని అన్నారు. ఎన్నో వ్యయప్రయాసాలతో యార్డుకు పంటను తెస్తే ఉదయం పూట నిర్ణయించిన ధర మళ్లీ మధ్యాహ్నానికి వచ్చిన తర్వాత ఉండటం లేదన్నారు. క్వింటాకు రూ.500 చొప్పున వ్యాపారులు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే క్వాలిటీ సరిగా లేనందువల్లే తగ్గిస్తున్నామని వ్యాపారులు సమాధానం చెప్పున్నారని, ఉదయం ఉన్న క్వాలిటీ మధ్యాహ్నానికే ఎలా తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు టిక్కీలు తేవాలంటే బాడిగకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, యూనియన్లో లేని లారీలను బాడిగకు తీసుకొస్తే వారిని మిగతా లారీ యజమానులు బెదిరించి, కేసులు పెడుతున్నారని వివరించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చినట్లు క్వింటాకు ఇంత అని బోనస్ ప్రకటిస్తే రైతులకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఏపీ నుంచి మిరప ఎగుమతులు ఎక్కువగా చైనా, కొలంబో, బంగ్లాదేశ్, ఇండోనేషియాకు సాగుతాయని ఎగుమతి దారులు వివరించారు. అయితే ఈ యేడాది ఆయా దేశాలకు ఎగుమతులు తగ్గడం వల్ల రాష్ట్రంలో మిర్చికి కొంత ధర తగ్గిందని అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్లో వచ్చిన వరదల కారణంగా, పురుగుమందులు ఎక్కువగా వినియోగించడం వల్ల, క్వాలిటీ కొంత దెబ్బతినడం వల్ల డిమాండ్ తగ్గుతుందని వివరించారు. కోల్డ్ స్టోరేజీల్లో కూడా గత పంటకు సంబంధించిన నిల్వలు అధికంగా ఉండటం వల్ల కొత్తగా వచ్చిన పంట నిల్వ చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందని, తద్వారా రైతులు నేరుగా యార్డుకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారని వ్యాపారులు తెలిపారు. రైతులకు ఆర్థిక అవసరాలు వెంటాడుతున్న కారణంగానే వెంటనే పంటను విక్రయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పండే 60 శాతం మిర్చి విదేశాలకు ఎగుమతి అవుతుందని, వివిధ దేశాలకు సరఫరా చేసే 410 మంది ప్రధాన ఎగుమతి దారుల్లో ప్రస్తుతం 250 మంది మాత్రమే యాక్టివ్గా ఉన్నారని వివరించారు. కృష్ణపట్నం కంటెయినర్ టెర్మినల్ ద్వారా మిర్చి కంటెయినర్లను అనుమతించడం లేదని, ఈ కారణంగా మద్రాసు పోర్టుకు వెళ్లడం ద్వారా రవాణా అధికమయ్యాయని వివరించారు. అదే విధంగా గుంటూరులోని స్పైస్ పార్కులో కనీస సదుపాయాలు లేవని వ్యాపారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....మిర్చి రైతుల నుంచి కిరాయి ఎక్కువ వసూలు చేసే లారీ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాను కొందరు తమ గుప్పెట్లో పెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించవద్దని అధికారులకు సూచించారు. మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసి మిర్చి టిక్కీలు కాటాలు వేసిన వెంటనే రైతుల ఫోన్లకు మెసేజ్లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్డ్ స్టోరేజీలో టిక్కీలు నిల్వ చేసుకున్న రైతులకు బాండ్ల ఆధారంగా రుణాలు ఇచ్చేలా త్వరలో బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గుంటూరులోని స్పైస్ పార్కో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చిని కల్లాల్లో ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు.

# ఏపీ సీఎస్, డీజీపీకి ఢిల్లీ నుంచి ఆదేశాలు



● తిరుపతిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా జరిగిన గొడవ నేపధ్యం
● ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు మేరకు స్పందించిన హెచ్ ఆర్సీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక సమయంలో సంభవించిన ఘర్షణపై జాతీయ మానవ కమిషన్ తీవ్రంగా స్పందించింది. దీనిపై నివేదిక కోరింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించింది.

డిప్యూటీ మేయర్ ఎన్నిక సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు ఈ నెల 3వ తేదీన బస్సులో కార్పొరేషన్కు వెళ్తోండగా, ఇద్దరు రౌడీషీటర్ల ఆధ్వర్యంలో టీడీపీ కూటమి నాయకులు బస్సును ఆపి, దాడి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టపగలు.. నడిరోడ్డుపై బస్సు కిటికీల అద్దాలను పగులగొట్టారని, ముందుకు కదలకుండా టైర్లలోని గాలి తీసివేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి విమర్శించారు. డ్రైవర్పై చేయి చేసుకున్నారని, పట్టపగలు నడిరోడ్డుపై అందరూ చూస్తోండగా, పోలీసుల సమక్షంలో పట్టపగలు ఈ దాడి జరిగిందంటూ ఆరోపించారు.

బలం లేకపోయినప్పటికీ.. తమ కార్పొరేటర్లను కిడ్నాప్ చేయాలన్న ఉద్దేశంతో వాళ్లు ఈ ఘాతుకానికి పాల్పడ్డారంటూ ధ్వజమెత్తారు. దీనికి అనుగుణంగా బలం లేకపోయినప్పటికీ తెలుగుదేశం పార్టీకి చెందిన మునికృష్ణ డిప్యూటీ మేయర్ ఎన్నికలో విజయం సాధించారని మండిపడ్డారు.

ప్రధాన నిందితుల పేర్లు లేకుండా.. తిరుమల శ్రీవారి ఆలయం మహాద్వారం వద్ద నేటికీ ఆ 'గునపం' ఈ దాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ప్రధాన నిందితుల పేర్లతో తిరుపతి సహా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు వైఎస్ఆర్సీపీ నాయకులు. ఈ ఫిర్యాదు మేరకు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ప్రధాన నిందితుల పేర్లు లేకుండా ఎఫ్ఐఆర్ రాశారని వైఎస్ఆర్సీపీ ఆరోపించింది.

ఎన్హెచ్ఆర్సీ దృష్టికి.. దీనిపై ఈ నెల 14వ తేదీన తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం గురుమూర్తి ఎన్హెచ్ఆర్సీని ఆశ్రయించారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోవడానికి కార్పొరేషన్కు వెళ్లేలా ఎస్కార్ట్ కల్పించాలని అంతకు ముందే రాష్ట్ర హైకోర్టు ఆదేశించినప్పటికీ– పట్టించుకోలేదని ఫిర్యాదు చేశారు.

# అసంఘటిత కార్మికుల ఆకలి కేకలు




● గ్యాస్ బండ మోసే కార్మికుల బ్రతుకు చిద్రం ● కనీస వేతనం లేదు ● ఉద్యోగ భద్రత లేదు ● ఈ ఎస్ ఐ, పి ఎఫ్ ఊసే లేదు ● ప్రమాద బీమా, ఆరోగ్య భీమా అసలే లేవు ● వారాంతపు సెలవు అడిగితే ఉద్యోగం గాలిలో దీపం ● గ్యాస్ ఏజెన్సీల శ్రమ దోపిడీలో నలిగిపోతున్న గ్యాస్ డెలివరీ వర్కర్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పగలనక, రేయనక, తిండి సరిగా తినక, ఈ ఇళ్లు, ఆ ఇళ్లు మాత్రమే కాదు, చివరికి ఎత్తన కాంప్లెక్స్ అయిన భుజం మీద గ్యాస్ సిలిండర్ తో వెళ్లాల్సిందే. మంత్రిగారి ఇళ్లైన, సామాన్యుల ఇళ్లైన గ్యాస్ బండ వెళితేనే నోట్లోకి ముద్దవెళ్లి కడుపు నిండేది. కోటి విద్యలు కూటి కోసమే అన్నట్టు ప్రతి ఒక్కరు తమ తమ వృత్తి రిత్యా ఏ పని చేసినా, చివరకు ఇంటికి వచ్చి గ్యాస్ పొయ్యి వెలిగియాల్సిందే. అలాంటి గ్యాస్ సిలెండర్ ను భుజం మీద పెట్టుకుని ఎత్తనా అపార్ట్మెంట్ లోకి మోసుకెళ్లే డెలివరి వర్కర్స్ ఇంట్లో మాత్రం గ్యాస్ పొయ్యి వెలగడం లేదు. ఉదయమే లేచి అద్దెకు తీసుకున్న ఆటోలో తమకు కేటాయించిన గ్యాస్ బండలను మోసుకెళ్లి ఇంటింటికి తిరిగి అందజేస్తాడు. బాంబు లాంటి సిలెండర్ ను తమ భూజాలపై పెట్టుకుని లిఫ్ట్ సౌకర్యం లేకపోయినా బహుళ అంతస్థుల భవనాలు ఎక్కుతూ దిగుతూ కస్టమర్లకు అందజేస్తాడు. ఒక్కో గ్యాస్ సిలెండర్ కు రూ. 12 తో వచ్చిన ఆదాయం ఆటోకు బాడుగ, నడవడానికి అందులో డీజిల్ కి మాత్రమే సరిపోవడంతో ఒట్టి చేతులతోనే డెలివరి వర్కర్ ఇంటి వెళ్లాల్సిన దుస్థితి ఉంది. ఇక గ్యాస్ కంపెనీ డీలర్లు ఇవ్వాల్సిన జీతాలు సరిగ్గా ఇవ్వకపోవడమే కాకుండా, ఏ టైమ్ లో తమను ఉద్యోగం తీసేస్తాడో తెలియక అర చేతిలో ప్రాణం పెట్టుకుని, బిక్కు బిక్కు మంటూ గుట్టు చప్పుడు కాకుండా డెలివరి కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు. కష్టపడి పనిచేసేది ఒకరైతే వారి కష్టాన్ని కాసులుగా మార్చుకుని లబ్ది పొందుతున్నారు ఏజెన్సీల నిర్వాహకులు, రాష్ట్ర వ్యాప్తంగా హెచ్పీసీఎల్, ఐఓసిఎల్, బిపీసీఎల్ లకు చెందిన 558 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. ఇందులో కేవలం గ్రేటర్ హైదరాబాద్ లో 122 గ్యాస్ ఏజెన్సీలలో బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం వర్గాలకు చెందిన ముప్పై వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. చదువుకునే స్థోమత లేక చాలా మంది యువకులు గ్యాస్ డెలివరీ వర్కర్స్ గా మారుతున్నారు. ప్రతి రోజు ఒక్కో కార్మికుడు దాదాపు 40 నుంచి 50 సిలెండర్లను వినియోగదారులకు అందజేస్తున్నాడు. పండగలు, పెళ్లిళ్ల సమయంలో రోజూకు 100 సిలెండర్ వరకు అందజేయాల్సి వస్తోంది.

ఇంత చేసినా కంపెనీ డీలర్లు మాత్రం కనీస వేతనాలు ఇవ్వలేకపోతున్నాయి. వాస్తవానికి ఒక కార్మికుడికి ఒక సిలెండర్ కు రూ.19 నుంచి 50 చెల్లించాల్సి ఉంటే ఎజెన్సీలు మాత్రం కేవలం రూ.5 నుంచి 12 మాత్రమే ఇచ్చి చేతులు దులువుకుంటున్నారు. కొందరు డీలర్ల మేనేజర్లు, ఆఫీసుల్లో పనిచేసే స్టాఫ్, గోడౌన్ ఇంచార్జీలు, వాచ్ మెన్ లు గ్యాస్ డెలివరీ వర్కర్స్ పట్ల చాలా హీనంగా చూస్తున్నారు. ఇక కొన్ని గ్యాస్ ఏజెన్సీలలో కనీస వసతులైన టాయిలెట్స్, విశ్రాంతి గది, కనీసం కూర్చొవడానికి కుర్చీలు లేవు. ఇటీవల కాలంలో మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన డెలివరీ వర్కర్ యాదయ్య సిలిండర్ డెలివరీ చేస్తూ తీవ్ర చాతి నొప్పితో మృతి చెందాడు. కంపెనీ యాజమాన్యం కానీ, ఏజెన్సీ యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ వారి కుటుంబాన్ని పట్టించుకోక పోవడంతో వీధిన ప డ్డారు. వనస్థలిపురంలోని గ్యాస్ ఎజెన్సీలో పనిచేసే దర్శన్ సైతం అనారోగ్యంతో మృతి చెందితే యాజమాన్యం ప్రవర్తించిన తీరు బాధకరంగా ఉంది. 20 ఏళ్లుగా తమ కంపెనీలో పనిచేసిన డెలివరీ వర్కర్ చనిపోతే ఆదుకోవాల్సిందిపోయి, తోటి కార్మికులను కూడా దహన సంస్కారాలకు పోకుండా అడ్డుకున్నారు. దర్శన్ కుటుంబం సైతం ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడ్డారు. అదే కంపెనీ లో పనిచేసే నరేశ్ అనారోగ్యంతో భాధప డుతుంటే ఆ యాజమాన్యం పట్టించుకున్న ధాఖాలాలు లేవు. ఇలా ఎంతో మంది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డా ఇటు ప్రభుత్వాలు కానీ, అటు గ్యాస్ కంపెనీలు గాని, ఏజెన్సీలు కానీ పట్టించుకోవ డం లేదు. వారంలో ఏడూ రోజులు పనిచేసి కనీసం ఒక రోజు సెలవు ఇవ్వడం లేదు. సెలవు అడిగినా కాసులకు కక్కుర్తిపడి ఆదివారం సైతం డెలివరీ వర్కర్స్ తో పని చేయిస్తున్నారు. ఇన్ని కష్టాలు పడి గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేసిన డెలివరీ వర్కర్స్ ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వెన్నుపూస, కాళ్ళు, మెడ, భుజాల నొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగ పరంగానూ, ఆర్థికంగా ఎలాంటి రక్షణ లేక దీన స్థితిలో జీవితం గడపటమే కాకుండా కనీస ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు లేక ఆకలితో అలమటిస్తున్నారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఏజెన్సీ లపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కనీస వేతన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, శ్రమ జీవులపై యాజమాన్యాల దాష్టికాన్ని తగ్గించాలని తెలంగాణ కుక్కింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరుతున్నారు.



## అద్వితీయ రాజకీయ నేత!

# అభాగ్యులకు భాగ్య విధాత!!

● కొమ్మారెడ్డికి త్వరలో అందలం ● కూటమి కోటలో ఎమ్మెల్సీ కోటా ఖాయం
● రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సహకారానికి ప్రత్యుపకారంగా చంద్రబాబు నిర్ణయం

కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి.. పేరుకు తగినట్టు ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం ద్వారానే పరమానందం పొందే నిజమైన ప్రజా నేత! నిత్యం ప్రజాసేవలో తరిస్తున్న నిఖార్సయిన రాజకీయ వేత్త!! దాతృత్వానికే అసలు సిసలు చిరునామాగా మారిన ధర్మదాత!!! ఒక్క మాటలో చెప్పాలంటే మంగళగిరిలో అభాగ్యులైన ఎందరికో ఆయన భాగ్య విధాత!!!గుంటూరు జిల్లాలోని మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బ్రహ్మానందరెడ్డి కష్టే ఫలి అనే నానుడికి నిలువెత్తు నిదర్శనమని చెప్పాలి. ఊహ తెలిసిన నాటి నుంచి వ్యవసాయం చేస్తూ పెరిగిన ఆయనకు చిన్న తనం నుంచే కష్టం విలువ ఏమిటో బాగా తెలుసు. కనుకనే అష్టకష్టాలు పడుతూ అంచెలంచెలుగా అభివృద్ధి చెందినప్పటికీ ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనకు మాత్రమే సొంతం. అందుకే ఆయన గురించి బాగా తెలిసిన వారు ఎప్పుడూ ఒక మాట అంటుంటారు. రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగా ఎదిగినప్పటికీ తన రియాలిటీని కోల్పోని ఏకైక వ్యక్తి మా కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి అని ఆయన గురించి ఘనంగా చెబుతుంటారు.కష్టం ద్వారా దక్కిన ప్రతి నయాపైసా ప్రతిఫలంలో తన చుట్టూ ఉన్న వారికి కూడా అంతో ఇంతో ప్రయోజనం చేకూర్చడం బ్రహ్మానందరెడ్డి నైజం. చిన్నతనం నుంచి ఉన్న ఆ గుణం క్రమేపీ ఒక అలవాటుగా మారి సామాజిక సేవా కార్యక్రమాలకు ఆయన కేరాఫ్ అడ్రస్గా మారారు. తొలుత తన చుట్టూ ఉన్న ప్రాంతంలో దగా పడిన దళితులకు కొండంత అండగా మారి వారికి నివేశన స్థలాలు ఇప్పించడం.. వాటిలో గృహ నిర్మాణాలు చేయించడం.. వాటికి అనుసంధానంగా ఆధ్యాత్మిక కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్ల ఏర్పాటుకు ఆయన ఇతోధికంగా కృషి చేశారు. అంతటితో ఆగకుండా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆయన ఊతంగా నిలిచారు. అంతే కాక పేదలకు అందని ద్రాక్షగా మారిన కార్పొరేట్ వైద్యాన్ని అనేక మెగా మెడికల్ క్యాంపుల ఏర్పాటు ద్వారా వారి చెంతకే చేర్చారు. ఇలా ఎంత చేసినా ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్న వాస్తవాన్ని గుర్తెరిగిన బ్రహ్మానందరెడ్డికి ఆ లోటును భర్తీ చేయడానికి కనిపించిన ఏకైక రాజమార్గం రాజకీయం.

జతన సేవా పరిధిని విస్తృతం చేసేందుకు రాజకీయ ఆరంగేట్రం చేయాలని భావిస్తున్న తరుణంలో ఆయనకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి అనూహ్యంగా పిలువు వచ్చింది. జాతీయ స్థాయిలో తాము నిర్వహించిన పలు సర్వేలలో మంగళగిరి ప్రాంతం నుంచి బ్రహ్మానందరెడ్డి పేరు ప్రముఖంగా వినిపించడమే అందుకు కారణమని ఆ పార్టీ నేతలు బహిరంగంగా శెలవీయడంతో.. దాన్ని తన ప్రజా సేవకు దక్కిన తగిన గుర్తింపు, గౌరవంగా భావించిన బ్రహ్మానందరెడ్డి మరేమాత్రం సంకోచించకుండా ఆ పార్టీలో ఇమిడి పోయారు. అద్వితీయమైన తన పనితీరుతో అనేక అవరోధాలు అధిగమించి, పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే దృష్టిని ఆకర్షించి ఆయన సాన్నిహిత్యంతో ప్రస్తుతం అదే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా అత్యుత్తమ స్థాయిలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో వచ్చిన గత సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగి తన సత్తా నిరూపించాలని కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి సహజంగానే తహతహలాడారు. అయితే జాతీయ స్థాయిలో తమ పార్టీ ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా మారడం.. పొత్తుల రాజకీయాలలో మంగళగిరి స్థానం తెలుగుదేశం పార్టీకి క్రియాశీలకంగా మారడం.. ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయమై రాందాస్ అథవాలేతో చర్చలు జరపడం.. తాము అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవితో కొమ్మారెడ్డికి సముచిత స్థానం కల్పిస్తామని వాగ్దానం చేయడం.. తదితర పరిణామాల నేపథ్యంలో తమ అధినేత రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు ఆయన ఎన్నికల సమరాంగణం నుంచి పక్కకు జరిగి మంగళగిరి నుంచి టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ గెలుపొందడంలో కీలకమైన పాత్ర పోషించారు. ఇక ప్రస్తుతానికి వస్తే.. నాటి ఎన్నికల సమయంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల ఈ విషయమై రాందాస్ అథవాలేతో మాట్లాడుతూ త్వరలో ఖాళీ అవనున్న ఎమ్మెల్సీ స్థానాలలో ఒకదాన్ని కొమ్మారెడ్డికి కట్టబెట్టేందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం. ఈమేరకు అనుకున్నది అనుకున్నట్లు జరిగితే సమీప కాలంలోనే కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డికి శాసనమండలి సభ్యత్వం వరించడం ఖాయమని ఆయన అనుయాయులు బాహాటంగానే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అవిశ్రాంత పోరాట యోధుడుగా గుర్తింపు పొందిన కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికై తన సేవా పరిధిని మరింత విస్తరించాలని.. ప్రజలకు మేలు చేకూర్చే విషయంలో మరెన్నో మైలురాళ్ళు సునాయాసంగా అధిగమించాలని.. ప్రజలు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న వాతావరణం సర్వత్రా నెలకొని ఉంది.

## కాశీ విశ్వనాథున్ని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(ఫిబ్రవరి 22):వారణాసి (ఉత్తరప్రదేశ్)లో ప్రసిద్ధ చెందిన కాశీ విశ్వనాథ దేవాలయాన్ని శనివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ కాశీ విశ్వనాథ దేవాలయంతో పాటుగా విశాలాక్షి, కాలభైరవ దేవాయాలను సందర్శించి,దర్శనం చేసుకున్నారు.సన్నిహితులతో కలిసి దేవాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు ఆలయ మర్యాదలతో అధికారులు, దేవాలయ పూజారులు స్వాగతం పలికారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,తదితరులున్నారు.

## రేపు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్

# లక్షన్నరకు పైగా అప్లికేషన్లు



● ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలి
● విధ్యార్థులకు ఆల్ ది బెస్ట్ - మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదు నుంచి 9వ తరగతిలో ప్రవేశాల కోసం రేపు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం మొత్తం 1,67,708 అప్లికేషన్లు వచ్చాయి. 643 ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 51,968 సీట్లు ఉండగా, ఇందులో కేవలం ఐదో తరగతిలో అడ్మిషన్ల కోసమే 88,824 అప్లికేషన్లు, 6వ తరగతి ఎంట్రన్స్ కోసం 32,672 అప్లికేషన్లు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అప్లికేషన్ పెట్టుకున్న విద్యార్థులంతా తప్పనిసరిగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని గురుకులాలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని నాణ్యమైన విద్య తో పాటు మెస్ ఛార్జీలు పెంచిందని పేర్కొన్నారు.రేపు జరిగే గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విధ్యార్థులంతా ప్రశాంతత వాతావరణం లో రాయాలని అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇద్దరు ఐపీఎస్ అధికారులను రిలీవ్ చేసిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తు తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీలో చేరేందుకు వీలుగా వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు సీఎస్ శాంతికుమారి జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్పై ఎన్నికల కమిషన్కు ప్రభుత్వం లేఖ రాసింది. కరీంనగర్లో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఈసీని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్(1994), కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి(2011)లు ఏపీకి వెళ్లాలని కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ)... రెండు రాష్ట్రాలకు అఖిల భారత సర్వీసు అధికారులను కేటాయించింది. దీనిపై కొందరు అధికారులు క్యాట్ను ఆశ్రయించడం.. తర్వాత డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ వేయడం వంటి పరిణామాలు జరిగాయి. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు ముగ్గురు ఐపీఎస్లను ఏపీలో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఆదేశించింది.

## చంద్రబాబుకు గురుదక్షిణగా

# గోదావరి జలాలను సమర్పిస్తున్న రేవంత్ రెడ్డి

● ప్రజా భవన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ తర్వాతే ● బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలో ఉంది ● అందుకే చంద్రబాబు చెప్పినట్లు రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారు ● నోరుందికదా అని సీఎం రేవంత్ రెడ్డి గంప గయ్యాళిలా ఒర్రుతున్నారు ● నిజామాబాద్లో పసుపు మార్కెట్ యార్డును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు గురుదక్షిణగా కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై ఉన్న ప్రేమ తెలంగాణ రైతాంగంపై ఎందుకు లేదని రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. తెలంగాణ రైతుల కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చంద్రబాబే ఎక్కువనా అని ప్రశ్నించారు. బ్యాగులతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు చంద్రబాబు చేతిలో ఉందని, అందుకే చంద్రబాబు చెప్పినట్లు సీఎం రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారని ధ్వజమెత్తారు.

శనివారం నిజామాబాద్ పసువు మార్కెట్ యార్డును ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. అక్కడ పసువు రైతులతో మాట్లాడి వారి కష్టాలు, సమస్యలు, మార్కెట్ లో ఉన్న ధరల వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... గతంలో ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో తర్వాత బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని చంద్రబాబు ప్రకటించారని, చంద్రబాబుకు రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాత... ఆయన ప్రకటన చేశారని చెప్పారు. గోదావరి నది నుంచి 200 టీఎంసీలను కృష్ణా, పెన్నా బేసిన్ లకు తరలించడానికి ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు చేపడుతోందని, మన దగ్గరి నుంచి 200 టీఎంసీల నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే మూర్ఖపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారని మండిపడ్డారు. నిజంగా తెలంగాణహితం కోరితే చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయడం లేదని, ప్రభుత్వం కోర్టుల్లో ఎందుకు కేసులు వేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, కాలువలు విస్తరిస్తే కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారని, కోర్టుల్లో కేసులు వేసి స్టే లు తీసుకొచ్చారని గుర్తు చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని డిమాండ్ చేశారు. నోరుందికదా అని సీఎం రేవంత్ రెడ్డి గంప గయ్యాళిలా ఒర్రుతున్నారని విరుచుకుపడ్డారు.

మరోవైపు, తనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ కవితగా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదని, తనపై మాట్లాడవద్దని సుప్రీం కోర్టు చివాట్లు పెట్టినా రేవంత్ రెడ్డి కామెంట్ చేస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తిట్టిన మొట్టమొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం తెలంగాణ కర్మ అని అన్నారు. తాను ఆయనలా మాట్లాడి తన స్థాయిని తగ్గించదలుచుకోవడం లేదని స్పష్టం చేశారు. నోరుందికదా అని ఎటుపడితే అటు మాట్లాడితే కుదరదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

## అసెంబ్లీకి జగన్ బడ్జెట్ సమావేశాలకు

# జగన్ తోపాటు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ఆయన నిర్ణయించుకున్నారు. జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడంపై వైసీపీ కీలక అప్డేట్ ఇచ్చింది. బడ్జెట్ సమావేశాలకు పార్టీ అధినేత జగన్తో పాటు, ఎమ్మెల్యేలు సైతం హాజరుకానున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది.అధికారం కోల్పోయిన తర్వాత జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కేవలం శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసేందుకు మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. అనంతరం జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ పూర్తి దూరంగా ఉంది. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని.. సాధారణ ఎమ్మెల్యేగానే తనకు సమయం కేటాయిస్తే అసెంబ్లీలో గళం వినిపించలేమని జగన్ పేర్కొంటూ వస్తున్నారు.ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ సమావేశాలకు వెళ్తామని జగన్ పలు సందర్భాల్లో చెప్పడం జరిగింది.అయితే కూటమి ప్రభుత్వం తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టనుండటంతో జగన్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలోనే జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో భారీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం , ఇప్పుడు ఆ హామీలను అమలు చేయడానికి నిధులు లేవని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.

## నలుదిశలా

# గ్రేటర్‌లు






### మారనున్న జి హెచ్ ఎం సి రూపు రేఖలు
### నాలుగు కార్పొరేషన్లుగా విభజనకు అవకాశం
### హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్, ఫ్యూచర్ సిటీలే కేంద్రాలు
### ఇప్పటికే పలు విభాగాల అధికారులతో సీఎం రేవంత్ చర్చోపచర్చలు

**జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలుగా విభజించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో 150 డివిజన్లలో 1.50 కోట్ల జనాభా ఉంది. శివారులోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీల్లో 60 లక్షల జనాభా ఉంటుందని అంచనా. వీటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తే జనాభా రెండు కోట్లు దాటుతుంది. ఓఆర్ఆర్ వెలుపల ఉన్న మరో 10 పంచాయితీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని మున్సిపల్ శాఖ ప్రతిపాదనలు చేసింది. ఔటర్ వరకు జీహెచ్‌ఎంసీని విస్తరిస్తే హెచ్‌ఎండీఏ పరిధి పెరగనుంది. ఇప్పటికే ఆర్ఆర్ఆర్లో కొన్ని ప్రాంతాలు హెచ్‌ఎండీఏ కింద ఉన్నాయి. దీంతో హెచ్‌ఎండీఏ జోన్ల సంఖ్య కూడా రెండింతలు పెరుగుతాయి. మరిన్ని వివరాలలోకి వెళితే....**



జీహెచ్‌ఎంసీని తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణం పేరుతో నాలుగు కార్పోరేషన్లుగా చేయాలా లేదా రెండు కార్పోరేషన్లు చేయాలనే చర్చ కూడా సాగింది. అయితే నాలుగు కార్పోరేషన్లుగా విభజించాలనే ప్రతిపాదనపై అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారని సమాచారం. జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలుగా విభజించి సమంగా నిధులను కేటాయించాలని భావిస్తున్నారు. నగర శివార్లలోని రోడ్లు, డ్రైనేజీల కోసం భారీగా నిధులను ఖర్చు చేయనున్నారు.

**నాలుగు కార్పొరేషన్లకు సీఎం ప్రత్యేక దృష్టి :** హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్, ఫ్యూర్ సిటీ ల పేరుతో నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేసేందుకు రేవంత్ సర్కార్ వ్యూహరచన చేస్తుంది. రాష్ట్ర రాజధాని అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి పలుసార్లు మాట్లాడుతూ హైదరాబాద్ ను నిజాం నిర్మిస్తే, సికింద్రాబాద్ ను బ్రిటిష్ వారు అభివృద్ధి చేశారని, చంద్రబాబు నాయుడు సైబరాబాద్ నిర్మించాలని తాము ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా పైన పేర్కొనబడిన ప్రాంతాలే కేంద్రాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు గ్రేటర్ కార్పొరేషన్ లో విభజించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే పలు విభాగాల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరుగుతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది.

**నగర శివారు ప్రాంతంలోని విలీనమైన స్థానిక సంస్థలు :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సమీపంలోని పొలిమేరలో ఉన్న పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను మూడు నెలల క్రితం రేవంత్ సర్కార్ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విలీనం చేస్తున్న జీవో జారీ చేసింది. ఇందులో భాగంగా హైద్రాబాద్ శివారులోని బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట్, మీర్పేట్ కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని ప్రతిపాదిస్తున్నారు. దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్కేసర్, తూంకుంట, కొంపల్లి, దుండిగల్, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిబట్ల, తుక్కుగూడ, బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్, పోచంపల్లి, ఇబ్రహీంపట్నం, జల్పల్లి, పెద్ద అంబర్పేట, మేడ్చల్, సంగారెడ్డి, చేర్యాల, తూప్రాన్, నర్సాపూర్, శంకర్పల్లి, తుక్కుగూడ, గుండ్ల పోచంపల్లి, కొత్తూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉంది. వీటిని విలీనం చేసిన తర్వాత అన్ని కార్పొరేషన్లలోని ఒకే సంఖ్యలో జనాభా ఉండేలా డివిజన్లను పునర్విభజిస్తారు. ముంబై, ఢిల్లీలో ఎలా ఉంది? దేశంలోని ప్రధాన నగరాల్లో ముంబై, ఢిల్లీలో నగరాల్లో ఒకే కార్పోరేషన్లు ఉన్నాయి. ప్రజల సౌకర్యం కోసం జోన్ల పరిధిలోనే అధికారులు అనుమతులు జారీ చేస్తారు. ముఖ్యమైన అనుమతులను మున్సిపల్ కమిషనర్ ఇస్తారు. ప్రతీ చిన్న విషయానికి కమిషనర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు ఉండదు. ఇదే తరహాలోనే పరిపాలన సౌలభ్యం కోసం జోనల్ కమిషనర్లకు అధికారాలను అప్పగించాలని స్వచ్ఛంధ సంస్థలు కోరుతున్నాయి. ఈ దిశగా ఆలోచిస్తే ప్రయోజనం ఉంటుందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ అధ్యక్షులు ఎం. పద్మనాభరెడ్డి చెప్పారు.

**పట్టు కోసమా? :** జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలుగా విభజించడంలో రాజకీయంగా పట్టు సాధించడం కోసం ప్రతిపాదించారా అనే చర్చ కూడా ఉంది. గత ఏడాది నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు జీహెచ్‌ఎంసీ పరిధిలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా రాలేదు. జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలుగా విభజించి పట్టు సాధించాలనేది కాంగ్రెస్ సర్కార్ వ్యూహమేనని విపక్షాలు అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నా యి. హైద్రాబాద్లో ఫోర్త్ సిటీని అభివృద్ధి చేయాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది. హైద్రాబాద్ డెవలప్మెంట్ కోసం రూ. 10 వేల కోట్లను బడ్జెట్లో కేటాయించింది. భవిష్యత్తు అవసరాల కోసం జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలు చేయాలని ప్రతిపాదిస్తున్నామని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**పరిపాలనా సౌలభ్యం కోసమా? :** పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా హైదరాబాద్ మహానగరాన్ని రెండుగా విభజించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ముందుగా ఔటర్ రింగ్ రోడ్డులోని 27 మునిసిపాలిటీలను విలీనం చేయడం ద్వారా జిహెచ్ఎంసి ని విస్తరించాలని నిర్ణయించింది. దీనితో పాటు హచ్ఎండిఏ ప్రాంతాన్ని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి ) గ్రేటర్ సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిఎస్ఎంసి )లను విభజించే అంశం తెరపైకి వచ్చింది. ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారని ఒక సీనియర్ అధికారి తెలిపారు. దీనికి సంబంధించిన అధ్యయన బాధ్యతలను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కి అప్పగించారు.

**కేంద్ర నిధులను తెప్పించుకునే ప్రయత్నం :** దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ మహానగరం విశాలంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న జిహెచ్ఎంసి కార్పొరేషన్ ను నాలుగు కార్పొరేషన్లుగా విభజిస్తే కేంద్రం నుండి వచ్చే అధిక నిధులను సైతం తెచ్చుకునే అవకాశం ఉందన్నది అధికారుల మాట. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న జిహెచ్ఎంసి పరిధి 2000 చదరపు కిలోమీటర్లు ఉంటే నాలు కార్పొరేషన్ గా విస్తరిస్తే అది సుమారు 3000 చదరపు కిలోమీటర్ల పైగా ఉండే అవకాశం కనిపిస్తుంది. తద్వారా హైదరాబాద్ దేశంలో మరింత గుర్తింపు లభించే అవకాశం ఉంది.

**3 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం :**
జిహెచ్ఎంసి లో ప్రస్తుతం 150 డివిజన్లు ఉన్నాయి. 625 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసిన తర్వాత దానిని రెండు మహానగరాలుగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. జిహెచ్ఎంసి చుట్టూ ఉన్న ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, కంటోన్మెంట్ బోర్డు ప్రాంతం, 20 మునిసిపాలిటీలను కలిపితే, ఈ ప్రాంతం రెండు వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. ప్రస్తుతం 27 మునిసిపాలిటీల పాలక సంస్థల పదవీకాలం ముగిసింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగినా వీటికి ఎన్నికలు జరగవని మున్సిపల్ పరిపాలన శాఖ అధికారులు చెబుతున్నారు. అంటే జిహెచ్ఎంసి, డివిజన్లో విలీనం తర్వాతే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

**ఇలా ప్రసాదరావు కమిటీ సిఫార్సులు :** 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శివారు మునిసిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిహెచ్)లో విలీనం చేసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి )గా ఏర్పాటు చేసింది. అయితే, జిహెచ్ఎంసి భౌ గోళిక ఆకారం ఎలా ఉండాలి? దానికి ఎన్ని వార్డులు ఉండాలి? దానికి ఎంత మంది ఉద్యోగులు ఉండాలి? ప్రసాదరావు కమిటీ అప్పటి ప్రభుత్వానికి సమస్యలను అధ్యయనం చేసింది. జిహెచ్ఎంసి ని 50 సర్కిళ్లు, 10 జోన్లుగా విభజించాలని నివేదిక సమర్పించింది. కానీ జిహెచ్ఎంసి ప్రస్తుతం 30 సర్కిళ్లు, ఆరు జోన్లుగా విభజించబడింది. దీనితో ప్రస్తుత ప్రభుత్వం ప్రసాదరావు కమిటీ చేసిన సిఫార్సులను కూడా పరిశీలిం చాలని భావిస్తున్నట్లు తెలిసింది.



**కొత్త కార్పొరేషన్లలో 100 వార్డులు, ఒక్కొక్కటి 25 సర్కిల్లు? :** 2016లో వార్డుల విభజన అశాస్త్రీయంగా జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఒక వార్డులో 40 వేల మంది ఓటర్లు ఉంటే మరొక వార్డులో 90 వేల మంది ఓటర్లు ఉన్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో జనాభా, ఓటర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకంగా విభజన జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు తెలిసింది. ఏ ఒక్క పార్టీకి ప్రయోజనం చేకూర్చని విధంగా, రాజకీయాలకు తావులేని విధంగా కార్పొరేషన్లను విభజించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు పలువురు అధికారులు చెబుతున్నారు. దీనితో, 'ఏఎస్కెఐ' అధికారులు చేస్తున్న అధ్యయనాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారని భావిస్తున్నారు. దీని ప్రకారం జిహెచ్ఎంసి లో 27



మునిసిపాలిటీలను విలీనం చేసిన తర్వాత జిహెచ్ఎంసి , జిఎస్ఎంసి )గా రెండు మహానగరాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. జిహెచ్ఎంసి )లో 100 వార్డులు, 25 సర్కిళ్లు, ఐదు జోన్లు, జిఎస్ఎంసి లో 100 వార్డులు, 25 సర్కిళ్లు, 5 జోన్లను ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 10, 2026న జిహెచ్ఎంసి పాలకమండలి పదవీకాలం ముగిసే నాటికి మునిసిపాలిటీల విలీనం, కార్పొరేషన్ల విభజన తుది రూపం దాల్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**

## హైద్రాబాద్ మున్సిపల్ చరిత్ర



1869లో అప్పటి నిజాం ప్రభుత్వం మున్సిపాలిటీ వ్యవస్థను తీసుకు వచ్చింది. హైద్రాబాద్, ఛాదర్ ఘాట్ రెండు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. హైద్రాబాద్లో 4, చాదర్ ఘాట్లో ఐదు డివిజన్లు ఉండేవి.

1886లో ఛాదర్ ఘాట్ మున్సిపాలిటీ కార్పోరేషన్గా మారింది. అప్పట్లో 3.5 లక్ష జనాభా ఉంది. దీని విస్తీర్ణం 55 చదరపు కిలోమీటర్లు.

1921 నాటికి ఇదే హైద్రాబాద్ 84 చదరపు కి.మీ విస్తరించింది.

1933లో చాదర్ ఘాట్ కార్పోరేషన్ను హైద్రాబాద్లో కలిపి హైద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ని ఏర్పాటు చేశారు. 1945 లో సికింద్రాబాద్ మున్సిపాలిటీకి 1950లో సికింద్రాబాద్కు కార్పోరేషన్ హెూదా కల్పించారు. 1951 నుంచి 1954 వరకు హైదరాబాద్ కార్పోరేషన్కు మాడపాటి హనుమంత రావు తొలి మేయర్గా పనిచేశారు. 1955లో హైద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టం ద్వారా హైద్రాబాద్, సికింద్రాబాద్ మున్సిపాలిటీలను కలిపి మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైద్రాబాద్గా మార్చారు.

1956లో ఎంసీహెచ్ పరిధిలో నాలుగు జోన్లు, 7 సర్కిళ్లు ఉండేవి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 2004లో బాధ్యతలు చేపట్టారు. ఈ సమయంలో శివార్లలోని మున్సిపాలిటీలను ఎంసీహెచ్లలో విలీనం చేసి గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అంటే జీహెచ్‌ఎంసీగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో భాగంగానే ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాలోని ఎల్బీ నగర్, గడ్డి అన్నారం, ఉప్పల్, మల్కాజిగిరి, కాప్రా, అల్వాల్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, రామచంద్రాపురం, పటాన్చెరు మున్సిపాలిటీలను ఎంసీహెచ్లో విలీనం చేశారు. వీటితో పాటు శంషాబాద్, సాతమరాయ్, జల్పల్లి, మామిడిపల్లి, మంఖల్, అల్మాస్గూడ, శారదానగర్, రావిరాల గ్రామ పంచాయితీలు కూడా ఎంసీహెచ్లో భాగమయ్యాయి.

2005 లో అప్పటి ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే అప్పట్లో న్యాయపరమైన ఇబ్బందులు వచ్చాయి. ఈ సమస్యలను పరిష్కరించింది వైఎస్ఆర్ సర్కార్. లీగల్ సమస్యలు పరిష్కరించిన తర్వాత 2007 ఏప్రిల్ 16న జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేస్తూ జీవో జారీ అయింది. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు 2026లో జరుగుతాయి. అయితే ఆ లోపుగా కార్పోరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేయాలి. జీహెచ్‌ఎంసీని నాలుగు భాగాలుగా విభజించేందుకు డ్రాఫ్ట్ తయారు చేయాలి. అసెంబ్లీలో ఆమోదం పొందాలి. ఇదంతా జరగడానికి సమయం పడుతుంది. ఎన్నికలలోపుగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. అయితే దీనికి న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండాలి. అలా జరిగినప్పుడే నిర్ణీత సమయంలోపుగా ప్రక్రియ సజావుగా పూర్తి అవుతుంది.

## పాక్ గడ్డపై భారత జాతీయ గీతం

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్లో జరుగుతోంది. భారత్ మాత్రం ఆ దేశంలో ఆడటం లేదు. దుబాయ్ వేదికగా భారత్ తన మ్యాచ్లు ఆడుతోంది. అయినా పాకిస్థాన్ గడ్డపై మన భారత జాతీయ గీతం వినిపించింది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.
క్రికెట్ మ్యాచ్ సందర్భంగా టాస్ వేసిన తర్వాత కాసేపటికి మ్యాచ్ మొదలయ్యే ముందు ఆయా దేశాల గీతాలను ఆలపిస్తారు. ఇది ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయం. ఇప్పుడు పాకిస్థాన్లో భారత్ ఆడకపోయినా మన జాతీయ గీతం ఎందుకు ఆలపించారనే అనుమానం వస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బిలో రెండో మ్యాచ్ ఇవాళ ఆస్ట్రేలియా ఇంగ్లండ్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. లాహోర్లోని గడాఫీ స్టేడియంలో ఈ మ్యాచ్ ప్రారంభమైన టైంలో భారత జాతీయ గీతం ప్లే చేశారు. ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభమయ్యే ముందు బ్యాటింగ్ చేసే జట్టు జాతీయ గీతం ప్లే అవుతుంది. అంటే ఇక్కడ



గడాఫీ స్టేడియంలో ఇంగ్లండ్ జాతీయ గీతం ప్లే అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా జాతీయ గీతం ప్లే అవుతుందని అంతా అనుకున్నారు. కానీ భారత జాతీయ గీతం ప్లే అయింది. రెండు మూడు సెకన్ల తర్వాత తేరుకున్న నిర్వాహకులు దాన్ని తీసేసి ఆస్ట్రేలియా జాతీయ గీతం ప్లే చేశారు. ఇప్పుడు ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

## భారత్ను ఇబ్బంది పెట్టే స్పిన్నర్ పాక్లో లేడు

**మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్**



గత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్లో భారత్ ను పాక్ ఓడించి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఇరు జట్లు తలపడేం దుకు సిద్ధమవుతున్నాయి. ఆదివారం దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఇప్పటికే తొలి మ్యాచ్లో ఓడిన పాక్కు ఈ మ్యాచ్ అత్యంత కీలకం. భారత్ కూడా వరుసగా రెండో విజయం సాధించి సెమీస్ బెర్తును ఖాయం చేసుకోవాలని భావిస్తోంది. జట్టుపరంగా పాక్తో పోలిస్తే భారత్ చాలా బలంగా ఉందని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. పాకిస్థాన్లో కనీసం ఒక్క సరైన స్పిన్నర్ లేడని వ్యాఖ్యానించాడు.

**చిరకాల ప్రత్యర్థితో పోరు.. ఈసారి ఆ లెక్క సరి చేస్తారా..? :** "భారత్ జట్టుకు పాకిస్థాన్ ఏ స్థాయిలోనూ దగ్గరగా లేదు. ఇటీవల ఐసీసీ ట్రోఫీల్లో పాక్పై టీమ్ఇండియా ఆధిపత్యం ప్రదర్శించింది. గతంతో పోలిస్తే ఇప్పుడు పాక్ మరింత బలహీనంగా ఉంది. కీలకమైన పోరులో మెరిసేందుకూ అక్కడేమీ లేదు. ఇరుదేశాల క్రికెట్ అభిమానులను అడిగితే కచ్చితంగా దా యా దుల పోరే అత్యుత్తమమని చెబుతారు. కానీ, క్వాలిటీపరంగా ఇంగ్లండ్ – ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఇంకాస్త బెటర్. కానీ, భారత్ – పాక్ మ్యాచ్ కోసమే చాలామంది ఎదురుచూస్తుంటారు. క్రికెట్ ఫ్యాన్స్కు సండే ఫీవర్ రావడం ఖాయం" అని మంజ్రేకర్ తెలిపాడు.

**అబ్రార్ ఒక్కడే స్పెషలిస్ట్ :** "పాకిస్థాన్ జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్గా అబ్రార్ మాత్రమే ఉన్నాడు. దుబాయ్ పిచ్పై నెట్టుకురావడం కష్టమే. సల్మాన్ అఘా లేదా ఖుష్దిల్ షా కూడా స్పిన్ వేయగలరు. కానీ, భారత బ్యాటర్లను ఇబ్బందిపెట్టేంత కాదనేది నా అభిప్రాయం. పేస్ ప్రభావం కూడా ప్రారంభంలోనే ఉంటుంది తప్ప.. మ్యాచ్ ఆసాంతం ప్రభావం చూపించదు. ఈవిషయంలో టీమ్ఇండియా మెరుగైన పరిస్థితుల్లోనే ఉంది" అని మంజ్రేకర్ వెల్లడించాడు.

# నేడు భారత్ vs పాకిస్థాన్ పోరు

ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతూ ఫ్యాన్స్కు అసలైన క్రికెట్ మజాను అందిస్తున్న టీమ్లు భారత్ – పాకిస్థాన్. ఇప్పుడు మరోసారి ఢీకొట్టేందుకు సిద్ధమయ్యాయి దాయాది టీమ్లు. ఛాంపియన్స్ ట్రోఫీ లో దుబాయ్ వేదికగా ఆదివారం ఈ మ్యాచ్ జరగనుంది. ఇటు భారత్తైనా.. అటు పాక్తైనా ఆయా జట్ల అభిమానులు భారీ అంచనాలే పెట్టుకుంటారు. ఇరు జట్లలోనూ మ్యాచ్ విన్నర్లకు కొదవేం లేదు. మరి ఆ గేమ్ ఛేంజర్స్పై ఓ లుక్కేద్దాం.

**భారత ఓపెనర్లు vs పాక్ తొలి స్పెల్ పేసర్లు**

దుబాయ్ పిచ్ ఆరంభంలో ఫాస్ట్ బౌలింగ్కు అనుకూలంగా ఉంటుంది. ఇప్పటికే బంగ్లాదేశ్తో మ్యాచ్లో భారత పేసర్లు షమీ, హర్షిత్ నిరూపించారు. ఇప్పుడు పాక్తో మ్యాచ్లోనూ టీమ్ఇండియా ఓపెనర్లకు కఠిన సవాల్ తప్పదు. రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ మంచి ఫామ్లోనే ఉన్నారు. అయితే, పాక్ పేసర్లు షహీన్ షా అఫ్రిది, నసీమ్ షా నుంచి ప్రతిఘటన తప్పదు. వన్డేల్లో షహీన్ బౌలింగ్లో రోహిత్ (%–శీఘ్రత్ వ్యూహంతో%) రెండుసార్లు ఔటయ్యాడు. 56 బంతులు ఎదుర్కొని కేవలం 48 పరుగులే చేశాడు. ఈసారి మాత్రం షహీన్పై రోహిత్ ఆధిపత్యం ప్రదర్శించాలనేది భారత అభిమానుల ఆకాంక్ష.

**కోహ్లీ %‌vs% రవూఫ్, అబ్రార్ :** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఇప్పుడు ఫామ్ సమస్యగా మారింది. ఇంగ్లండ్తో వన్డే సిరీస్లో హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్లో బంగ్లాపై 22 పరుగులు చేశాడు. కానీ, అందుకోసం 38 బంతులు తీసుకోవడం గమనార్హం. ఇక్కడా ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసినట్లు అనిపించలేదు. స్పిన్ బౌలింగ్లోనే పెవిలియన్కు చేరాడు.

ఇక పాకిస్థాన్తో కోహ్లీకి ఇద్దరి నుంచి ముప్పు తప్పదు. అందులో ఒకరు హారిస్ రవూఫ్ కాగా.. మరొకరు అబ్రార్ అహ్మద్. వీరిలో హారిస్ పేసర్ కాగా, అబ్రార్ మాత్రం ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్. రవూఫ్పై వన్డేల్లో విరాట్కు పెద్దగా గణాంకాలు లేవు. కానీ, టీ20ల్లో మాత్రం కోహ్లీదే ఆధిపత్యం. పొట్టి ఫార్మాట్లో 32 బంతుల్లో 42 పరుగులు రాబట్టాడు. ఇక స్పిన్కు ఆడటంలో విరాట్ ఇబ్బందిపడుతున్న సంగతి తెలిసిందే. భారత్కు కొత్త స్పిన్నర్ అయిన అబ్రార్ను ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారనుంది. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ కూడా పాక్ పేస్ను ఎదుర్కొని పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. స్కోరు బోర్డుపై భారీగా పరుగులు ఉంటే భారత బౌలింగ్ విభాగంపై పెద్దగా ఒత్తిడి లేకుండా ఉంటుంది.





**రిజ్వాన్ – బాబర్ vs షమీ–హర్షిత్**

కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ పాకిస్థాన్ జట్టుకు ఆయువుపట్టులాంటోళ్లు. బాబర్ ఓపెనర్ కాగా.. రిజ్వాన్ వన్డౌన్లో వస్తాడు. వీరిద్దరిని త్వరగా ఔట్ చేస్తే భారత్ పైచేయి సాధించడం చాలా ఈజీ. ఆ బాధ్యతను తొలి స్పెల్ వేసే మహ్మద్ షమీ, హర్షిత్ రాణా తీసుకోవాలి. బంగ్లాదేశ్పై స్వల్ప వ్యవధిలోనే వికెట్లు తీసి భారత్కు మంచి ఆరంభమే ఇచ్చారు. బాబర్ గత మ్యాచ్లో హాఫ్ సెంచరీ సాధించిన విషయాన్ని మరిచిపోకూడదు. ఎక్కువ బంతులు తీసుకున్నప్పటికీ.. ఇతర టాప్ ఆర్డర్ బ్యాటర్లతో పోలిస్తే మెరుగ్గానే ఆడేశాడు. భారత్ అంటే రిజ్వాన్, బాబర్ ఇంకాస్త నిలకడగా ఆడేందుకు ప్రయత్నిస్తారు.

**పాక్ మిడిలార్డర్ vs టీమ్ఇండియా స్పిన్**

బంగ్లాదేశ్తో మ్యాచ్లో 35/5 స్కోరుతో టాప్ ఆర్డర్ వెన్నువిరిచిన భారత బౌలర్లు.. ఆ తర్వాత పట్టు వదిలారు. అయితే క్యాచ్లు, స్టంపింగ్ మిస్ కావడం వల్ల అలా జరిగిందని అనుకున్నా.. మిడిలార్డర్ బ్యాటర్లో సెంచరీ చేయించడం మాత్రం సరికాదనే భావన అభిమానుల్లో ఉంది. అతడే రాణించకపోతే లక్ష్య ఛేదన ఇంకాస్త ముందే ముగిసేది. నెట్ రన్రేట్ విషయంలో చాలా మెరుగ్గా ఉండేవాళ్లం. ఇప్పుడు పాకిస్థాన్తో పోరులోనూ మిడిలార్డర్పై దృష్టి పెట్టాలి. మరీ ముఖ్యంగా ఖుష్దిల్ షా, సల్మాన్ అఘా వంటి ప్లేయర్లు న్యూజిలాండ్పై మంచి ఇన్నింగ్స్ ఆడారు. జట్టును గెలిపించలేకపోయినా ఓటమి అంతరాన్ని బాగా తగ్గించారు. వీరిపై భారత స్పిన్నర్లు కుల్దీప్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ దృష్టిసారించాల్సిందే. ఏమాత్రం పట్టు విడిచినా ఫలితంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం లేకపోలేదు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ను రఫ్ఫాడించిన టాప్-5 భారత బ్యాటర్లు

ఫిబ్రవరి 23, ఆదివారం దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్లో భారత్–పాకిస్తాన్ తలపడేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య జరిగిన మ్యాచ్లు అనేక చిరస్మరణీయ క్షణాలను అందించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కూడా దీనికి మినహాయింపు కాదు. ఉత్కంఠభరితమైన ఛేజింగ్ నుండి ఆధిపత్య ప్రదర్శనల వరకు, ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్లో భారత బ్యాటర్లు తరచుగా పాకిస్తాన్ ను రఫ్ఫాడించారు. మరి ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో పాకిస్తాన్పై అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్లు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం.

**1. రాహుల్ ద్రవిడ్**

భారత మాజీ కెప్టెన్, బ్యాటింగ్ లెజెండ్ రాహుల్ ద్రవిడ్ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్తో రెండు మ్యాచ్లు మాత్రమే ఆడాడు. కానీ, పాక్ పై అత్యధిక పరుగులు చేసిన భారత ప్లేయర్ గా ఉన్నాడు. ద్రవిడ్ 71.50 సగటుతో రెండు అర్ధ సెంచరీలతో 143 పరుగులు చేశాడు. 2009లో లో జరిగిన మ్యాచ్ లో 103 బంతుల్లో 76 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. మరో ఎండ్ లో వికెట్లు పడుతుంటే ద్రవిడ్ వికెట్ కాపాడుకుంటూ పరుగులు చేశాడు. అయితే, పాకిస్తాన్ నిర్దేశించిన 303 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా 248 పరుగులకు ఆలౌట్ అయింది.





**2. శిఖర్ ధావన్ :** ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లలో శిఖర్ ధావన్ అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ గా ఉన్నాడు. గబ్బర్ 33 మ్యాచ్లో 45.66 సగటుతో 137 పరుగులు చేశాడు. అందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. 2017లో అతని అత్యుత్తమ ప్రదర్శన 65 బంతుల్లో 68 పరుగులు చేశాడు. రోహిత్ శర్మతో కలిసి 136 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యంతో భారత్ 50 ఓవర్లలో 319/3 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో భారత బౌలర్ల ధాటికి పాకిస్తాన్ 164 పరుగులకే ఆలౌట్ అయింది.



**3. విరాట్ కోహ్లీ :** ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్పై అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్ గా భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఉన్నాడు. భారత మాజీ కెప్టెన్ కోహ్లీ 4 మ్యాచ్లో 62 సగటుతో 124 పరుగులు చేశాడు. అందులో ఒక హాఫ్ సెంచరీ కూడా ఉంది. 2017లో కోహ్లీ అత్యుత్తమ ఇన్నింగ్స్ ను ఆడాడు. 68 బంతుల్లో 119.11 స్ట్రైక్ రేట్తో 81 పరుగులతో అజేయంగా నిలిచాడు. యువరాజ్ సింగ్ (32 బంతుల్లో 53 పరుగులు)తో కలిసి కోహ్లీ 93 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 319/3 భారీ స్కోరు చేసింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్పై అత్యధిక పరుగులు చేసిన రాహుల్ ద్రవిడ్ రికార్డును కోహ్లీ అధిగమించే ఛాన్స్ వుంది.

**4. రోహిత్ శర్మ :** ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్పై అత్యధిక పరుగులు చేసిన భారత ప్లేయర్ల లిస్టులో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఉన్నారు. హిట్ మ్యాన్ మూడు మ్యాచ్లో 36.33 సగటుతో ఒక హాఫ్ సెంచరీతో 109 పరుగులు చేశాడు. 2017లో





రోహిత్ 91 పరుగుల ఇన్నింగ్స్ తో భారత్ 50 ఓవర్లలో 319/3 పరుగులు చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ బ్యాట్ పవర్చేస్తే రాహుల్ ద్రవిడ్ రికార్డును బద్దలు కొట్టే ఛాన్స్ వుంది.

**5. హార్దిక్ పాండ్యా**

ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో భారత బ్యాటర్లలో అత్యధిక పరుగులు చేసిన టాప్–5 ప్లేయర్లలో స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా ఉన్నారు. 2017లో తన టోర్నమెంట్ అరంగేట్రంతో పాటు మొత్తంగా పాక్ పై రెండు మ్యాచ్లో 96 సగటుతో రెండు అర్ధ సెంచరీలతో సహా 96 పరుగులు చేశాడు. 2017 ఫైనల్లో భారత్ 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 43 బంతుల్లో 76 పరుగుల సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, హార్దిక్ ప్రయత్నం ఫలించలేదు, ఎందుకంటే భారత జట్టు 158 పరుగులకే ఆలౌట్ అయి 180 పరుగుల తేడాతో ఓడిపోయింది.




# భారత్ చేతిలో ఓడితే పాకిస్థాన్ ఇంటికే



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా ఋుధవారం హై వోల్టేజ్ మ్యాచ్ జరగబోతోంది. గ్రూప్ %–% ఏ లోని భారత్ %–% పాకిస్తాన్ మధ్య జరగబోయే ఈ మ్యాచ్ పై క్రీడాభిమానులలో ఎంతో ఆసక్తి నెలకొంది. క్రికెట్ ఫ్యాన్స్ కి అసలైన కిక్ ఇచ్చే ఈ మ్యాచ్ రేపు దుబాయ్ వేదికగా మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభం కానుంది. టాస్ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుంది. ఈ ఆసక్తికర పోరును టీవీలో తిలకించేందుకు మీరు స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్ లో లైవ్ ద్వారా చూడవచ్చు.
ఇక టీవీలో చూడడానికి వీలుకాని వాళ్లు మొబైల్ లో జియో హాట్ స్టార్ యాప్ లో చూడవచ్చు. ఈ ఐసీసీ టోర్నీలో టీమ్ ఇండియాకి.. పాకిస్తాన్ జట్టుపై తిరుగులేని రికార్డ్ ఉంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో భారత జట్టును చిత్తు చేసిన పాకిస్తాన్.. ఆ తరువాత 2021 టీ–20 వరల్డ్ కప్ లోను ఇండియా పై ఘన విజయం అందుకుంది. ఈ రెండు మ్యాచ్ లలోనూ విరాట్ కోహ్లీయే టీమ్ ఇండియా కెప్టెన్.

2021 టీ–20 వరల్డ్ కప్ లో ఇండియా పై విజయం తర్వాత.. 2022 టీ–20 వరల్డ్ కప్ లో ఇండియా.. పాకిస్తాన్ జట్టును ఓడించి రివెంజ్ తీర్చుకుంది.ఇక చాలాకాలం తర్వాత ఇప్పుడు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ ఇరు జట్లు మళ్లీ తలపడబోతున్నాయి. ఇక ఈ టోర్నీలో టీమిండియా తన మొదటి మ్యాచ్ నీ విక్టరీతో మొదలుపెట్టింది.
ఈ టోర్నీలో రెండవ మ్యాచ్ లో ఇండియా – బంగ్లాదేశ్ మధ్య జరిగిన పోరులో టీమిండియా.. బంగ్లాదేశ్ ని ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. ఇక తన తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పాకిస్తాన్ కి.. భారత్ తో జరిగే మ్యాచ్ లో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మ్యాచ్ లో అతిథ్య జట్టు ఓడిపోతే టోర్నీ నుండి దాదాపు నిష్క్రమించినట్లే. ఒకవేళ భారత్ ఓడితే న్యూజిలాండ్ తో మార్చ్ 2 న జరిగే మ్యాచ్.. భారత్ కి కీలకంగా మారుతుంది. పాయింట్ల పట్టికలో టాప్ 2 లో ఉండే జట్టు మాత్రమే క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం గ్రూప్ – ఏ లో న్యూజిలాండ్ మొదటి స్థానంలో ఉండగా.. టీమ్ ఇండియా టాప్ 2 లో ఉంది.
ఇక వన్డే క్రికెట్ లో ఇటీవల గణాంకాలను పరిశీలిస్తే.. భారత్ పై పాకిస్తాన్ తేలిపోతుందన్నది స్పష్టంగా తెలుస్తోంది. 2010 నుండి చూస్తే ఇరుజట్ల మధ్య 12 వన్డేలు జరిగాయి. ఇందులో 12 మ్యాచ్లలో భారత్ విజయం సాధించింది. నాలుగు ఇంటిలో భారత్ ఓడిపోగా.. మరో మ్యాచ్ రద్దయింది. ఇక ఓవరాల్ గా వన్డే రికార్డును చూస్తే పాకిస్తాన్ పై చేయి గానే కనిపిస్తోంది. ఇరుజట్ల మధ్య ఓవరాల్ గా 135 వన్డేలు జరగగా.. వీటిలో 73 వన్డేలలో పాకిస్తాన్ గెలుపొందింది. 57 మ్యాచ్ లలో టీమిండియా గెలుపొందింది. అయితే ఇదంతా గత కాలపు ఘనతలే. ప్రస్తుతం పాక్ పరిస్థితి అంతగా లేదు.
ఇక ఐసీసీ టోర్నీల విషయానికి వస్తే పాకిస్తాన్ కాస్త పై చేయిగానే నిలిచింది. ఐసీసీలలో ముఖాముఖి పోరులో 3 %–% 2 తో పాకిస్తాన్ ముందంజలో నిలిచింది. దీంతో ఆదివారం జరగబోయే మ్యాచ్ లో గెలిచి.. లెక్క సరిచేయడంతో పాటు టోర్నీ నుంచి పాకిస్తాన్ ని బయటకు గెంటేయాలని భారత్ పట్టుదలగా ఉంది.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
ఆదివారం
23 ఫిబ్రవరి 2025



# సూర్య సినిమా

## తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ రుచిచూపిన మహానుభావుడు కోడి రామకృష్ణ

తెలుగు సినిమా చరిత్రలో అనేక మంది దర్శకులు, నిర్మాతలు, కళాకారులు తమ అద్వితీయ కృషితో సినిమా ప్రపంచాన్ని మార్చి, వినోదం, సందేశాలను ప్రేక్షకులకు అందించారు. అటువంటి మహనీయులలో కోడి రామకృష్ణ ఒకరు. ఆయన తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ అనే కొత్త డైమెన్షన్ ను తీసుకువచ్చి, సినిమా ప్రపంచాన్ని ఎప్పటికీ మార్చివేసిన దర్శకుడు. ఈరోజు తెలుగు సినిమా స్థాయి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది అంటే అది ఆరోజు అయన వేసిన పునాదే.. అలాంటి ఆహానియుడి గురించి ఒక్క సారి అయన 6 వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకుందాం. కోడి రామకృష్ణ 1949 జూలై 23న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించారు. ఆయన తన కెరీర్ ను ఒక అసోసియేట్ డైరెక్టర్‌గా ప్రారంభించారు, కానీ కొంత కాలానికే దర్శకత్వం వైపు మళ్లించకున్నారు. ఆయనకు సినిమాటిక్ టెక్నిక్స్ %డ% స్టోరీ టెల్లింగ్ పై గాఢమైన అవగాహన, ప్యాషన్ ఉండేది. అదే ఆయనను తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా మార్చింది. కోడి రామకృష్ణ అత్యంత ముఖ్యమైన కృషి అనేది తెలుగు సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్‌ను పరిచయం చేయడం. ఆ కాలంలో భారతీయ సినిమా ప్రపంచంలోనే విజువల్ ఎఫెక్ట్స్ అనేది చాలా కొత్త, పెద్దగా ఎవరు కూడా అన్వేషించబడని రంగం. కానీ కోడి రామకృష్ణ గారు ఈ టెక్నాలజీని తెలుగు సినిమాకు తీసుకువచ్చి, దానిని ఒక కళారూపంగా మార్చారు. ఈరోజు ఎఫెక్ట్స్ 25th క్రాఫ్ట్‌గా మారింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రాలు విజువల్ ఎఫెక్ట్స్ ను ఉపయోగించి, ఆయన చేసిన ఫాంటసీ ఫిలిమ్స్ అమ్మోరు, దేవి, దేవుళ్ళు, అంజి, అరుంధతి ఇలా ఒక్కో సినిమా ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేసాయి.



## టెక్నికలీ టాప్ నాచ్ ఫిల్మ్ 'శబ్దం'



'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ తో సినిమాపై క్యురియాసిటీ పెంచాయి. ఈ సినిమా ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ.. ఆది నాకు 'నిన్ను కోరి' సినిమా నుంచి ఫ్రెండ్. ఆ తర్వాత ఇంకా ఎక్కువ క్లోజ్ అయ్యారు. ఇప్పుడైతే ఫ్యామిలీ అయిపోయాడు. తనకి చాలా మొహమాటం. ఎప్పుడు ఏదీ అడగడు. ఫస్ట్ టైం 'శబ్దం' గురించి ఇక్కడికి రమ్మని అడిగాడు. ఈ సినిమాపై తను ఎందుకు అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాడో నాకు తెలుసు. ఈ సినిమా ఆల్రెడీ చూశాను. ఇది టెక్నికలీ చాలా రోజుల తర్వాత చూసిన టాప్ నాచ్ ఫిల్మ్. సినిమాలో సర్ ప్రైజ్ అయిన విషయాలు చాలా వున్నాయి. సౌండ్ ఒక వెపన్ అని ఒకరకమైన కొత్త యాంగిల్ ని సినిమాలో చూపించారు. సౌండ్ మిక్సింగ్ టీం అందరికీ హ్యాట్సప్. నాకు వైశాలి పాటలు చాలా ఇష్టం.

## ఆగస్టు 1న వరల్డ్ వైడ్ 'మిరాయ్'

హీరో తేజ సజ్జా దేశంలో సూపర్ హీరో స్టయిల్ రీడిఫైన్ లక్ష్యంతో ఉన్నారు. హను-మాన్ సినిమా పాన్ ఇండియా అఖండ విజయంతో దూసుకుపోతున్న తేజ, తన నెక్స్ట్ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్'తో మరోసారి అందరినీ అలరించబోతున్నారు. ఈ పాన్-ఇండియా యాక్షన్-అడ్వెంచర్ చిత్రంలో తేజసజ్జా సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నాడు, ఈ పాత్ర సూపర్ హీరో స్టయిల్‌లో ఎక్సయిటింగ్, డైనమిక్‌గా వుండబోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2D మరియు 3D ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు దగ్గరగా వస్తున్నందున మిరాయ్ ఫెస్టివల్ స్పిరిట్ ని క్యాపిటలైజ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది.



## "ఆర్టిస్ట్" బ్యూటిఫుల్ మెలోడీ



సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "ఆర్టిస్ట్". ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. "ఆర్టిస్ట్" మూవీ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'ఓ ప్రేమ ప్రేమ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'ఓ ప్రేమ ప్రేమ..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా.. రాంబాబు గోసాల మంచి లిరిక్స్ అందించారు. రమ్య బెహర ఆకట్టుకునేలా పాడారు. 'ఓ ప్రేమ ప్రేమ..' పాట ఎలా ఉందో చూస్తే... జారే కన్నీరే అడుగు తుందా ..నేరం ఏముందో చెప్పమంటూ.. నా ప్రేమే ఇలా ఓ ప్రశ్న య్యేనా ..నా మౌనం ఇలా ఈ బదులిచ్చేనా..అంటూ ఎమోషనల్ గా సాగుతుందీ పాట. ఒక వినూత్నమైన ప్రేమ కథతో "ఆర్టిస్ట్" సినిమా రూపొందుతోంది.

## 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్ లాంచ్



తెలుగు సినిమాపై, ఆ మాటకొస్తే భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేసిన హీరో మెగాస్టార్ చిరంజీవి. చిత్రసీమలోకి రావడానికి ఎంతో మందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారు. అటువంటి స్ఫూర్తిప్రదాత చేతుల మీదుగా 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ లాంచ్ జరిగింది. ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్ళు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ - ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. డిసెంబర్ 18న ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి" అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.




పీపుల్స్ స్టార్ సందీప్‌కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావురమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సందీప్ కిషన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**మజాకా ఫస్ట్ టైం మీరు చేస్తున్న కామెడీ రోల్ అనుకోవచ్చా?**

కామెడీ సినిమాలు గతంలో చేశాను. బీరువాలో నా క్యారెక్టర్ కి ఫుల్ లెంత్ కామెడీ టింజ్ వుంటుంది. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ కామెడీ సినిమానే కానీ అందులో నా క్యారెక్టర్ టెన్షన్‌లో వుంటుంది. మజాకా మాత్రం నేను చేసిన ఫుల్ లెంత్ కామెడీ ఎంటర్టైనర్. క్యారెక్టర్ చాలా ఎనర్జిటిక్ గా వుంటుంది.

**రావు రమేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

చాలా బాగా అనిపించింది. మా కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వర్క్ అవుట్ అయ్యింది. ఆయన చాలా మంచి సినిమాలు చేశారు. ఈ సినిమా కూడా నటుడిగా ఆయకి ఇంకా రెస్పెక్ట్‌ని తీసుకొస్తుందని నమ్ముతున్నాను.

**ఇందులో మీ క్యారెక్టర్ గురించి చెప్పండి ?**

నా క్యారెక్టర్ పేరు కృష్ణ. నేను నాన్న ఒకే ఇంట్లో బ్యాచిలర్స్‌గా బ్రతుకుతుంటాం. మమల్ని ఎవరూ పండగలకి పబ్బాలకి పిలవరు. కలిసి తాగిపోడిపోయే తండ్రి కొడుకులంగా కనిపిస్తాం. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు వుంటాయి. చాలా ఫన్ ఎంటర్ టైన్మెంట్ వుంటుంది. మజాకా క్లీన్ కామెడీ ఎంటర్ టైనర్.

## "అందెల రవమిది" టీజర్

ఇంద్రాని దవులూరి ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా అందెల రవమిది. ఈ చిత్రాన్ని శివ భట్టిప్రోలు సమర్పణలో నాట్యమార్గం ప్రొడక్షన్స్ ఇంద్రాని దవులూరి నిర్మిస్తున్నారు. విక్రమ్ కొల్లూరు, తనికెళ్ల భరణి, ఆదిత్య మీనన్, జయలలిత, ఆది లోకేష్, ఐడీ పీఎల్ నిర్మల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే డీసీ సౌత్ ఫిలిం ఫెస్టివల్ లో బెస్ట్ డెబ్యూ ఫిలిం, ఇండియా ఇండిపెండెంట్ ఫిలిం ఫెస్టివల్‌లో బెస్ట్ వుమెన్ మేడ్ ఫిలిం, గ్లోబల్ ఇండియా ఇంటర్నేష నల్ ఫిలిం ఫెస్టివల్‌లో బెస్ట్ డైరెక్టర్‌గా పలు పురస్కారాలు గెల్చుకోవడం విశేషం. అందెల రవమిది సినిమా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హరీశ్ శంకర్ మాట్లాడుతూ - ఇంద్రాని దవులూరి కుటుంబంతో నాకు మంచి అనుబంధం ఉంది. వారు అమెరికాలో స్థిరపడ్డారు. మన కళలు, సంస్కృతీ సంప్రదా యాల మీద ఇంద్రానికికి ఎంతో మక్కువ. ఆ ఇష్టంతోనే యూఎస్‌లో పిల్లలకు క్లాసికల్ డ్యాన్స్‌లు నేర్పిస్తుంటారు. హద్దులు దాటుతున్న కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమాలు వస్తున్న ఈ ట్రెండ్ లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా మన కల్చర్ ను తెలియజెప్పాలనే ప్రయత్నంతో అందెల రవమిది చిత్రాన్ని రూపొందించారు.



## 'కోర్ట్' సినిమా తీసినందుకు చాలా గర్వపడుతున్నాను



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హెూలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ కి మూవీ ప్రెజంటర్ నేచరల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. వీళ్ళందరితో 'కోర్టు' సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి. (నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్‌గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్ లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి'అన్నారు.

## 'ఓదెల 2' జీవితంలో ఒకేసారి వచ్చే గొప్ప అదృష్టం

'ది అల్టిమేట్ బ్యాటిల్ బిట్వీన్ గుడ్ %డ% ఈవిల్'- తమన్నా భాటియా, అశోక్ తేజ, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బిగ్ బడ్జెట్ మల్టీలింగ్వెల్ ఫిల్మ్ 'ఓదెల 2' థ్రిల్లింగ్ టీజర్ మహా కుంభమేళాలో లాంచ్ తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో బోల్డ్ న్యూ క్యారెక్టర్ పోషిస్తున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తుంది. ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో చిత్ర యూనిట్ బోట్‌లో ప్రయాణించి త్రివేణి సంగమం వద్ద నాగసాధువుల సమక్షంలో టీజర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. చీకటి, కాంతి యొక్క పురాతన శక్తులు ఢీకొనే ప్రపంచం నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ టీజర్, సూపర్ నేచురల్ రోలర్‌కోస్టర్ రైడ్‌గా అద్భుతమైన కథనాన్ని ప్రజెంట్ చేసింది. ఈ సినిమా ప్రధాన సంఘర్షణ ఒక రాక్షస శక్తి తిరిగి రావడం నుండి పుడుతుంది, దాని మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని, ప్రపంచాన్ని అల్లోకల్లోలం చేయాలని చేయాలని నిశ్చయించుకుంది. తమన్నా భాటియా పోషించిన దైవిక నాగ సాధువు పాత్ర చీకటిని ఎదుర్కోవడానికి, మంచి రక్షించదానికి ముందుకు అడుగులు వేస్తుంది.



## "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్

ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్‌తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ - మహిళల గురించి ఒక మంచి కథతో "నారి" సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని మావిచిగురు, శుభలగ్నం లాంటి మూవీస్ తో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. అలాగే మా సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం మూవీస్ లో నటించారు. "నారి" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్ కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ -మా "నారి" సినిమా ట్రైలర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వాళ్ల బ్యానర్‌లో నేను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ మూవీస్ చేశాను. అప్పటి నుంచి బిజీగానే ఉంటున్నాను. వారి బ్యానర్‌లో మరిన్ని మూవీస్ చేయాలని అనుకుంటున్నా. "నారి" సినిమా మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి రూపొందించారు. ఈ మూవీలో ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది.

## కులవివక్షపై ఎక్కుపెట్టిన అస్త్రం "ఓ ప్రేమ కథ"

ప్రేమ. లవ్. ఇష్క్. కాదల్. రెండక్షరాల ఈ పదం యువతను ఎలా మెస్మరైజ్ చేస్తుందో తెలుసు కదా. ఎవరు, ఎప్పుడు, ఎలా, ఎవరితో లవ్‌లో పడతారో తెలీదు. ప్రేమకు కులం-మతం అడ్డుకావని నిరూపించిన ఘటనలెన్నో. కుల వివక్షకు, పరువు కోసం బలైన ప్రాణాలు -ప్రేమలెన్నెన్నో. ముఖ్యంగా కుల దురహంకారానికి బలైన యువ జంటలు చాలానే. అలాంటి కుల వివక్ష, పరువు హత్యలపై ఎక్కుపెట్టిన చిన్న సినిమానే "ఓ ప్రేమ కథ". రాజ్ కుమార్ మండల డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా... యువతను, తల్లిదండ్రులను ఖచ్చితంగా ఆలోచింపజేసే సందేశాత్మక ప్రేమ కథ ఇది. వాలెంటైన్స్ డే రోజున రవీంద్ర భారతి పైడి జయరాజ్ ఆడిటోరియంలో సీనియర్ డైరెక్టర్ వీ. సముద్ర ఆధ్వర్యంలో రిలీజైంది.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044